# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 7, 2003

11వ శా. స. X స. వాల్యూం -- III నంబరు --3

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 16

**FRIDAY, THE 7th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- III No. - 3**

16 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## శుక్రవారము, మార్చి 7, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నులు
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ
7. ప్రకటనలు

   1. 2001, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యాపార సంస్థల డిపాజిట్ దారుల పరిరక్షణ (సవరణ) బిల్లు గురించి (ఎల్.ఎ.బిల్లు నెం.24/2001 )

2. 2002, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల, అనుసూచిత తెగల కమీషన్ బిల్లు గురించి

(ఎల్.ఎ.బిల్లు నెం.50/2001 )

8. స్పెషల్ మెన్షన్

9. 2003-2004వ సం.పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక(బడ్జెట్)

(గ్రాంట్ల కొరకు అభ్యర్థన)

అభ్యర్థన నెం. XXX (30) - సహకారం

అభ్యర్థన నెం. XXVII (27) - వ్యవసాయ

అభ్యర్థన నెం. XXXVIII(38) - పౌరసరఫరాల నిర్వహణ

అభ్యర్థన నెం. XXVIII (28) - పశుసంవర్ధక మరియు మత్స్యాగారములు

(ప్రతిపాదించబడినవి)

10. 3o4వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల పెరుగుదలపై

11. సభా కార్యక్రమము

12. 2003-2004వ సం.పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

(గ్రాంట్ల కొరకు అభ్యర్థన డిమాండ్లపై చర్చ)

అభ్యర్థన నెం. IX (11) - రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు

అభ్యర్థన నెం. XXXIV(34) - చిన్నతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. XXXIII (33) - పెద్దతరహా మరియు మధ్యతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. XXXV (35) - ఇంధనం

----------

## సభా కార్యక్రమము

MADAM SPEAKER: I have received two notices of Adjournment Motion.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding implementation of G.O.No.68 in connection with payment of salaries to the anganwadi workers and helpers by removing from the budget control and also sanction of revolving fund to all DWACRA groups in view of the World Women's Day on 8th March, 2003.

2.Adjounrment Motion given notice of by Sri Nomula Narsimhaiah and Sri Sunnam Rajaiah regarding payment of salaries to the anganwadi workers and helpers by removing from the budget control and also sanction of revolving fund to all DWACRA groups in view of the World Women's Day on 8th March, 2003 have been disallowed.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః దయచేసి ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను తెలుగులో చదివితే బాగుంటుంది. నా విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకోండి.

మేడమ్ స్పీకర్ ః మీ విజ్ఞప్తిని గురించి ఆలోచిస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః మహిళల మీద గౌరవం వుందని అంటారు, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని అంటారు. కాని అంగన్ వాడి వర్కర్లకు జీతాలు ఇవ్వరు. వారు అసలు జీతాలు ఇస్తారో, ఇవ్వరో ఒక్క మాట చెప్పమనండి.

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, రేపు వరల్డ్ వుమన్స్ డే అన్న మాట వాస్తవం. అందుకని హౌజ్‌లో కూడా డిస్కస్ చేయవలసిన అవసరం వుంది. మీరు టైమ్ చూసి పోస్ట్ చేయండి, We will discuss.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకసిర)ః వుమన్స్ డే రేపు కాబట్టి ఈవాళే పోస్ట్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మహిళలు చాలా ఇబ్బందులలో వున్నారు. మహిళా ప్రాంగణాలలో వున్న వారి రోదన అరణ్య రోదనే అవుతోంది. .....

**( అంతరాయం )**

శ్రీ వై.రామకృష్ణుడు ః ట్రెజరీ బెంచెస్ నుంచి కూడా రిక్వస్ట్ వుంది. మీకు ఎప్పుడు వీలైతే అప్పుడు ఏదో ఫార్మ్ క్రింద పోస్ట్ చేస్తే, we are ready to discuss. We are ready to answer.

శ్రీ నోముల నర్సింహయ్య ః ఈ రోజే పోస్ట్ చేయండి.

శ్రీమతి హైమావతి దేవి, శోభా (శృంగవరపుకోట )ః ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి కోసం, మహిళాభ్యున్నతి కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను గురించి డిస్కస్ చేయడం కోసం నిన్న మహిళా శాసన సభ్యులు అందరమూ మిమ్మల్ని రిక్వస్ట్ చేయడం జరిగింది. దయచేసి మాకు ఆ అవకాశం ఇవ్వవలసిందిగా మరోసారి కోరుతున్నాము.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః స్పీకర్ మేడమ్, చాలా సంతోషం. గత 3, 4 సంవత్సరాల నుంచీ మేము చూస్తున్నాము, ఏది అడిగినా దానికి ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించదు, వారి రిప్లయ్ ఏ విధంగా వుంటుంది అనేది తరువాత మాట్లాడుకుందాము. ఫస్ట్ టైమ్ ఈ అసెంబ్లీలో మేము అడిగిన దానికి పాజిటివ్‌గా రియాక్ట్ అయినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము. మీరు ఈ రోజే పోస్ట్ చేయండి, దాని మీద డిస్కషన్ ఈ రోజే జరగాలి.

మేడమ్ స్పీకర్ ః ముందర క్వశ్చన్ అవర్ కానివ్వండి, తరువాత ఆలోచిద్దాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)ః ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8వ తేదీన మహిళల హక్కులు, మహిళాభివృద్ధి, మహిళాభ్యున్నతి అనే అంశాలకు సంబంధించి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. రేపు హౌజ్ లేదు కాబట్టి ఆ విషయాలపై ఈవాళే డిస్కస్ చేద్దాము. ఎందుకంటే మహిళలకు రిజర్వేషన్స్ కావాలని కూడా మనం అడుగుతున్నాము. కొంతమంది దానికి సహకరిస్తున్నారు, కొంతమంది దానికి సహకరించడం లేదు. అన్ని విషయాలనూ మనం డిస్కస్ చేసుకోవచ్చు.

ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మా సోదరి ఈ విషయంలో మిమ్మల్ని కలిసిందని చెప్పారు. ధ్యన్యవాదములు. అంతర్మధనం ఉంది. ప్రపంచ మహిళా దినోత్సవం రేపు జరుపుకొంటారు. మహిళలపై అత్యాచారాలు, అణచివేతలు జరుగుతున్నాయి. వీటి విషయంలో క్లియర్‌కట్ ఐడియా రావాల్సి ఉంది. రేపు శాసనసభ సమావేశాలు లేవు. కాబట్టి అంగన్ వాడి వర్కర్స్‌కి కేంద్రం ఇచ్చేదే తప్ప రాష్ట్రం ఏమీ ఇవ్వడం లేదు. దీనిపై ఒక స్టేట్‌మెంట్ ఇవ్వండి. డ్వాక్రాకి సంబంధించి, ఇప్పుడున్న మహిళా ప్రాంగణాల్లో అనేక రకాలైన సమస్యలపైన స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఈ దేశంలో 'డ్వాక్రా' గ్రూపులకు సంబంధించి సపరేట్‌గా ఒక మంత్రిని అప్పాయింట్ చేసిన ఘనత చంద్రబాబునాయుడు గారికే దక్కింది. మహిళలకు సంబంధించి అనేక సమస్యలు ఉన్న మాట వాస్తవం. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో దాదాపు 5 లక్షల గ్రూపులు, 60 లక్షల మంది మహిళలు, 1450 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఏదైనా అభివృద్ధి జరిగితే అది ఆంధ్ర ప్రదేశ్ లోనే జరిగింది.

SRI Y.RAMAKRISHNUDU: The Debate needs wide discussion. We have no objection at all. But the Government also needs some preparation because we have to make a Statement on the Floor of the House. We will be ready by Monday. We will be happy to participate in the Debate.

SRI N.RAGHUVEERA REDDY: Why they are going back?

మేడమ్ స్పీకర్:- నోట్స్ ఇవ్వాలి కదా. ప్రిపేరై రావాలి కదా.

Sri Y.RAMAKRISHNUDU: I request the Hon'ble Member not to mis interpret my wordings. ప్రభుత్వం కూడా స్టేట్‌మెంట్ తయారు చేయాలి. We have to prepare wide range of points on women development. If the Hon'ble Speaker posts on Monday, we have no objection to discuss. సోమవారం డిస్కషన్‌కి అలౌ చేయండి. We are welcoming it. రేపు ప్రపంచ మహిళా దినోత్సవం అంటే, ఈ రోజే డిస్కస్ చేయాలని లేదు. సోమవారం డిస్కస్‌చేద్దాము. What is the problem? There is nothing wrong in it. ఈ రోజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇరిగేషన్ డిమాండ్స్‌పై చర్చించాల్సి ఉంది. సోమవారానికి పోస్ట్ చేయాల్సినదిగా కోరుతున్నాను. We have no objection.

` శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- అధ్యక్షా, వారు పాజిటీవ్‌గా రియాక్ట్ అయ్యారు అనుకొంటే, యధాప్రకారంగా నెగెటీవ్‌గానే రియాక్ట్ అవుతున్నారు. అది వారి రక్తంలోనే ఉందనుకొంటాను. రేపు ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకొంటాము. ఈ రోజు ఇక్కడ ఫలవంతమైన చర్చ జరిగితే, పెండింగ్‌గా ఉన్న డ్వాక్రా, అంగన్‌వాడి మహిళల సమస్యలను సాల్వ్ చేస్తే వారు మరింత సంతోషంగా జరుపుకోడానికి వీలు ఉంటుంది. మీది హై టెక్ ప్రభుత్వం కాబట్టి, రెండు నిమిషాల్లో పూర్తి స్థాయి సమాచారం తెప్పించుకోవచ్చు.

SRI Y.RAMAKRISHNUDU: I made it very clear that not only the issue of Anganwadi workers is involved in it. There are several issues involved in it. We need some time to prepare the Statement. We will prepare a Statement and place it on the Floor of the House on Monday. On that Statement, they can discuss. We are ready to answer. We are ready to debate on this issue. We welcome it. Kindly post it on Monday.

శ్రీ నోముల నర్సింహయ్య :-అధ్యక్షా, World water conservation day సందర్భంగా కొన్ని రోజుల క్రితమే మీరు ప్రిపేరైనారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మీరు ప్రిపేర్ కావాల్సి ఉందా?

(అంతరాయం)

MADAM SPEAKER: I will not allow anybody. Let us go to Question Hour. సోమవారం క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఉమెన్ డెవలప్‌మెంట్ పైన డిస్కస్ చేయడానికి అలౌ చేస్తాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఖాదీ బోర్డు వారిచే గ్రామీణ ప్రాంతాలలోని పరిశ్రమలకు రుణాల మంజూరు

ప్రశ్న నెం. 141 (7012)

Sri Kondabala Koteswara Rao(Madhira), Sri Palle Raghunatha Reddy(Nallamada) and Sri Kagitha Venkata Rao(Malleswaram),

Will the Minister for Small Scale Industries and Khadi and Village Industries Board be pleased to state:

a) whether it is a fact that the Khadi Board has announced that it will provide loans on easy terms and provide subsidies on large scale to the persons who are going to establish industries in rural areas, on priority basis;
b) whether it is also a fact that the Khadi Board is giving 30 per cent of funds as subsidy and also suggesting the sources for obtaining loans to the units being established by artisans, ryots and unemployed youth, as per the regulations; and
c) if so, the stage at which the scheme stands at present?

MINISTER FOR SMALL SCALE INDUSTRIES AND KHADI AND VILLAGE INDUSTRIES BOARD (SRI B.GOPALA KRISHNA REDDY):

a) Yes, Sir.
b) Yes, Sir.
c) Margin Money Scheme is being implemented by Andhra Pradesh Khadi and Village Industries Board with a total outlay of Rs.539.00 lakhs for the year 2002-2003. Out of this, Rs.453.17 lakhs has been sanctioned to 488 units, covering all districts till January, 2003. Balance amount of Rs.85.53 lakhs will be utilised by the end of March, 2003.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు:- అధ్యక్షా, ఖాదీ, గ్రామీణాభివృద్ధి పరిశ్రమల సంస్థ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువకులకు, రైతులకు ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ ప్రాసెస్ చేయడానికి ప్రధానంగా నెలకొల్పబడిన సంస్థ. ప్రధానంగా వీరికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. నిరుద్యోగ యువకులు ఏ మేరకు, పరిశ్రమలు నెలకొల్పడానికి గాను ఈ ఖాదీ బోర్డు సబ్సిడీ ఇస్తోంది. ఋణ సహాయంలో జాప్యం జరుగుతోందా? సరళంగా ఋణాలు ఇవ్వడానికి బోర్డు ఏ ఏ కార్యక్రమాలు చేపట్టింది. ఏ మేరకు సబ్సిడీ ఇస్తోంది. పరిశ్రమలు స్థాపించిన ఎంతకాలంలో వారికి సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. దీంట్లో జాప్యం జరుగుతోందా?

జాప్యం జరిగితే నివారించడానికి ఏమేమి చర్యలు తీసుకొన్నారు. ప్రధానంగా ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం సబ్సిడీని పెంచారా?

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- అధ్యక్షా, రాష్ట్ర ఖాదీ బోర్డు మార్జిన్ మనీ స్కీమ్‌ని ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టింది. ఎన్ని యూనిట్లకి ఇచ్చారు. ఎంత మొత్తంలో ఇచ్చారు. ప్రత్యక్షంగా ఎంత మందికి ఉపాధి కల్పించారు. ఈసంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పడానికి ఎంతమార్జిన్ మని కేటాయిస్తున్నారు. ఎస్.సి.ఎస్.టి. బి.సి. మహిళలు, మైనారిటీలకు

సబ్సిడీల్లో ఏమైనా ప్రాధాన్యత ఇస్తున్నారా? పదిలక్షలు ఇచ్చే అమౌంట్‌లో సబ్సిడీ తగ్గుతున్న మాట వాస్తవమా? ఈ మార్చి నాటికి ఎన్ని యూనిట్లు సిక్ అయ్యాయి. వాటి నిమిత్తం ఏమేమి చర్యలు తీసుకొన్నారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, గ్రామల్లో ఇప్పటికే దాదాపు కోటి మంది నిరుద్యోగులు ఉన్నారు. కుల వృత్తి చేసుకొనే, నాయి బ్రాహ్మణులు, రజకులకు ఈయూనిట్లను ఇవ్వడానికి ఖాధీ బోర్డు సిద్ధంగా ఉందా? మార్జిన్ మనీ పథకం కోసం 2003వ సంవత్సరానికి గాను రూ. 539లక్షలు బడ్జెటులోకేటాయిస్తే 488 యూనిట్స్‌కి ఇగాను, 453.17 లక్షల మొత్తాన్ని మంజూరు చేశారని చెప్పారు. 85.83 లక్షలువీలు ఉంది. అది మార్చి లోపు పూర్తి చేస్తామని అన్నారు. ఖాదీ బోర్డుకి ఇంకా బ్రతికి ఉందని మీరు అనుకొంటున్నారు, కానీ ప్రజలు అనుకోవడం లేదు. నెల్లూరు జిల్లాలో ఎన్ని యూనిట్స్‌కి మార్జిన్ మనీ కేటాయించారు. కుల వృత్తి చేసుకొనే వారికి ఏమైనా సదుపాయాలు కల్పిస్తున్నారా? లేదా? ఇప్పటి వరకు పే చేసిన యూనిట్స్ ఎన్ని? వాటి గురించి స్పష్టముగా చెప్పాలని కోరుతున్నాను.

డా. జి. ఉమ (తెనాలి):- అధ్యక్షా, వ్యవసాయం పైన ఆధారపడిన గ్రామాలు, పేద మహిళలు, యువతకూడా ఈఖాదీ పరిశ్రమల ద్వారా వస్తున్న మార్జిన్ మనీ స్కీమ్ ద్వారా చాలా లబ్ది పొందుతున్నారు. గ్రామల్లో ఆగ్రో బేస్డ్ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసెంగ్ యునిట్స్‌ని ప్రారంభించారు. గుంటూరు జిల్లాలో, ఇతర ప్రాంతాల్లో ఈ పరిశ్రమల పనితీరు డిఆర్‌డిఏ ద్వారా ఏమైనా సలహాలు ఇచ్చి అందరికి మార్కెటింగ్ ఫెసిలిటీలు ఈఖాదీబోర్డు ద్వారా కల్పిస్తున్నారా?
ఉ.8.50

ఇప్పటికి మార్జిన్ మనీ ఇవ్వడానికి ఎంతమటుకు బడ్జెటును కేటాయించారు? ఎన్ని యూనిట్స్ ప్రారంభించడం జరిగిందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి ః- అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చినటువంటి సమాధానం చాలా కాంట్రడిక్టరీగా వుంది. బి ప్రశ్నకు 30 శాంతం సబ్సిడీ ఇస్తున్నామని అన్నారా అంటే అవును అన్నారు. సి ప్రశ్నలో మార్జిన్ మనీ ఇస్తున్నారా అంటే మీరు ఇస్తున్నామన్నారు. రెండూ ఇస్తున్నామన్నారు. ఖాదీ బోర్డు సబ్సిడీ , మార్జిన్ మనీ రెండూ ఇస్తున్నారా, లేకపోతే మార్జిన్ మనీ మాత్రమే ఇస్తున్నారా? మాకు వున్న సమాచారం ప్రకారం మార్జిన్ మనీ మాత్రమే ఇస్తున్నారు. సబ్సిడీ ఇవ్వడం లేదు. అంటే మీరనే దాని ప్రకారం, మాకు వచ్చిన సమాచారం అయినా తప్పయి వుండాలి, లేకపోతే మీరు ఇచ్చిన ఇన్ఫర్మేషనయినా తప్పయి ఉండాలి. మీరు సబ్సిడీ ఇవ్వడం లేదు. దయచేసి క్లారిఫై చేయండి. రెండవ విషయం ఇప్పుడు అమౌంట్ ఎలకేషన్ చేస్తున్నామని అన్నారు. అది రూ. 5.39 కోట్లు చాలా తక్కువ . మీ వద్ద ఎన్ని అప్లికేషన్స్ పెండింగులో వున్నాయి? పెండింగు వున్న వాటికి మార్జిన్ మనీ ఇవ్వడానికి ఎంత అమౌంటు అవసరం వస్తుంది? పెండింగులో వున్నటువంటి వారికి అవసరమైనంత అమౌంటును ఈ మార్చిలోపు సమీకరిస్తారా?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, బి ప్రశ్నకు అవును అని సమాధానం యిస్తున్నారు. ఇక్కడ చేతి వృత్తుల వారు, రైతులు, నిరుద్యోగుల కొరకు ఇస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యం గురించి తమకు బాగా తెలుసు. తమరి ప్రభుత్వానికి ఇంకా బాగా తెలుసు. దీనిలో, చేతి వృత్తుల వారికి సంబంధించిన వారిని, తెలిసిన వారిని గుర్తించి, ఎవరికి ఎలిజిబిలిటీ వుంటుందో, ఎవరు చేసుకోగలరో వారికి అందరికీ ఇది వెళుతుందని అనుకోకండి. కొంతమందికి మాత్రమే ప్రియారిటీ ఇస్తున్నారు. చేతి వృత్తుల వారిని గుర్తించడం కోసం మీ వద్ద ఏ విధమైన ప్రతిపాదన వుంది? ఆ విధంగా మీరు చేతి వృత్తుల వారిని , మెజారిటీ ఇతర వృత్తుల వారిని రక్షించడం కోసం ఏ విధంగా ప్రయత్నం చేస్తున్నదీ తెలియజేయాలి. మంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇది పైరవీ కారులకు దెబ్బ. చేతి వృత్తుల వారికి, నిరుద్యోగులకు గానీ తెలియని పరిస్థితి వుంది. మండలాల రెవ్యూలు లేవు. జిల్లాపరిషత్తులలో రెవ్యూలు లేవు. మండలాలకు రానే రారు. ఎమ్ఆర్ఓలు, ఎమ్‌డిఓ లకు మాత్రం సంబంధం లేదు వాళ్లు గాల్లో తేలియాడుతన్నారు. దీని మీద ఏ విధంగా చర్యతీసుకుంటారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, మార్జిన్ మనీ స్కీమ్ 1997-98 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఇప్పటి వరకు 2,270 యూనిట్స్‌కి ఫైనాన్స్ చేయడం జరిగింది. ఈ మార్జిన్ మనీ దాదాపు రూ. 22.59 కోట్లు మార్జిన్ మనీ ప్రొవైడ్ చేయడం జరిగింది. అదే విధంగా 16,391 మందికి ఇవ్వడం జరిగింది. కామన్‌గా ప్రశ్న రెయిజ్ చేశారు. ప్రశ్నలో ఏదైతే Whether it is a fact that the Khadi Board has announced that it will pro□vide loans on easy terms and provide subsidies on large scale to the persons who are going to establish industries in rural areas, **O**n priority basis అన్నపుడు అవును అన్నారు. మరి సబ్సిడీ ఇస్తున్నారా అని అడిగారు. ఆ వచ్చేటువంటి హుర్జిన్ మనీ రెండుసంవత్సరాల తర్వాత అది సబ్సిడీగా కన్వర్ట్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఈ మార్జిన్ మనీ ఎవరికి ఎంత ఇస్తారు అని వారు అడిగారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పిహెచ్‌సి లకు 30 శాతం మిగతా అందరికీ, 25 శాతం ఇస్తున్నారు. అదే విధంగా ఇది నేషనల్ ఖాదీ బోర్డ్ కమీషన్ ఉంది. వాళ్లు దీనిని దేనికి ఇవ్వవచ్చు, ఇవ్వకూడదు అని నిర్దిష్టంగా స్కీములు ఇది కొత్తగా పెట్టింది. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, బాంబే, వారు ఇచ్చిన ప్రకారం ఈ స్కీమ్స్ milk based products, fruit processing, paddy to rice conversion, papad making, poultry feed, leaf cups, jaggery manufacturing, cement bricks, ఈ విధంగా ఉన్నాయి. దాని ప్రకారం ఇవ్వడం జరుగుతోంది. సుమారు 2003-04 సంవత్సరానికి టెంటెటివ్‌గా రూ 561 లక్షలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో 711 యూనిట్స్‌కి ఈ స్కీమ్‌ను ఇవ్వడం జరిగింది. రూరల్ ఏరియాలలో ఇంప్లిమెంట్ చేయాలి కాబట్టి అక్కడ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

Whether it is a fact that the Khadi Board has announced that it will pro□vide loans on easy terms and provide subsidies on large scale to the persons who are going to establish industries in rural areas, **O**n priority basis అన్నపుడు అవును అన్నారు. మరి సబ్సిడీ ఇస్తున్నారా అని అడిగారు. ఆ వచ్చేటువంటి హుర్జిన్ మనీ రెండుసంవత్సరాల తర్వాత అది సబ్సిడీగా కన్వర్ట్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఈ మార్జిన్ మనీ ఎవరికి ఎంత ఇస్తారు అని వారు అడిగారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పిహెచ్‌సి లకు 30 శాతం మిగతా అందరికీ, 25 శాతం ఇస్తున్నారు. అదే విధంగా ఇది నేషనల్ ఖాదీ బోర్డ్ కమీషన్ ఉంది. వాళ్లు దీనిని దేనికి ఇవ్వవచ్చు, ఇవ్వకూడదు అని నిర్దిష్టంగా స్కీములు ఇది కొత్తగా పెట్టింది. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, బాంబే, వారు ఇచ్చిన ప్రకారం ఈ స్కీమ్స్ milk based products, fruit processing, paddy to rice conversion, papad making, poultry feed, leaf cups, jaggery manufacturing, cement bricks, ఈ విధంగా ఉన్నాయి. దాని ప్రకారం ఇవ్వడం జరుగుతోంది. సుమారు 2003-04 సంవత్సరానికి టెంటెటివ్‌గా రూ 561 లక్షలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో 711 యూనిట్స్‌కి ఈ స్కీమ్‌ను ఇవ్వడం జరిగింది. రూరల్ ఏరియాలలో ఇంప్లిమెంట్ చేయాలి కాబట్టి అక్కడ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి రెండవ క్వశ్చన్ ఒకసారి చదవండి. బి. ప్రశ్న చదవండి Whether it is also a fact that the Khadi Board is giving 30 percent of funds as subsidy and also suggesting the sources for obtaining loans to the units being established by artisans, ryots and unemployed youth, as per the regulations అంటే మీరు ఎస్ అంటారా ? మీరు ఈ విధంగా అవాస్తవాలు సభలో చెప్పడం మంచిది కాదు. తెలియకపోతే మళ్లీ ఇన్ఫర్మేషన్ తెప్పించుకోండి. లేదా పోస్ట్‌పోన్ చేసుకోండి.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి :- రఘువీరా రెడ్డి గారూ, మార్జిన్ మనీ వసూలు చేసుకోవడం లేదు. Margin money is converted as subsidy after two years. I am telling this with full consciousness.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) :- అధ్యక్షా, గతంలో ఈ యాక్టివిటీస్‌లో రైతులకు ట్రాక్టర్స్ ఇచ్చే విధానం వుండేది ఇప్పుడు దానిని రద్దు పరచారు. ఎందుకు చేశారు? దానికి కారణం ఏమిటి? ఇదివరకు ఏవైనా ఫండ్స్ ఇచ్చేప్పుడు బ్యాంకులలో కొంత డిపాజిట్ చేయవలసి వుంది. తర్వాత మామూలుగా ఫండ్ కింద కొంత ఇవ్వడం, కొంత సబ్సిడీ కింద ఇస్తున్నారు. కారణాలు ఏమిటి?

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారి అనుమానం ఏమంటే మనం ఇచ్చే మార్జిన్ మనీ బ్యాంకులోనే , బ్యాంకు ద్వారా డిపాజిట్ చేసినపుడు అది సబ్సిడిగా కన్వర్ట్ అయి లోన్ అమౌంట్‌గా వెళుతుంది. దానిని సబ్సిడీగా ట్రీట్ చేస్తాము. మళ్లీ దానిని రికవరీ చేయమని తెలియజేస్తున్నాను. Margin money will be treated as subsidy after two years. దీనిలో జిల్లాపరిషత్ ఛైర్మన్‌కు అధికారాలున్నాయి. నెల్లూరు జిల్లాలో 26 యూనిట్స్ శాంక్షన్ చేశాము. జిల్లాపరిషత్స్‌లో గానీ, మండలాలలో గానీ దీని గురించి చర్చించుకోవచ్చు. సబ్జెక్టు తీసుకోవచ్చు. వాళ్లకు ఆ అధికారాలున్నాయి.

MADAM SPEAKER: Question No.142(6044) is postponed at the request of the Member.

## గిరిజన గురుకులం క్రింది విద్యాసంస్థలు

ప్రశ్న నెం.143(7036)

శ్రీమతి హైమవతీ దేవి, శోభా, శ్రీ కాగిత వెంకట రావు, శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) – గౌరవ నీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) గిరిజన గురుకులం ( ఎపిటిడబ్ల్యుఆర్ఇఐఎస్ ) కింద వున్న విద్యా సంస్థలు ఎన్ని?
ఆ) అన్ని విద్యా సంస్థలలో బోధించడానికి ఉపాధ్యాయులు పూర్తి సంఖ్యలో వున్నారా?
ఇ) వారు పని చేస్తున్న సంస్థలు ఉన్న ప్రాంతంలోనే వారు నివశిస్తున్నారా?
ఈ ) ప్రస్తుతం విన్న ఖాళీల సంఖ్య ఎంత?
ఉ) ఈ పదవులను భర్తీ చేయడానికి అనుసరిస్తున్న విధానం ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీమతి . ఎమ్. మణి కుమారి ) :-**

అ) 96 విద్యా సంస్థలు ఉన్నాయి.

ఆ) లేదండీ.
ఇ) అవునండీ.
ఈ ) 49 ఖాళీలు ఉన్నాయి.
ఉ) వ్రాత పరీక్ష నిర్వహించడం ద్వారా ఉన్నత విద్యా అర్హతలకు వెయిటేజీ ఇస్తూ కంట్రాక్టు పద్ధతిపై ఖాళీలను భర్తీ చేయడమవుతున్నది.

శ్రీమతి హైమవతి దేవి, శోభాః– అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో గురుకుల పాఠశాలల వల్ల విద్యార్థినీ విద్యార్థులు చదువుకొనడానికి అవకాశం కలుగుతున్నది. ఎందుకంటే ఇక్కడ హాస్టల్ సదుపాయాలు ఉన్నాయి. కాబట్టి ఎక్కువ మంది విద్యార్థులు చేరడం జరుగుతోంది ప్రత్యేకంగా పి జిటి లు వుండే గిరిజన ప్రాంతాలలో ఇంకా వెనుకబడిన జాతుల వారు వున్నారు? ఇంకా ఎన్ని గిరిజన గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తారు?
ఉ.9.00

అదే విధంగా బాలికల పాఠశాలలు ఎన్ని ఉన్నాయి? బాలికల విద్యను ప్రోత్సహించడానికి కొత్త గురుకుల పాఠశాలలు ఈ సంవత్సరం మంజూరు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? గురుకుల పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం ఎంత వున్నది? బాలికల పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను నియమించాలని నిబంధన ఉన్నది కాంట్రాక్టు పద్ధతిలో ఎంతమంది మహిళా ఉపాధ్యాయులను నియమించారు, నియమించేటప్పుడు రిజర్వేషన్ పాటిస్తున్నారా? ఫలితాలు ఏ విధంగా ఉన్నాయని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అరుకు వ్యాలిలో బాలికల, బాలుర గురుకుల పాఠశాలలు ఉన్నాయి. బాలుర పాఠశాల అప్‌గ్రెడేషన్ అవుతా వస్తుంది, జూనియర్ కాలేజి కూడా వుంది. బాలికలకు కూడా జూనియర్ కాలేజి ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? బాలికల పాఠశాల్లో అకామిడేషన్ ప్రాబ్లమ్ ఉన్నది ఎప్పటిలోపు అకామిడేషన్ ఏర్పాటు చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి: అధ్యక్షా, పి.టి.జి.ల కోసం 10 ప్రత్యేకంగా కేటాయించాము. అందులో రెండు కాలేజిలు ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం బాలికలకు 21 రెసిడెన్షియల్ స్కూల్సు ఉన్నాయి. దాంట్లో బాలికలకు 8 కాలేజిలుగా అప్‌గ్రేడ్ చేశాము. పిటిజిల కోసం ప్రత్యేకంగా అన్నీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాళ్లు చదువుతున్న స్కూల్సు అప్‌గ్రేడ్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాలలో అనుకూలమైన సబ్జెక్టు టీచర్సు దొరకపోవడంవల్ల జి.ఒ. 3 ప్రకారం ఆశ్రమ పాఠశాలలో పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది. గురుకుల పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్సును తీసుకొనే ఉద్దేశ్యంతో వారికి ప్రత్యేకంగా పరిక్ష పెట్టి వారికి వెయిటేజ్ మార్క్సు ఇస్తూ నియమించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ సుద్దాల దేవయ్య(నేరెళ్ల): అధ్యక్షా, ఎస్.సి., ఎస్‌టి. , గురుకుల పాఠశాలల్లో ఎస్.సిలకు 15 శాతం సీట్లు మంజూరు చేసే ప్రతిపాదన ఉన్నప్పటికి గత రెండు సంవత్సరాలుగా ఎస్.సి.లకు 15 శాతం సీట్లు కేటాయించడం జరగలేదు. ఎస్.సిలకు 15 శాతం ఎస్.టి. గురుకుల పాఠశాలల్లో సీట్లు కేటాయిస్తారా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, గురుకు పాఠశాలలు మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టినప్పటికి మంచి ఫలితాలు వస్తున్నాయి. నా నియోజకవర్గంలో చిన్న పిల్లలకు వాజేడు, వి.ఆర్.పురం మండల కేంద్రాలలో గురుకుల పాఠశాలలు ప్రారంభమై రెండు సంవత్సరాలు అయినది. బోధనా సిబ్బంది, వసతులు లేక చాలా దైనీయ పరిస్థితి వుంది. అట్లాగే కాలేజి హాస్టల్సు బాలికలకు, బాలురకు సపరేట్‌గా ఉన్న వాటికి బోధనా సిబ్బంది లేరనేది అనేక చోట్ల చెబుతున్నారు. వాటిని ఎప్పటిలోగా

భర్తీ చేస్తారు? 43 ఖాళీలు ఉన్నాయని మంత్రిగారు చెబుతున్నారు, వసతుల విషయంలో కూడా చాలా దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయి. బట్టలు లేవు ఇవి ఎప్పటి లోపల సమకూరుస్తారు?

శ్రీ డి.నరేంద్ర కుమార్: అధ్యక్షా, కొత్తగా గురుకు విద్యా సంస్థలు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా?ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటి లోపల భర్తీ చేస్తారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. గురుకుల పాఠశాలలు ఉన్నచోట స్థానికులకు అవకాశం లేదు. స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు అవకాశాన్ని కల్పిస్తారా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.పి.భాంజదేవ్(సాలూర్): అధ్యక్షా, ఈ గురుకుల పాఠశాల వ్యవస్థపెట్టిన తరువాత గిరిజన, హరిజనులలో ఉత్తీర్ణత శాతం బాగా పెరిగి అక్షరాస్యతలో చాలా ఎక్కువ అయ్యారు. పార్వతిపురం, సీతంపేట ఐ.టి.డి.ఎ. పరిధిలో ఉన్నటువంటి పాఠశాలల్లో ఇంటర్‌మీడియట్ కోర్సులో కేవలం సైన్సు కోర్సు ఉండడం వల్ల ఆర్ట్సు కోర్సు చదవాలనే విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా వుంది. ఈ గురుకుల జూనియర్ కాలేజిలలో ఆర్ట్సు కోర్సులు త్వరలో ప్రవేశపెట్టే ఆలోచన ఏమైనా వుందా? గురుకులపాఠశాలల్లో 10వ తరగతి వరకు పరిమితమై తరువాత ఇంటర్‌మీడియట్ చదవాలంటే చాలా దూరం వెళ్లవలసి వస్తుంది కాబట్టి వాళ్లు 10 వ తరగతికే చదివి మానివేస్తున్నారు. పార్వతిపురం, సీతంపేట ఐటిడిఎ పరిధిలో గురుకుల జూనియర్ కాలేజిలు పెట్టే ఆలోచన ఏమైనా ఉన్నాదా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, గురుకుల పాఠశాలల్లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం బాగా తగ్గుతుంది. సబ్జెక్టు టీచర్సుకు వేరే బాధ్యతలు అప్పచెప్పడంవల్ల కొన్ని సబ్జెక్టులలో విద్యార్థిని విద్యార్థులు తప్పుతున్నారు. సబ్జెక్టు టీచర్సుని వేరే బాధ్యతలు అప్పచెప్పకుండా వారిని పాఠశాలల్లో వేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి మండలంలో భీమిపురం గురుకుల పాఠశాల పూర్తిగా అధ్వాన్నంగా వుంది . ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి వుంది, మంత్రిగారు స్వయాన చూశారు, భీమిపురంలో భవనం మంజూరు చేస్తే అక్కడ విద్యార్థులు బాగా చదువుకోడానికి అవకాశలు ఉంటాయి కాబట్టి దీని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎం . మణికుమారి: అధ్యక్షా, ఎస్.టి.లకు 70 శాతం, ఎస్.సి.లకు 5 శాతం బి.సి.లకు 10 శాతం, ఒ.సి.లకు 10 శాతం సీట్లు కేటాయించడం జరుగుతోంది. అకామిడేషన్ చూస్తే ప్రభుత్వ పరంగా 50 భవనాలు ఉన్నాయి, 12 పూర్తి కావస్తున్నాయి, 4 మంజూరు కావలసి వుంది. పాఠశాలలో ఉన్న టీచర్సు అక్కడే ఉండాలని సపరేట్‌గా వాళ్లకి క్వార్టర్సు కట్టి ఇవ్వడం జరుగుతోంది. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడే ఉండాలని నిబంధన మేము పెట్టడం జరిగింది. విజయనగరం జిల్లాలో 5 రెసిడెన్షియల్ స్కూల్సు వుంటే 3 రెసిడెన్షియల్ స్కూల్సు కాలేజిలు ఏర్పాటు చేయడం జరిగింది. రిజల్టు తగ్గుతుందని చెప్పారు, గత సంవత్సరం 86 శాతం రిజల్టు వచ్చింది. ఈ సంవత్సరం ఒక ఇంగ్లీష్ మీడియం స్కూలు, వచ్చే సంవత్సరం మూడు ఇంగ్లీష్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గురుకుల పాఠశాలల పరిధిలో ఉన్న ఉపాధ్యాయులు అందరు కూడా అక్కడ ఉండే విధంగా అన్నీ ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది. గిరిజనుల విద్యపట్ల అత్యధిక శాతం నిధుల కేటాయిస్తూ వాళ్లను విద్య పట్ల ముందుకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## హైదరాబాద్‌లో ఖిల్వత్ షాదీఖానా కమ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం

ప్రశ్న నెం .144(5904-ఎక్స్)

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్)– గౌరవనీయులైన ఉన్నత విద్య, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదులోని చార్మినార్‌లో ఖిల్వత్ వద్ద ఖిల్వత్ షాది-ఖానా-కమ్యూనిటీ భవన నిర్మాణం పనిని మైనారిటి సంక్షేమ శాఖ చేపట్టిన విషయం వాస్తవమేనా;

ఆ) నిధుల కొరత వల్ల ఈ భవన నిర్మాణం పనిని అకస్మాతుగా నిలిపివేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) సదరు నిర్మాణం పనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకొనే చర్య లేమిటి?

**ఉన్నత విద్య, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎస్.మహమ్మద్ ఫరూక్):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) పని కొనసాగుతున్నది. ఈ పని మూడు నెలలో పూర్తి కావచ్చును.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, will the Hon'ble Minister agree with me that for the last four years, the construction of Shadikhana at Khilawat is going on. This place was identified by myself in the Constituency when Sri Ramanachari was the Administrator of the Quli Qutub Shah Urban Development Authority. We would like to know the reasons as to why the Government has taken four years to complete the work. My second question is that Rs.35 lakhs is supposed to be released by the Government. This question is supposed to come today. Why the Hon'ble Minister has issued a G.O. only four days ago, releasing the money. My third question is that there has been a demand from all the MLAs. cutting across the party lines, that in the construction of Shadikhanas, the concerned MLA should be made the Chairman and that the same has also been recommended by the Committee on Welfare of Minorities constituted by the Hon'ble Speaker. I would request the Hon'ble Minister to reply on the points raised.

ఉ.9.10

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: మేడమ్ స్పీకర్, డిలే జరిగింది వాస్తవం. I agree that there is delay. We will complete them within 3 months. No problem at all. Already I allotted Rs.60 lakhs. Apart from this, Rs.25 lakhs has also been allotted. స్టేట్‌వైడ్‌గా ఎమ్.ఎల్.ఎ.లను తీసుకుని షాదీఖానాలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాదీఖానాలు కట్టాలని గౌరవముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ముస్లింలు మ్యారేజెస్, ఫంక్షన్స్ చేసుకోవటానికి అవకాశం ఉన్నది. ఎవరి ఎమ్.ఎల్.ఎ.లు ముఖ్యమంత్రిగారికి ఇచ్చినా ముఖ్యమంత్రిగారు ఎలాట్ చేయటం జరుగుతోంది, షాదీఖానాలు కట్టటం జరుగుతోంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, willl the Hon'ble Minister give a specific reply whether there was any recommendation made by the Legislature Committee on Welfare of Minorities stating that wherever shaadikhanas are constructed, the M.L.A. concerned should be the Chairman of the shaadikhana Committee? What is his opinion on that? Secondly, how many shaadikhanas are constructed and how many are pending? What is the amount required for that? When will the shaadikhanas be completed?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, కమ్యూనిటి హాల్స్ మరియు షాదీఖానాలు గవర్నమెంట్ చేతుల్లో ఉంటే అవి సక్రమంగా మెయింటైన్ చేయబడటం లేదు. మనవద్ద అంబేద్కర్ భవన్ ఉంది. అది కూడా సక్రమంగా మెయింటైన్ చేయబడటంలేదు. కమ్యూనిటి హాల్స్ గవర్నమెంట్‌కు సంబంధించిన ప్రాపర్టీస్. వీటన్నింటిపై లోకల్ ఎమ్.ఎల్.ఎ.లను ఛైర్మన్‌లుగా వేస్తే బాగా నడుపబడతాయని చెప్పిన తరువాత నావద్ద ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్‌భవన్ అనేది వారు ఇచ్చారు. దానికి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. చాలా చక్కగా నడుస్తోంది. మిగిలిన ప్లేసెస్‌లో కూడా కమ్యూనిటి హాల్స్‌వంటివి అన్నీ ఎమ్.ఎల్.ఎ.లకు అప్పగిస్తే బాగుంటుంది. గవర్నమెంట్ మీద బర్డెన్ ఉండదు, ఒక్క నయాపైసా మీరుపెట్టనవసరం లేదు. అయినప్పటికీ చక్కగా మెయింటైన్ చేయబడతాయి. ఈ విషయంలో నిర్ణయం తీసుకుని ఆ కమ్యూనిటి హాల్స్ చక్కగా నడపటానికి ప్రోత్సహించాలి. ఆ ప్రకారం డెసిషన్ తీసుకోవాలి.

శ్రీ బి. సారయ్య(వరంగల్): వరంగల్ జిల్లాలో షాదీఖానా ప్రారంభించి మూడున్నర సంవత్సరాలు అవుతుంది. దాని విషయంలో ఫండ్స్ కావాలని మంత్రిగారికి చెప్పటం జరిగింది. అది పూర్తిచేస్తే మైనారిటీ సోదరులకు ఉపయోగపడే అవకాశం ఉన్నది. అది ఎప్పుడు పూర్తవుతుందో కాస్త చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: మావద్ద నకిరేకల్‌లో షాదీఖానా సగంలో అంతే ఆపారు. దానిని హాండోవర్ చేయలేదు. అసదుద్దీన్‌గారు చెప్పినట్లుగా పూర్తి వివరాలతో మంత్రిగారు చెబితే బాగుంటుంది.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: గౌరవసభ్యులు అసదుద్దీన్‌గారు రాష్ట్రంలో ఎన్ని షాదీఖానాలకు మంజూరు ఇచ్చారని అడగటం జరిగింది. 381 షాదీఖానాలకు మంజూరు ఇచ్చాము. రూ.35.13 కోట్లు శాంక్షన్ ఇచ్చాము. అందులో రూ.29.36 కోట్లు రిలీజ్‌చేశాము. ఖర్చుచేసిన మొత్తం రూ.21.89 కోట్లు. దాదాపు 195 షాదీఖానాలు కంప్లీట్ చేయటం జరిగింది. 22 షాదీఖానాలు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 26కు సంబంధిత కలెక్టర్లు సైట్స్ ఎలాట్‌చేశారు. 78 ప్లేసెస్‌లో సైట్స్ ఐడెంటిఫై కాలేదు. అటువంటిచోట్ల ఎవరైనా ఉచితంగా స్థలం ఇవ్వటానికి ముందుకువచ్చినట్లయితే అక్కడ కూడా షాదీఖానాలకు కట్టటానికి సిద్ధంగా ఉన్నాము. పనులు మధ్యలో ఉన్న షాదీఖానాలగురించి మీరు ముఖ్యమంత్రిగారికిగాని, నాకుగాని నివేదిస్తే చేయటానికి సిద్ధంగా ఉన్నాము. మెయింటెనెన్స్ , కన్‌స్ట్రక్షన్ కమిటీలలో స్థానిక ఎమ్.ఎల్.ఎ.లను ఇన్‌వాల్వ్ చేస్తే బాగుంటుందని ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. ఈ విషయమై తప్పకుండా ఆలోచిస్తామని, వారు చెప్పిన సజెషన్‌ను తప్పకుండా పరిశీలిస్తామని తమరిద్వారా మనవిచేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్స్‌వద్ద రూ.7 కోట్ల డబ్బులు ఉన్నాయి. ఎక్కడెక్కడ అసంపూర్తిగా ఉన్నాయో నాకు తెలియచేస్తే నేను కలెక్టర్స్‌తో మాట్లాడతాను.

## ఖమ్మంలో నాగార్జున సాగర్ భూముల దురాక్రమణ

ప్రశ్న సంఖ.145 (6003)

సర్వశ్రీ డా. ఎమ్.వి. మైసూరారెడ్డి(కమలాపురం), జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), ఎస్. చంద్రశేఖర్(పాలేర్), కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), పి. రామచంద్రారెడ్డి(పాలేర్),టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల)– గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఖమ్మం జిల్లా, ఖమ్మం పట్టణంలోని కోట్ల రూపాయల విలువగల నాగార్జునసాగర్ భూములను కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే అట్టి కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై, వారికి సహకరించి సహాయపడుతున్న అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మంత్రిగారు మొదటి ప్రశ్నకు "No" అని, రెండవ ప్రశ్నకు "does not arise" అని సమాధానమిచ్చారు. మంత్రిగారు విచారించి సమాధానం చెబుతున్నారో లేక టెక్నికల్‌గా సమాధానం చెబుతున్నారో తెలియటంలేదు. ప్రశ్న వేసినప్పుడు కాస్త విచారించి సమాధానం చెబితే బాగుంటుంది. ఖమ్మం జిల్లాలోని వైరా రోడ్డులోని నాగార్జునసాగర్‌కు సంబంధించిన భూములన్నీ కొందరు ఎన్‌క్రోచ్ చేసి అమ్ముకుంటున్నారనేది క్వశ్చన్.

ఖమ్మం జిల్లాలోని వైరా రోడ్డులోని నాగార్జునసాగర్ కాలువ ప్రక్కన ఉన్న ఒక మూల రూ.30 లక్షలు విలువచేసే కొన్ని ఎకరాల స్థలం కబ్జా చేశారు. దానికి సమీపంలోనే 2 ఎకరాలకు పైగా ఉన్న మరో స్థలాన్ని కూడా కబ్జా చేశారు. అది మీ దృష్టికి వచ్చిందా, లేదా? కాలువ ప్రక్కన ఉన్న లక్షల రూపాయలు విలువచేసే స్థలం చుట్టూ ఒక వ్యక్తి ఫెన్సింగ్ వేయించుకోగా సాగర్ అధికారులు లస్కర్‌లను పంపించి వాటిని తొలగించారు. ఈ విషయం అధికారుల దృష్టికి రాకుండా ఎందుకు పోయిందో నాకు అర్థంకావటంలేదు. అయినప్పటికీ భూమి ఆ ఉద్యోగి స్వాధీనంలోనే ఉంచుకోవటం గమనార్హం. ఇది మీ దృష్టికి వచ్చిందా? దీనిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? సంబంధిత అధికారులపై ఏమి చర్యలు తీసుకుంటారు? దీనికంతటికీ ఎన్.ఎస్.పి.లోని ఒక అధికారి కీలకపాత్ర వహిస్తున్నాడని అంటున్నారు. వారు ఎవరు?

శ్రీ కడియం శ్రీహరి: 4, 5 సంవత్సరాల క్రితం కెనాల్ బౌండరీస్‌లో కొన్ని ఎన్‌క్రోచ్‌మెంట్స్ వచ్చిన విషయం మా దృష్టికి వస్తే ఒక స్పెషల్ డ్రైవ్ తీసుకుని ఆ ఎన్‌క్రోచ్‌మెంట్స్‌లో ఉన్న కన్‌స్ట్రక్షన్స్ అన్నీ రెమూవ్ చేయటం జరిగింది. ఈనాడు ఖమ్మం టౌన్‌లో ఉన్న కెనాల్ బౌండరీస్‌లో ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఏవీ లేవు. స్పెసిఫిక్‌గా మూడు విషయాలు వారు చెప్పారు. దానిపై నేను వెరిఫై చేయించి అక్కడ ఏవైనా ఎన్‌క్రోచ్‌మెంట్స్‌గాని, ఇల్లీగల్ ఆక్యుపేషన్స్‌గాని ఉన్నట్లయితే వెంటనే తొలగించే ప్రయత్నం చేస్తానని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు: మేజర్ ప్రాజెక్ట్స్ మొట్టమొదట ప్రారంభించినప్పుడు చాలా విస్తీర్ణంలో ఉన్న భూమిని ప్రభుత్వం తీసుకోవటం జరిగింది. చాలా కన్‌స్ట్రక్షన్స్ కూడా తరువాత వచ్చాయి. కాలక్రమంలో చాలా కన్‌స్ట్రక్షన్స్ నిరుపయోగంగా మారాయి. అటువంటివి ఎక్కువ స్థాయిలో ఉండటంవల్ల అవి అన్యాక్రాతం అయ్యే పరిస్థితులు ఉన్నాయి, అన్యాక్రాంతం అవుతున్నాయి కూడా. రాష్ట్రవ్యాప్తంగా మేజర్ ప్రాజెక్ట్‌లక్రింద ఉన్న ఈ స్థలాలను కాపాడటానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది?

శ్రీ కడియం శ్రీహరి: కోటేశ్వరరావు చెప్పిన విషయం వాస్తవం. చాలా ప్రాజెక్ట్స్ క్రింద స్ట్రక్చర్స్ , బిల్డింగ్స్ ఉన్నాయి. అదేవిధంగా ఓపెన్ ల్యాండ్స్ కూడా ఉన్నాయి. అవి కొన్ని ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కు గురయ్యాయి. కొన్నిచోట్ల మెషినరీ వేస్ట్‌గా పడి ఉంది. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటి ఓపెన్ ల్యాండ్స్‌ను, కన్‌స్ట్రక్టెడ్ బిల్డింగ్స్‌ను, మెషినరీ

మొదలైనవాటిని ఎసెస్ చేసి రిపోర్ట్ చేయమని చెప్పాము. వాటన్నింటినీ ఆక్షన్ ద్వారా అమ్మివేసి వచ్చిన మొత్తాన్ని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రాజెక్ట్స్‌పై ఖర్చుచేయాలనే ఆలోచన చేస్తున్నాము.

MADAM SPEAKER: Question No.146(5904-C) is postponed at the request of the member. Now Question No.147(7234) Minister for Tribal Welfare.

## రోడ్లు వేయుటకు ఏజెన్సీ అలవెన్సు

ప్రశ్న నెం.147(7234)

శ్రీ శీతం శెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం)- గౌరవనీయులైన గిరిజన సంక్షేమశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో రోడ్లు వేసే పనులు, అన్ని నిర్మాణ పనుల కోసం 25% ఏజెన్సీ భత్యాన్ని ఇస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే అందుకుగల కారణమేమిటి?

**శ్రీమతి ఎమ్. మణికుమారి:**

అ) అవునండీ. ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించే ప్రామాణిక రేట్ల అనుసూచి (ఎస్.ఎస్.ఆర్.) ప్రకారం ఈ ప్రాంతాలలో పనులు చేస్తున్న కార్మికులకు భత్యాన్ని ఇస్తున్న మాట వాస్తవమే. అయితే, 28-10-2002 తేదీగల 94వ ఎ.పి.టి.ఎ.సి. తీర్మానం ప్రకారం గిరిజన సంక్షేమ ఇంజనీరింగుశాఖలో ఈ విధానాన్ని రద్దుచేయడమైనది.

ఆ) ఈ ప్రాంతాలకు వర్తించే ఎస్.ఎస్.ఆర్.లో పొందుపరచిన విధంగా నైపుణ్యంగల, నైపుణ్యంలేని కార్మికులను సమీకరించుకోవడానికి ఏజెన్సీ ప్రాంతాలు మారుమూలన ఉన్న కారణంగానే అదనపు భత్యం చెల్లించాల్సి ఉంటుంది.

ఉ.9.20

శ్రీ సీతం శెట్టి వెంకటేశ్వర రావుః అధ్యక్షా, 25% ఏజెన్సీ భత్యాన్ని ఇవ్వనందువల్ల ఏజెన్సీ ఏరియాలలోని మారుమూల గ్రామాల్లోని పనులుచేయడానికి రవాణా ఖర్చులు, ఇతరత్రా ఖర్చులు సరిపోక ఆ పనులన్నీ అసంపూర్తిగా వున్న మాట వాస్తవమేనా? బస్ రూట్‌కు 16 కిలోమీటర్ల దూరంలో ఏదైనా పని మంజూరు చేసినట్లయితే 40 శాతం భత్యం ఇస్తామని చెప్పిన మాట కూడా వాస్తవమేనా? హైదరాబాదులో పనుల నిమిత్తం టెండర్లు పిలవగా ఆ పనులు ఎక్కడున్నాయో కూడా తెలియకుండా కొంతమంది 25 శాతం, 30 శాతం ఎక్సెస్ టెండర్లు వేసినప్పటికీ వాటిని కూడా ఆమోదించడం జరిగినప్పటికీ అటువంటి పనులు కూడా ఇంకా అసంపూర్తిగా మిగిలిపోయిన విషయం కూడా వాస్తవమేనా? అదేవిధంగా Tribal Advisory Committee తీర్మానం చేసినంత మాత్రాన దానికి ప్రభుత్వ ఆమోదం లేకుండానే ఇంప్లిమెంట్ చేయడం ఎంతవరకు కరెక్ట్? ఈ భత్యాలు చెల్లించనందువల్ల మారుమూల గిరిజనప్రాంతాలలో అసంపూర్తిగా పనులునిలిచిపోయినందున ఆ ఏజెన్సీ భత్యాన్ని మళ్లీ పునరుద్ధరిస్తారా?

శ్రీమతి ఎమ్.మణి కుమారిః అధ్యక్షా, గతంలో ఏజన్సీ ప్రాంతాలలో బస్ రూటుకు 16 కిలోమీటర్ల పైన దూరమున్న ప్రాంతాలలో పనులు చేయడానికి 40 శాతం భత్యం ఇచ్చిన మాట వాస్తవమే. అయిదే ఇదిసరికాదని ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం మేరకు దానిని తీసివేయడం జరిగింది.

## కృష్ణానదిపై బెయిల్ పాండ్ నిర్మాణం

ప్రశ్న నెం. 148 (6622)

సర్వశ్రీ ఆర్. శ్రీనివాస్(మిర్యాలగుడా), కె.జానారెడ్డి(చలకుర్తి), ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి(కోదాడ్), ఎస్.ఉదయభాను(జగ్గయ్యపేట), జంగా కృష్ణమూర్తి(గురజాల), – గౌ.భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి గారూ దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) 22 లక్షల ఎకరాల భూమికి సాగు నీరు అందించడానికి అడవిదేవులపల్లి, సత్రసాల(నల్గొండ, గుంటూరు జిల్లాలు) మధ్య కృష్ణా నదిపై టెయిల్ పాండ్‌ను నిర్మించే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

ఆ) అయితే ఆ టెయిల్ పాండ్‌ను నిర్మించేందు కోసం ఏవైనా చర్యలు తీసుకోక పోవడానికి గల కారణాలేమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. గోవర్ధన్(ఆర్మూర్)ః అధ్యక్షా, నాగార్జున సాగర్ దిగువన కృష్ణా నదిపై సత్రసాల, అడవిదేవులపల్లి మధ్య నందికొండ సాగర్ నిర్మాణం చేయాలనే ప్రతిపాదన 1977లోనే వచ్చినట్లు రిటైర్డ్ ఇంజనీర్ చెప్పారు. అటువంటి ప్రతిపాదన ఏదైనా వుందా? 2002 ఖరీఫ్ సీజన్‌లో కుడిగట్టుపైనున్న ఏడవ కాలువ క్రింద సరియైన నీటి సరఫరా లేనందువల్ల 22 లక్షల ఎకరాల రైతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ నంది కొండ సాగర్ నిర్మాణం చేసినట్లయితే ఆ 22 లక్షల ఎకరాలకు నీరందించడమే కాకుండా ఆ రైతుల నుండి పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశముంది. అదేవిధంగా ఈ నందికొండ సాగర్ నిర్మాణం చేసిన తరువాత విద్యుదుత్పత్తి కోసం టెయిల్ పాండ్ నిర్మాణం చేపట్టాలనే ఆలోచన కూడా వున్నట్లు తెలిసి వీటి కోసం ముఖ్యమంత్రి గారికి ఉత్తరాలు కూడా రాయడం జరిగింది. వీటికి సంబంధించి ప్రతిపాదనల గురించి చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, నాగార్జున సాగర్ దిగువన 20 కిలోమీటర్ల తరువాత రివర్సిబుల్ టర్బయిన్స్ ద్వారా రిజర్వాయర్లోకి నీటిని పంప్ చేయడం ద్వారా పీక్ అవర్స్‌లో పవర్ జనరేషన్ చేయడం కోసం టెయిల్‌పాండ్ నిర్మాణం చేపట్టాలన్న ప్రతిపాదన ఎనర్జీ డిపార్ట్‌మెంటు వారికి వుంది. దాని కోసం రు.350 కోట్లు అవసరమవుతుందని ఎస్టిమేట్స్ కూడా వేయడం జరిగింది. అయితే అది ఇంకా ప్రతిపాదనస్థాయిలోనే వుంది తప్ప దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అది A.P.Jenco కు సంబంధించిన విషయం . దానికి ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుకు ఎటువంటి సంబంధం లేదు.

శ్రీ బి.గోవర్ధన్ః అధ్యక్షా, నాగార్జున సాగర్ రిజర్వాయర్లో 531 అడుగుల నీటి మట్టాన్ని మెయింటైన్ చేయడంతో పాటు ఈ నంది కొండ సాగర్‌ను నిర్మాణం చేసినట్లయితే నల్గొండ జిల్లాలోని మూడు ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు నీరు అందించవచ్చు. అదేవిధంగా SLBC ద్వారా హైదరాబాదు నగరానికి కూడా నీరు అందించవచ్చు. ఈ విషయాన్ని పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః అధ్యక్షా, టెయిల్ పాండ్ నిర్మాణం ప్రతిపాదన జెన్‌కో వారిదని చెప్పి మంత్రి గారు తప్పించుకోవాలని చూడడం సమంజసం కాదు. నాగార్జున సాగర్‌లో పవర్ జనరేషన్ తరువాత వచ్చిన నీటిని రిజర్వాయర్లోకి పంప్

చేస్తేనే తప్ప కుడి, ఎడమ కాలువలకు నీరు వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి ఈ పాండ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయవలసిన బాధ్యత ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుదే.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఈ టెయిల్ పాండ్ నిర్మాణం చేపట్టినప్పటికీ దాని వల్ల కేవలం ఒక్క TMC మాత్రమే స్టోర్ చేయడానికి అవకాశముంటుంది తప్ప వారు చెబుతున్నట్లు 22 లక్షల ఎకరాలకు ఉపయోగపడదు. పీక్ టైమ్‌లో పవర్ జనరేషన్ చేయడం కోసం ఉపయోగపడుతుందని AP Jenco వారు ఈ పాండ్ నిర్మాణాన్ని ప్రతిపాదించడం జరిగింది.

## తిరుమలకు రోప్ వే

ప్రశ్న సంఖ్య 149 (7209)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు(నందిగామ) – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) తిరుమల తిరుపతి రోప్ వే నిర్మాణం పని ప్రస్తుతం ఏ దశలో వుంది?
ఆ) సదరు ప్రాజక్టును ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది?
ఇ) సదరు ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ఎంత?

**పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి(శ్రీ టి.శ్రీనివాస్ యాదవ్)ః**

అ) 1.ఏరియల్ రోప్ వే కోసం అలైన్‌మెంట్ సర్వే పూర్తయింది.
2.ఏరియల్ సర్వే నిర్మాణం కోసం అటవీ ఆమోదం అందవలసి నవుంది.
ఆ) ప్రాజెక్టును 2003 జూన్‌లో ప్రారంభించి, తదుపరి 18 నెలలలో పూర్తిచేయాలని ఆశించడమైంది
ఇ) రు.91.00 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయడమయింది.

శ్రీ డి. ఉమా మహేశ్వర రావుః అధ్యక్షా, తిరుమల–తిరుపతి రోప్ వే నిర్మాణానికి సంబంధించి ప్రమోటర్స్ ఎవరు? అదేవిధంగా ఇంప్లిమెంటింగ్ ఏజన్సీ ఎవరు? దీనికి బేస్ స్టేషన్ మరియు అప్పర్ స్టేషన్లను ఎక్కడ నిర్మిస్తున్నారు? ఎన్ని క్యాబిన్స్ ప్రతిపాదిస్తున్నారు, ఒక్కొక్క క్యాబిన్‌లో సీటింగ్ కెపాసిటీ ఎంత? అదేవిధంగా ప్రయాణీకుల భద్రత విషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈ రోప్ వే యొక్క స్పీడ్ ఎంత? పర్యావరణ పరిరక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈ రోప్ వే పొడవు ఎంత? ఈ రోప్ వే నిర్మాణం కోసం ఇంకా ఏవైనా అనుమతులు పొందవలసివుందా?

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్ః అధ్యక్షా, ఈ ప్రాజక్టును M/S. Balaji Tourism India limited వారికి ఇవ్వడం జరిగింది.దీనికి సంబంధించిన బేస్ స్టేషన్ తిరుపతి రైల్వే స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో వున్న అలిపిరి వద్ద ఏర్పాటు చేయబడుతున్నది. అదేవిధంగా అప్పర్ స్టేషన్ తిరుమలలో వుంటుంది. ఈ రోప్ వే పొడవు సుమారు 6.411 మీటర్లు వుంటుంది. ఇది ప్రారంభించినట్లయితే ప్రయాణీకులను తీసుకువెళ్లే రోప్ వేలలో ప్రపంచంలోనే అతి పొడవైన రోప్ వే కానుంది. ఇది detatchable rope way రకానికి చెందింది. ఇది అత్యధికంగా గంటకు రెండు వేల మందిని తీసుకువెళ్లే సామర్థ్యాన్ని కలిగివుంది. దీని వేగం సెకనుకు సుమారు ఆరు మీటర్లు. తిరుపతి నుండి తిరుమలకు వెళ్లడానికి 20 నిమిషాలు పడుతుంది. అదేవిధంగా మొత్తం క్యాబిన్లు 155 ఏర్పాటు చేయబడతాయి. ఒక్కొక్క క్యాబిన్ సుమారు ఆరు సీట్ల సామర్థ్యాన్ని

కలిగివుంటుంది. దీనికి సంబంధించి తీసుకోవలసిన measures అన్నీ తీసుకోవడం జరుగుతున్నది. పర్యావరణ ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకోవడం జరుగుతున్నది. ఈ ఏరియల్ రోప్ వే వల్ల తిరుమల ఘాట్ రోడ్డుపై దాదాపు 40 శాతం ట్రాఫిక్ తగ్గుతుంది. దీని వల్ల వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం బాగా తగ్గే అవకాశముంది.

ఉ.9.30

రోప్‌వే ప్రయాణం వల్ల సమయం కూడా వృధా కాదు. ఎందుకంటే, ఘాట్ రోడ్ ద్వారా తిరుమల చేరుకోవడానికి సుమారు 45 నిముషాలు పడితే, ఈ రోప్‌వే వల్ల 20 నిముషాలలో చేరుకోవచ్చు. రోప్‌వే ద్వారా ప్రయాణం చేసేటపుడు తిరుమల కొండలను, లోయ అందాలను తిలకించడానికి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. తప్పకుండా ప్రపంచంలోనే ఇది అది పెద్ద రోప్‌వే గా కాబోతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Madam Speaker: Question No.150(6143) is postponed at the request of the Member. Now, Short Notice Question No. 7615 -P.

## పాడేరులోని ఆర్.టి.సి. డిపోను విశాఖపట్టణ రీజినల్ కార్యాలయంలో విలీనం చేయుట

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .150–ఎ(7615 – పి)**

**శ్రీమతి హైమావతీదేవి, శోభ –** గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విశాఖపట్నం జిల్లా, పాడేరు డివిజనులో 1985 వ సంవత్సరంలో 65 బస్సులతో ఆర్‌టిసి డిపోను ప్రారంభించిన విషయం వాస్తవమేనా?
ఆ) దీనివల్ల పదకొండు మండాలలోని గిరిజన గ్రామాలకు, అంతేగాకుండా దూర ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని కల్పించడం జరిగిన విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, ఇటీవల బస్సుల సంఖ్యను తగ్గించి, దూర ప్రాంతాల సర్వీసులను రద్దు చేసిన విషయం కూడా వాస్తవమేనా?
ఈ) గిరిజనులకు ఉపయోగపడే సదరు డిపోను విశాఖపట్టణం ప్రాంతీయ కార్యాలంతో విలీనం చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

**రవాణా శాఖా మంత్రి( శ్రీ ఎం . దామోదర్ రెడ్డి):**

అ) విశాఖపట్నం జిల్లా, పాడేరులో ఆర్‌టిసి డిపో 1987 వ సంవత్సరంలో 38 బస్సులత పనిచేయడం ప్రారంభించింది.
ఆ)అవునండీ
ఇ) నిర్వహణ సౌలభ్యం కోసం 7 బస్సులను ఎలాంటి రూటు రద్దు పరచకుండా ఇతర డిపోలకు కేటాయించడం జరిగింది.
ఈ) లేదండీ

శ్రీమతి హైమావతీదేవి, శోభ: అధ్యక్షా, పదకొండు మండలాలకు సంబంధించి పాడేరు డివిజనులో ఆర్‌టిసి డిపోను మన అన్నగారు ఎన్.టి. రామారావుగారు పెట్టడం జరిగింది. దీనివల్ల గిరిజన ప్రాంతాలకు సౌకర్యంతోబాటు రాజమండ్రి, విశాఖపట్నం, కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులను వేయడం జరిగింది. ఆ సమయంలో సర్వీసు బాగా వుండేది కూడా. అయితే ఇటీవల కాలంలో దూర ప్రాంతాలకు బస్సులను రద్దు చేయడం వల్ల సర్వీసు త గ్గింది. అయితే దాన్ని

ఆధారంగా చేసుకుని అక్కడ వున్న బస్సులను తగ్గించడం జరిగింది. పాడేరు డిపోను విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయంలో విలీనం చేయలేదని మంత్రిగారు చెప్పారు గాని పాడేరు డివిజనులో వున్న డిపో మేనేజరును విశాఖపట్నం ఆర్.ఎం . ఆఫీసుకు పంపించారు. అక్కడి సూపరింటెండెంటును కూడా పంపించారు . అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ను షిఫ్ట్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏజన్సీ ఏరియాలో వున్న ఒకే ఒక డిపో పాడేరు బస్సు డిపో. ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తున్నారు కాబట్టి బస్సులను కూడా వేయాలి. ఆ డిపో వుండడం వల్ల చాలా మంది గిరిజనులు సౌకర్యం పొందడం జరిగింది. మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అక్కడ డిపో మేనేజరును ఎపాయింట్ చేసి బస్సుల సంఖ్యను పెంచి పాడేరులో యథాతథంగా డిపోను వుంచాలి. మరొక విషయాన్ని అంతకు ముందు కూడా అడగడం జరిగింది. గుమ్మకోటకు ఒక బస్సు అడిగాము. అదే విధంగా ఎస్. కోట నుంచి నిమ్మలపాడుకు పక్కా తారు రోడ్డు వుంది, కాని ఈ రూటులో కూడా బస్సు సౌకర్యం లేదు. కాబట్టి ఈ రెండు రూట్లలో బస్సులు వేయవలసిన అవసరం వుంది. బస్సుల సంఖ్యను పెంచి మంచి సర్వీసు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః మేడమ్, నా నియోజకవర్గం యొక్క హెడ్ క్వార్టర్ అయిన మడకసిర లో ఆర్‌టిసి డిపోను ఏర్పాటు చేస్తామని ఇదే అసెంబ్లీలో మోహన్‌రెడ్డిగారు ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గా వున్నపుడు మాకు మూడు సార్లు హామీ ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గానికి వచ్చినపుడు మూడు సార్లు హామీ ఇచ్చారు. డిపోకు సంబంధించి ఫౌండేషన్ కూడా వేశారు, ల్యాండ్ అక్విజిషన్ కూడా జరిగింది. దాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారో దయచేసి చెప్పమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం . దామోదర్ రెడ్డిః అధ్యక్షా, పాడేరు డిపో నుంచి పాడేరు – వైజాగ్ కు గతంలో నడుస్తున్న ఐదు బస్సులను వైజాగ్ డిపోకు ఎటాచ్ చేయడం జరిగింది. అదే విధంగా పాడేరు నుంచి జోలాపుట్‌కు నడిచే రెండు బస్సులను అనకాపల్లి డిపోకు ఎటాచ్ చేశాం . కాని లాంగ్ రూట్లను మాత్రం రద్దు చేయలేదు. వైజాగ్ నుంచి పాడేరుకు రోజు నాలుగు సర్వీసులు నడుస్తున్నాయి. అదే విధంగా అనకాపల్లి నుంచి జోలాపుట్‌కు రెండు బస్సులు రెగ్యులర్‌గా నడుస్తున్నాయి. రూట్లు రద్దు చేయడం లేదు, కాకపోతే డిపో నుంచి బస్సులు ఛేంజ్ అయ్యాయి. కొన్ని బస్సులను విశాఖపట్నం నుంచి, మరి కొన్ని బస్సులను అనకాపల్లి నుంచి ఆపరేట్ చేస్తున్నాం, రూట్లలో మార్పు లేదు. బస్సుల సంఖ్య కూడా పెరిగింది. గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ, పాడేరు డిపోను వైండింగప్ చేస్తున్నారన్నారు, కాని ఎట్టి పరిస్థితుల్లో వైండింగప్ చేయడం లేదు. అక్టోబర్ 16 నుంచి అక్కడి డిపో మేనేజరును విశాఖపట్నంకు ట్రాన్స్‌ఫర్ చేసిన మాట వాస్తవమే. దాదాపు ఐదు మాసాల నుంచి అక్కడ డిపో మేనేజరు లేరు, సాధ్యమైనంత త్వరలో డిపో మేనేజరును పాడేరులో పోస్ట్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## పటన్‌చెరు పారిశ్రామికవాడలో సివిల్ ఆసుపత్రిని పెట్టుట, సదాశివపేటలోని ఆసుపత్రి స్థాయిని పెంచుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 150–బి(4613–జడ్)

సర్వశ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి), కోట శ్రీనివాసరావు(విజయవాడ–తూర్పు), కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పటానుచెరువు పారిశ్రామిక ప్రాంతంలో సివిల్ ఆసుపత్రి ఏదీ లేదనే విషయం వాస్తవమేనా?
ఆ) సదాశివపేటలోని ఆసుపత్రి స్థాయిని పెంచే అవసరం వున్న మాట నిజమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):**

అ) పటాన్‌చెరువులో ఉస్మానియా వైద్య కళాశాలకు అనుబంధంగా వున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రం వున్నది.

ఆ) సదాశివపేట లోని అసుపత్రిని 25 పడకల నుండి 30 పడకల అసుపత్రిగా స్థాయిని పెంచడం జరిగింది.

ఇ) సిబ్బంది మంజూరు మొదలైన వాటికి సంబంధించిన ప్రతిపాదన పరిశీలనలో వుంది.

డా. కె. లక్ష్మణ్: మేడమ్ స్పీకర్, మంత్రిగారు జవాబు చెబుతూ, ఉస్మానియా వైద్య కళాశాలకు అనుబంధంగా గ్రామీణ ఆరోగ్య కేంద్రం వుండడం, పటాన్‌చెరువులో ప్రత్యేకంగా సివిల్ ఆసుపత్రి ఏర్పాటు చేయలేకపోయామనే విషయం చెప్పారు. వాస్తవంగా పటాన్‌చెరువు చాలా పెద్ద పారిశ్రామికవాడ. మరొక వైపు అక్కడ వుండే ప్రజలు తరచూ కాలుష్యానికి గురవుతున్నారు. పారిశ్రామిక వాడల కాలుష్యం వల్ల భూగర్భ జలాలన్నీ కూడా కలుషితం అయిపోయి అక్కడ వుండే ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతూ సకాలంలో వారికి వైద్యం అందకపోవడం వల్ల చాలా ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. అటువంటి ప్రాంతంలో ప్రభుత్వం ఒక సివిల్ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. గవర్నర్‌గారు చాలా సందర్భాలలో అక్కడ పర్యటించారు. వారు చూసిన తర్వాత తమ ఆవేదనను కూడా వ్యక్తం చేశారు. కాలుష్యం వల్ల వ్యాధిగ్రస్తులవుతున్న ప్రజలను విముక్తులను చేయడానికి అక్కడ ఒక సివిల్ ఆసుపత్రి అవసరమనే విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, సదాశివ పేట ఈరోజు మున్సిపాలిటీగా వుంది. అక్కడ కనీసం వంద పడకల ఆసుపత్రిని నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. ఆవిధంగా చేస్తే పరిసర ప్రాంతాలలోని గ్రామస్తులకు ఎంతో సౌకర్యంగా వుంటుంది. కాబట్టి అక్కడ వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి తగు చ ర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పటాన్‌చెరువులో సివిల్ ఆసుపత్రి ఏదే లేదనే విషయం వాస్తవమేనా? అని అడిగితే అవును, కాదని అనకుండా ప్రైమరీ హెల్త్ సెంటర్ వుందని చెప్పారు. అది చాలా పెద్ద ఏరియా, ఇండస్ట్రియల్‌గా బాగా డెవలప్ అవుతున్న ఏరియా, పిహెచ్‌సి సరిపోవడం లేదు కాబట్టి దాన్ని సివిల్ ఆసుపత్రిగా కన్‌వర్ట్ చేయండి. దాని స్థాయిని పెంచి వంద పడకల ఆసుపత్రిగా మార్చండని చాలా రోజుల నుంచి అడుగుతున్నాం . కాబట్టి దాన్ని సివిల్ ఆసుపత్రిగా మార్చి అభివృద్ధి చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? ఈ పిహెచ్‌సి ఉస్మానియా వైద్య కళాశాలకు అనుబంధంగా వున్నప్పటికీ అది పెరిఫెరల్ కాబట్టి అక్కడ హౌస్ సర్జన్స్ మాత్రమే వచ్చి మందులు ఇచ్చి పోతుంటారు. పర్మనెంట్ డాక్టర్స్ అక్కడ వుండడం లేదు. వారు ఉండడం కోసం ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? దీన్ని వంద పడకల ఆసుపత్రి స్థాయికి ఎప్పుడు పెంచుతారు? ఆవిధంగా ఆలోచన చేస్తారా?

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, పటాన్‌చెరువు ఇండస్ట్రియల్ ఏరియా. అక్కడ ఇండస్ట్రియల్ ఎఫ్లుయంట్స్ గాని కాలుష్యం గాని సాధారణం . ప్రతి మెడికల్ కాలేజీకి ఒక రూరల్ హెల్త్ సెంటర్‌ను ఎటాచ్ చేశాం, మెడికల్ స్టూడెంట్స్‌ను రూరల్ హెల్త్ ప్రోగ్రామ్స్ కోసం, పబ్లిక్ హెల్త్ కోసం రూరల్ హెల్త్ సెంటర్‌కు ఎటాచ్ చేశాం . పటాన్‌చెరువు రూరల్ హెల్త్ సెంటర్‌ను ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబంధంగా పెట్టాం . ఏ రూరల్ సెంటర్‌లోనైనా ఇన్‌పేషంట్ సదుపాయం వుండదు. దీనికి పదిహేను కిలోమీటర్ల దూర ంలో గల సదాశివపేటలో ఏరియా హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో అందులో పదిహేను పడకలు మాత్రమే వున్నాయి, దాన్ని 30 పడకల స్థాయికి పెంచడానికి ఏర్పాటు చేశాం . కావలసిన పరికరాలు

ఇచ్చాము. స్టాఫ్‌ను ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నాం . భవనానికి రూ. 20 లక్షలు కేటాయించడం జరిగింది. చాలవు ఇంకా డబ్బులు కావాలంటే కావలసిన సైట్ ఇవ్వమని చెప్పాం .

**ఉ. 9.40**

డా. కోడెల శివ ప్రసాద రావు: అధ్యక్షా, భవన నిర్మాణానికి కావలసిన సైట్ ఇవ్వమని చెప్పడం జరిగింది. సైట్ కనుక ఇచ్చినట్లయితే మిగతా భవన నిర్మాణం పూర్తి చేసి ముప్పై పడకల ఆస్పత్రిని ఆ ప్రాంతం మొత్తానికి సేవలు అందించేటట్లుగా ఏరాటు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, వారు చెప్పినదాంట్లో ఇప్పుడది ఉస్మానియా ఆస్పత్రికి సంబంధించినటువంటిది. కాబట్టి కేవలం ఔట్ పేషెంట్ ట్రీట్‌మెంట్ ఇస్తారు. ఇనేపేషెంట్స్ వుండరని చెప్పారు. ఇన్‌పేషెంట్స్ ఉంటారా? లేక ఉండరా? మైక్ ద్వారా చెప్పమనండి.

డా. కోడెల శివప్రసాద రావు: అధ్యక్షా, ప్రతి ఒక మెడికల్ కాలేజీకి రూరల్ హెల్త్ సెంటర్ అటాచ్ చేసి ఉంటుంది. మెడికల్ స్టూడెంట్స్ పబ్లిక్ హెల్త్ గురించి మరియు ప్రైమరీ హెల్త్ గురించి తెలుసకోవడానికి ఇది ట్రైనింగ్ గా పనికి వస్తుంది ఏ రూరల్ హెల్త్ సెంటర్స్‌లో కూడా ఇన్ పేషెంట్ ఫెసిలిటీ వుండదు. అదే విధంగా పటాన్‌చెరువులో కూడా లేదు. పటాన్‌చెరువులో ఈ మెడికల్ సర్వీసెస్ అందించడం కోసం పదిహేను కిలో మీటర్ల దూరంలో వున్నటువంటి సదాశివ పేట ఏరియాలో హాసిటల్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 15 నుంచి 30 బెడ్స్‌కి పెంచడం జరిగింది దానికి కావలసిన ఎక్విప్‌మెంట్ ఇచ్చాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, నేను అది అడగడం లేదు. పటాన్‌చెరువులో వున్నటువంటి హాస్పిటల్‌లో ఇన్‌పేషెంట్స్ లేరని చెప్పి, వారు చెబుతున్నారు. అక్కడ ఇన్‌పేషెంట్స్ వున్నారని నేను చెబుతున్నాను. మనము ఇద్దరం వెళ్లి చూసొద్దాం రండి.

మేడమ్ స్పీకర్ : వెళ్లి చూసి రండి.

డా. కోడెల శివ ప్రసాద రావు : ఏదైనా ఎమర్జెన్సీ వస్తే అక్కడ ఏదైనా వుంటుంది తప్పితే ఏ ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో కూడా unless it is a prescribed or upgraded primary health centre . ఎమర్జెన్సీ వచ్చినప్పుడు తాత్కాలిక ట్రీట్‌మెంట్ ఇచ్చి పంపిస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, లాస్ట్ 20 ఇయర్స్ నుంచి వుంటున్నారు. నేను చూశాను.

## జీరో అవర్

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి(నిర్మల్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కోపరేటీవ్ బ్యాంక్స్‌కి సంబంధించిన ఇష్యూ ఇది. చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి ముఖ్యంగా ఈరోజు కోపరేటీవ్ సహకార సంస్థల యొక్క గ్రామీణ ప్రాంతాల చినకారు, సన్నకారు రైతులకు అతి తక్కువ సమయంలో రుణాలు ఇప్పించే ఈ బ్యాంకుని ప్రభుత్వం రోజురోజుకీ నిర్వీర్యం చేసి దొడ్డి దారిన ఎన్నో కార్యక్రమాలను చేయడం జరుగుతుంది. సెక్షన్, 116 c(1) ఈ చట్టంలో సవరణల ద్వారా తీసుకొచ్చి ఈ బ్యాంకులను ఏ విధంగా మూత పెట్టించాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది. రైతుల కొరకు ఉపయోగపడే ఈ బ్యాంకుల చట్టాన్ని రద్దు చేయవలసిన అవసరం వుంది. రైతులు, ఉద్యోగస్తులు అందరూ కూడా దాదాపు పది వేల మంది హైదరాబాదులో ఛలో అసెంబ్లీ కార్యక్రమం ద్వారా

హైదరాబాదు రావడం జరుగుతుంది. వారి సమస్యలు చాలా తీవ్రంగా వున్నాయి. ఈరోజు బ్యాంకులు మూత పడితే రైతులకు కష్టకాలం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ సహకార చట్టం గురించి ఈ హౌజ్‌లో ప్రత్యేకమైన చర్చ కొనసాగించి, సమయం కేటాయించి రైతుల పట్ల బ్యాంకులు ఇచ్చే రుణాలు ఏవైతే వున్నాయో, వాటిని టూటైర్ సెక్షన్ గా మార్చినట్లయితే రైతులకు చాలా సదుపాయం చేసినట్లవుతుంది. కమర్షియల్ బ్యాంక్ ఏదైతే నాబార్డ్ వుందో అది డైరెక్టుగా బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తారు. ఇప్పుడు రైతులకు వడ్డీలు పెరిగిపోయి చాలా ఇబ్బందులలో వున్నారు. ఇప్పుడు ఈ బ్యాంకులు మూత పడే పరిస్థితి వుంది. మూడు సంవత్సరాలకు ఎన్నికలు జరిపి దానిని అయిదు సంవత్సరాలకు పెంచి ప్రతి ఆరు మాసాలకు ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారు. ఎన్నికలు జరిపేందుకు స్పెషల్ ఆఫీసర్స్‌గా జిల్లా కలెక్టరును నియమిస్తే, బాగుండు. ఇప్పుడు ఏమోఅధికార దుర్వినియోగం జరుగుతుంది. లక్షల రూపాయలు మెయింటెనెన్స్ కోసం జరుతుంది. నేడు ప్రభుత్వోద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితులలో బ్యాంకులు లేవు. దాని విషయంలో పది వేల మంది ధర్నాలు చేస్తున్నారు. దీని పైన ముఖ్యమంత్రి గారు సంబంధిత కోపరేటీవ్ శాఖ మినిస్టరు గారు తీవ్రంగా దీనిని ఆలోచించి ఇక్కడ అసెంబ్లీలో చర్చించి దీనిని పరిష్కారం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, దాని మీద action తీసుకుంటాము.

శ్రీ ఎం . ధర్మారావు(హనుమకొండ): అధ్యక్షా, నేను ప్రస్తావించేఅంశం ఏమిటంటే రాష్ట్రంలోని వేలాది కోళ్ల రైతులకు సంబంధించినది. అనేక సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో వేలాది కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు పొందే సమయంలో కొద్ది నష్టాలలో వున్నటువంటి పౌల్ట్రీ రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం వుంది. ఈ సభలో అనేకసార్లు అనేక మంది సభ్యులు ప్రస్తావించడం జరిగింది. పౌల్ట్రీ రైతులను ప్రభుత్వం నిర్లక్షం చేస్తుంది. అనేక సార్లు ఈ హౌజ్‌లో బడ్జెట్ యొక్క సమావేశంలో కాని డిమాండ్స్ లో కాని ప్రస్తావించడం జరిగింది. పౌల్ట్రీ ఫీడ్‌కి సంబంధించిన ingredients అయిన మొక్కజొన్న, సోయాబీన్ మొదలైనవి కొరతగా వున్నాయి. సగటున గత ఏడు సంవత్సరాల నుంచి మూడు వేలు, నాలుగు వేలు, అయిదు వేలు పౌల్ట్రీ ఫీడ్ వుంటే అది ఇప్పుడు ఏడు వేలకు పెరిగింది. దాదాపు 40% increase in poultry feed. ఈనాడు ఉత్తర ప్రదేశ్ నుండి పౌల్ట్రీ ఫీడ్‌కు సంబంధించిన వస్తువులు ఇంపోర్ట్ చేసుకోవలసిన అవసరం వుంది. దీనికి కావలసిన ముడిసరుకైన మేజ్ క్రాప్ పడి పోయింది. జొన్నలు, వరి పంట ధాన్యం రాలేదు. దీనివల్ల నూకలు దొరకడం లేదు. వరి పంట లేకపోవడం వల్ల తౌడు ఆవరేజ్‌గా ఇవ్వాలి. వీటన్నింటికి తోడు పవర్ తారీఫ్ కూడా 45% ఇంక్రీజ్ అయినది. గుడ్ల రేటు గత మూడు సంవత్సరాలుగా 20-25 పర్సెంట్ వరకూ పడి పోయింది. దయచేసి వెంటనే పౌల్ట్రీకి విధించిన సేల్స్‌టాక్స్ ఏదైతే వుందో అది వెంటనే ఉపసంహరించాలని నేను కమర్షియల్ టాక్స్ మినిష్టర్ గారిని కోరుతున్నాను. అదే విధంగా మొన్న మధ్యాహ్న భోజన పథకంలో రాష్ట్రప్రభుత్వం కోడుగుడ్లను ఇవ్వడం జరిగింది.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, గౌరవసభ్యులు పౌల్ట్రీ ఫారం, పౌల్ట్రీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పారు. అవి నేను నోట్ చేసుకొని తప్పకుండా పరిశీలన చేస్తాను.

SRI ASDUDDIN OWAISI : Madam Speaker, the point I am going to raise is pertaining to Hon'ble Home Minister. One Mr. Mohd. Iftakaruddin, R/o. Bhodan, Nizamabad District, was booked under Crime No.258 of 2002, at PS, Sirsilla. He was surrendered before the Court at Sirsilla. He obtained bail and was released from Karimnagar Jail on 3rd March. But, as soon as he came out of the Karimnagar Jail, one Mr. Devender Reddy, SI, Sirsilla along with Court Constable Mr. Rajanna and also along with some other police constables, illegally kidnapped him. Later, they have telephoned to Mr. Iftakar's brother, one Mr. Rayeesuddin, demanding that they should give Rs. 1.00 lakh to get Mr. Iftkar released or else they threatened to shoot him in an encounter.

Madam Speaker, through you, I would request the Hon'ble Home Minister to kindly verify about this matter. The matter has been already represented to SP, Karimnagr. How Mr. Devender Reddy, SI, Sirsilla has illegally kidnapped Mr. Iftakar, when he was released on bail ? Madam, how an SI can demand a ransom of Rs.1.00 lakh ?

ఉ.9.50

Other wise, they will face dire consequences. They are making phone calls and their whole family is afraid about this incident.

I request the Hon'ble Home Minister to ensure that this person's life is safe.

SRI T. DEVENDER GOUD: I will personally talk to the Superintendent of Police, Karimnagar in this regard and find out the facts.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, ఇది ఉన్నతవిద్యాశాఖ మంత్రిగారికి సంబంధించింది . నా నియోజకవర్గం నుంచి వెంకటాపురం పూర్వపు తాలూకా కేంద్రం, అక్కడ 1986లోనే జూనియర్ కాలేజీని ప్రారంభించారు . ఆ తరువాత టెక్నికల్ కారణాలతో ఖమ్మం జిల్లా కేంద్రంలో పెట్టి ఆ కాలేజీని నడుపుతున్నారు . ప్రతి విద్యా సంవత్సరంలో 200 మంది విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు . అనేకసార్లు మంత్రిగారికి దృష్టికి, సభా దృష్టికి తెచ్చాము . హామీ కూడా ఇచ్చారు . కాని నిరవెరలేదు . తక్షణమే అక్కడ ఈ విద్యాసంవత్సరంలో అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను . భద్రాచలంలో మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని కోరాము . 1500 మంది విద్యార్థులు వున్నారు .....

శ్రీ ఎన్.ఎండి . ఫరూఖ్:- గౌరవసభ్యులు చెప్పిది నోటు చేసుకున్నాను . అది నేను చూస్తాను . ఇన్‌ఫర్‌మేషన్ వారికి ఇస్తాను అధ్యక్షా ....

శ్రీ పి . పుల్లారావు (చిలకలూరిపేట):- ఇది గౌరవ పంచాయతిరాజ్‌శాఖా మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న . చిలుకలూరిపేట నియోజకవర్గంలో ఎడ్లపాడు గ్రామంలో దళితవాడకు మధ్య నక్కవాడు వుంది . స్పీకరు మేడమ్, అక్కడ కాజువే లేదు . 500 మంది జనాభా కలిగిన దళితవాడ వుంది . వర్షాలు వచ్చినప్పుడు అనేక ఇబ్బంధులకు గురి అవుతున్నారు . దయచేసి, అక్కడ కాజువేను నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ ఎస్ . చంద్రమోహన్ రెడ్డి :-గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకుంటాము .

డా . ఎస్ . అరుణ(గుంటూరు-2):- ఇది పంచాయతిరాజ్‌కు సంబంధించింది . మా గుంటూరు నియోజకవర్గంలో చెక్కుపల్లి, చౌడవరం, ఇతర గ్రామాలు వున్నాయి . వారు చాలా పేదవారు . పైలట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగింది . 10 పర్సెంటు కట్టండి అన్నారు . కరువు జన్మభూమి జరుగుతున్నది . 10 పర్సెంటు కట్టే పరిస్థితి లేదు . అమ్ముకుంటున్నారు . ఆ స్కీము గురించి ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది . ఏ నిధుల నుంచి అయినా ఆర్‌డబ్లుఎస్ స్కీమును శాంక్షన్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎస్ . చంద్రమోహన్‌రెడ్డి :- గౌరవసభ్యులు చెప్పినది నోటు చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్య తీసుకుంటాము .

శ్రీమతి పి .జె . అమృతకుమారి(పాలకొండ) ః-సోషల్ వెల్ఫేర్ మినిష్టరుగారికి సంబంధించింది . పాలకొండలో గురుకుల భవనం వచ్చి 7 సంవత్సరాలు అయింది . తక్కువ విస్తీర్ణంలో కట్టడం జరిగింది . 30 సెంట్లు విస్తీర్ణంలో కనీస వసతులు లేకుండా బాలురు చాలా ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారు . ఇంకా 10 సెంట్ల స్థలం ఇవ్వడం జరిగింది . దానికి ప్రభుత్వం స్పంధించలేదు. ఇప్పుడు ఆ నిధులను మంజూరు చేసి ఆ పాఠశాలను కట్టించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ జె .ఆర్ . పుష్పరాజ్ ః- నోటు చేసుకున్నాను . తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది .

## అర్జీల సమర్పణ

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః- ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ గుంటూరు బ్రాంచిని క్లోజ్ చేశారు . అది చాలా అవసరం .

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

డా . కె . లక్ష్మణ్ ః- అంగన్‌వాడి టీచర్సు, వారి జీతాలు ప్రతి నెలా ఇవ్వడానికి బడ్జెట్ కంట్రోలు పెట్టి పేమెంటు చేయాలి . ఈ పిటిషన్ వారికి సంబంధించింది .

(గౌరవ సభాపతికి అర్జీని సమర్పించారు)

## ప్రకటనలు

### 1. 2001, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యాపారసంస్థల డిపాజిట్ దారుల పరిరక్షణ (సవరణ)బిల్లు గురించి

(ఎల్.ఎ.బిల్లు నెం . 24/2001)

MADAM SPEAKER: I am to announce to the House that under Rule 124(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I am to communicate the following message received from the President of India regarding the Andhra Pradesh protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001 (L.A. Bill No.24 of 2001) which was passed by the Andhra Pradesh Legislative Assembly and reserved by the Governor for consideration and assent of the President:

Message dated 25th February, 2003

" I, A.P.J. Abdul Kalam, President of India, having considered the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001, which was reserved for my consideration under the provisions of Article 200 of the Constitution of India, do hereby direct, in pursuance of the proviso to article 201 of the Constitution, that the Bill be returned to the Legislature of the State of Andhra Pradesh, together with a message to reconsider it and suitably amend the definition of "Financial Establishment" as :

"Financial Establishment" means any person or group of individuals accepting deposit under any scheme or arrangement or in any other manner but does not include a corporation or a cooperative society owned or controlled by any State Government or the Central Government or a banking company as defined under clause © of section 5 of the Banking Regulation Act, 1949 (Act 10 of 1949).

Sd/-
PRESIDENT OF INDIA

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులముల, అనుసూచిత తెగల కమీషన్ బిల్లు గురించి

(ఎల్.ఎ.బిల్లు నెం.50/2001)

MADAM SPEAKER: I am to announce to the House that the President of India has withheld his assent from the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2002 (L.A.Bill No.50 of 2001) under Article 201 of the Constitution of India. An authentic copy of the Bill duly endorsed by the President to that effect has been received.

Now, tea break for ten minutes.

(Then the House adjourned at 9.50 a.m. for ten minutes tea break)

( టీ విరామానంతరం సభ తిరిగి ఉదయం గం. 10.15 ని.లకు సమావేశమైంది.)

(గౌ. ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## స్పెషల్ మెన్షన్

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, జి.వొ. ఎంఎస్. నెం. 5173, సెప్టెంబర్, 27 పేరుతో హాలిడేస్ లిస్ట్ వచ్చింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్ట్ క్రింద 2003 సంవత్సరానికి ప్రకటించారు. దానిలో ఉగాదికి సెలవు లేదు. ఏప్రిల్ 2వ తేదీన తెలుగు వారికి పెద్ద పండుగ. కొత్త సంవత్సరం కూడా. మనందరం పండుగ చేసుకుంటాము. మే డే అనీ వేరే వాటికి ఇచ్చారు కానీ పెద్ద పండుగకు ఇవ్వలేదు. కారణం ఏమిటి? సెలవు డిక్లేర్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః పొరపాటు వల్ల జరిగి ఉంటుంది. కరెక్ట్ చేయిస్తుంది.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః అధ్యక్షా, నా నియోజక వర్గంలో 700 మంది చేనేత కార్మికులు నివసించే బంగారుపేట అనే గ్రామంలో జరిగిన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ, చేనేత కార్మికులకు జరిగిన అన్యాయం ఈ రోజు నేను మీ ముందు ఉంచదలచుకున్నాను. అధ్యక్షా, మీకందరికీ తెలుసు. వెంకటగిరి నియోజక వర్గం చేనేత కార్మికులకు నిలయం. ఆ వెంకటగిరి పక్కనే అతి పెద్ద చేనేత గ్రామం బంగారుపేట. చేనేత కార్మికులందరూ, సుమారు 700 మంది వారి వృత్తిని చేసుకుంటూ, సహజీవనం సాగిస్తున్నారు. అది నిజంగా బంగారు పాళెమే అధ్యక్షా. ఆ గ్రామంలో వరలక్ష్మి వీవర్స్ అండ్ సేల్స్‌సొసైటీ అన్న పేరుతో 400 మంది సభ్యులుగా చేర్లి ఆ సొసైటీ ద్వారా ప్రయోజనాలు పొందుతున్నారు. ఇది గాక బంగారు పేట వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ అన్న పేరుతో 270 మంది సభ్యులతో మరొక సొసైటీ ఉంది. వీరందరూ కూడా సొసైటీ ద్వారా ప్రయోజనాలు పొందిన వారే. వరలక్ష్మి సొసైటీకి 1995 నుంచీ 2000 సంవత్సరం వరకూ ఎన్నికయిన పాలక మండలి పని చేసింది. 2000 సంవత్సరంలో, ఆ గడువు ముగిసిన తరువాత అసిస్టెంట్ డైరెక్టర్, హ్యాండ్లూమ్స్, నెల్లూరు, వెంకట్రామన్ అనే ఎ.డి.వొను పర్సన్–ఇన్‌ఛార్జిగా నిర్ణయించారు. సహజంగా ప్రభుత్వం వారు నియమించిన పి.ఐ.సి ఎన్నికలు జరిగే వరకూ కొనసాగాలి. కానీ ధర్మపాలకులమని చెప్పుకునే ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వ చేనేత మంత్రిగారయిన శ్రీ భూమన్న గారు ఆగస్ట్ 20, 2002న వెంకటగిరికి వచ్చినప్పుడు, పర్సన్–ఇన్‌ఛార్జిని తీసివేసి 5 మంది సభ్యులతో నామినేటెడ్ బాడీని నిర్ణయించారు. ఇది అప్రజాస్వామికం అని చెప్పడానికి నేను బాధపడుతున్నాను. ఈ నామినేటెడ్ బాడీ ఆధ్వర్యంలో ఎన్నికలు జరపడానికి నిర్ణయించారు. గ్రామస్థులు వెళ్లి ఓటర్లుగా చేరడానికి చెల్లించవలసిన షేర్ ధనం, థ్రిఫ్ట్ ఫండ్ చెల్లిస్తే, ఓటు హక్కు కల్పిస్తామన్నారు. ఆ ధనం కట్టడానికి ఆఫీసుకు పోతే 5 రోజుల పాటు అలాంటి రుసుము తీసికొనడానికి ఎవరూ లేక తాళం వేసినారు అధ్యక్షా. అటువంటి పరిస్థితులలో జిల్లా కలెక్టర్ గారు సభ్యుల నివేదన మీద ఎన్నికలు జరగకుండా స్టే ఇచ్చినారు. ఆ స్టేను కూడా స్థానిక మంత్రి గారి వత్తిడి వల్ల తొలగించి, 14.2.2003లో ఎన్నికలు జరిపినట్లు వ్రాసుకున్నారు.ఈ దురాగతానికి కారణమయినటువంటి స్థానిక మంత్రిగారు, తదితర వ్యక్తుల చర్యను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కంచే చేను మేసినట్లుగా, న్యాయం చెయ్యవలసిన ప్రభుత్వమే ఇటువంటి చర్యలు చేపడితే, ఆ సభ్యులు ఎవరికి చెప్పుకోవాలి? వారి ప్రజాప్రతినిధిగా నేను ఈ సభ ద్వారా మీ దృష్టికి తెస్తున్నాను. అందుకని మీరు చర్య తీసికొని, ఆ ఎన్నికను రద్దు పరచి, ఎ.డి.హెచ్ దగ్గర 25.1.03న డబ్బు చెల్లించిన సభ్యులను ఈ సొసై టీలో సభ్యులుగా చేర్చి, ఎన్నికలు జరిపించి, న్యాయం చెయ్యమని మీ ద్వారా కోరుతున్నాను. వారు డబ్బు కట్టిన డి.డిలు, అప్లికేషన్స్ మీకు పంపుతున్నాను.

( సంబంధిత పత్రాలను గౌ. అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకుంటాము.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః కంచే చేను మేసినట్లు తిరిగి ఆ మంత్రిగారికి పంపితే ఏం చర్య తీసుకుంటారు?

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః వారు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాను..సంబంధిత మంత్రిగారికి ఇస్తాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః చేసింది వారే కదా?

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః తక్షణం చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఉ.10.20

## 2003 – 2004 సం.పు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXX (30) – సహకారం
అభ్యర్థన నెం. XXVII (27) – వ్యవసాయ
అభ్యర్థన నెం. XXXVIII(38) – పౌరసరఫరాల నిర్వహణ
అభ్యర్థన నెం. XXVIII (28) – పశుసంవర్థక మరియు మత్స్యాగారములు

SRI CHIKKALA RAMACHANDRA RAO : Sir, I beg to move:

'That the Government be granted a sum not exceeding Rs. 99,47,94,000/- under Demand No.XXX (30) - Co-operation'

SRI VADDE SHOBHANADHREESWARA RAO : Sir, I beg to move:

'That the Government be granted a sum not exceeding Rs. 580,77,47,000' under Demand No. XXVII (27) - Agriculture'

SRI C. MUTHYAM REDDY : Sir, I beg to move:

'That the Government be granted a sum not exceeding Rs.493,10,91,000/- under Demand No. XXXVIII(38) - Civil Supplies Administration'

SRI NIMMALA KRISTAPPA : Sir, I beg to move:

'That the Government be granted a sum not exceeding Rs.185,72,15,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries'

MR. DEPUTY SPEAKER: Demands moved. Cut motions deemed to have been moved.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల పెరుగుదలపై

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని మొత్తం కలచి వేస్తున్న, కబళించి వేస్తున్న, కలవరపరుస్తున్న అతి ప్రధానమైన సమస్య రోడ్ ప్రమాదాలు. దీని వల్ల ఏటేటా ఎన్నోవేల మంది పిల్లలు కాని, మహిళలు కాని, వృద్ధులు కాని వారి ఎంతో విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఎన్నో కుటుంబాలు జీవనోపాధి లేకుండా రోడ్డున పడుతున్నాయి. ఈ రోడ్డు ప్రమాదాలు ఒకసారి చూస్తే 2000 సంవత్సరంలో 8265 మంది చనిపోయారు. 35 వేల మంది గాయపడ్డారు. 2001 లో 8248 మంది చనిపోయారు. 37 వేల మంది గాయపడ్డారు. 2002 లో 9532 మంది చనిపోయారు. 46 వేల మంది గాయపడ్డారు. సరాసరి రోజుకు ముగ్గురు చనిపోతున్నారు. ఈవెన్ పాకిస్తాన్‌తో కాని, చైనాతో కాని యుద్ధం జరిగినప్పుడు కూడా ఇంత మంది గాయపడలేదు. ఇంతమంది చనిపోలేదు. ఇది ఎంత ప్రమాదకరమో ఒక్కసారి ఆలోచించవలసిన సమయం ఆశన్నమైంది. ఒక్కసారి మనం గమనిస్తే నేరాలు ఎంత హీనమైన క్రైమో, మర్డర్ చేసి చంపడం ఎంత క్రైమో అంతకన్నా ఎక్కువ రెట్లు ఈ రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారు. మర్డర్ చేసిన వారికి కఠినమైన శిక్షలు వేస్తున్నారు. మర్డర్ కన్నా ఎక్కువగా యాక్సిడెంట్స్ చేసి చనిపోవడానికి కారకులైన వారికి స్వల్పమైన శిక్షలు వేస్తున్నారు. ఇది ప్రజల మీద నెగటివ్ ఇంపాక్ట్ ఏర్పడుతున్నది. దీనిని తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది.

అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హోమ్ మినిస్టర్ గారి సారథ్యంలో, వారి సహాయ సహకారాలతో రోడ్ సేఫ్టీ అథారిటీని ఏర్పాటు చేశారు. ఈ రోడ్ సేఫ్టీ అథారిటీకి డి.జి గారు చైర్మన్‌గా ఉంటారు. దీనిలో కొన్ని లక్ష్యాలు పెట్టుకుని రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. దీనిలో ముఖ్యంగా రోడ్ ఇంజనీరింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. కర్వ్స్ లేకుండా చూడడం, ఎక్కడైనా చెట్లు అడ్డం వస్తే వాటిని తొలగించడం, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం లాటి అనేకమైన చర్యలు తీసుకున్నారు. అదే విధంగా 100 కి. మీలకు ఒక పెట్రోలింగ్ వెహికల్ ఏర్పాటు చేసి దానిలో వైర్‌లెస్ సెట్ ఏర్పాటు చేసి ఎక్కడైనా ప్రమాదానికి గురైతే హాస్పిటల్‌కు చేర్చడం లాటి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపడుతున్నది. అదే విధంగా అనాథరైజ్డ్ పార్కింగ్ లేకుండా చేయడం, ఎన్‌క్రోచ్‌మెంట్స్ లేకుండా చేయడం జరుగుతోంది. ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్, ట్రాన్స్‌పోర్ట్ లాయిసన్ లో ఉండి ఈ రోడ్ ప్రమాదాలు లేకుండా చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేసి సాధ్యమైనంత వరకు రోడ్డు ప్రమాదాలు లేకుండా చేయాలని ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అదే విధంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. సాధారంగా ఇతర రాష్ట్రాలలో కాని, లేకపోతే హెడ్ క్వార్టర్సులో కాని ముఖ్యమైన పట్టణాలలో టూ వీలర్స్ లో ప్రయాణం చేసే వారు హెల్మెట్స్ వాడుతున్నారు. కారులో ప్రయాణం చేసేవారికి మొదటి వరుసలో కూర్చునే వారు బెల్ట్ సిస్టం ప్రవేశ పెడితే బాగుంటుంది. దీనిని ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా వెస్ట్ బెంగాల్ నుంచి, కర్నాటక నుంచి, ముంబాయి నుంచి దొంగ లైసెన్సులు వస్తున్నాయని చదివాను. లైసెన్సులు రెన్యువల్ సిస్టంలో కొన్ని లోపాలు ఉన్నాయి. వీటి మీద తగిన చర్యలు తీసుకుంటే రోడ్ ప్రమాదాలు తగ్గడానికి ఆస్కారం ఉంటుంది. ఇంకో సూచన. సాధారణంగా డ్రైవింగ్‌లో తర్ఫీదు లేకపోయినా బ్రోకర్స్ డబ్బు కోసం లైసెన్సులు ఇప్పిస్తున్నారు. మనం ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు పెట్టాము. అదే విధంగా ఐటిఐ కాని, పాలిటెక్నిక్ కాలేజీలలో కాని, ప్రైవేట్ కాలేజెస్‌లో కాని రికగ్నిషన్ ఇచ్చి డ్రైవింగ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తే చాలామంది డ్రైవింగ్ నేర్చుకుంటారు. నైపుణ్యం వస్తుంది. సాధ్యమైనంత వరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. మామూలుగా ఎప్పుడూ కూడా ఎక్కువ ప్రమాదాలు తెల్లవారుజామున రెండు నుంచి అయిదు గంటల వరకు జరుగుతున్నాయని చరిత్ర చెబుతున్నది. కనుక ప్రభుత్వం

ఎక్సెప్ట్ బసెస్, ఇంపార్టెంట్ వెహికల్స్ తప్ప కమర్షియల్ వెహికల్స్, లారీలు రెండు నుంచి అయిదు గంటల వరకు ప్రయాణం చేయకుండా బ్యాన్ చేయాలి. మరీ ముఖ్యంగా 3 నుంచి 4 గంటల మధ్య ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. దాని మీద ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. రెండవ విషయం ఏమంటే ఎక్కువ మంది తాగి డ్రైవ్ చేస్తున్నారు. దీనివల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని పత్రికలలో వస్తున్నాయి. ఇది కూడా మనం గమనించి తాగిన వారు డ్రైవ్ చేస్తే కొన్ని శిక్షలు అదనంగా వేసేట్లు చేయాలి. దానిని తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. చాలామంది క్లీనర్స్ డ్రైవ్ చేస్తుంటారు. క్లీనర్స్ డ్రైవింగ్ నేర్చుకోవడానికి చేసే ప్రయత్నంలో అది కూడా వాళ్లు రాత్రుళ్లు చేస్తూ యాక్సిడెంట్స్ చేస్తున్నారు. క్లీనర్స్ లైసెన్సులతో ప్రయాణం చేసేలా జాగ్రత్త వహించాలి. పర్యవేక్షణ సరిగా లేకపోతే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. ఇన్‌స్పెక్ట్ చేయడానికి ఎక్కువ మందిని నియమించాలి. యాక్సిడెంట్స్ చేయకుండా బాగా డ్రైవ్ చేసిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. యాక్సిడెంట్స్ చేసిన వారికి ఇన్‌క్రిమెంట్స్ కట్ చేయాలి. పనిష్‌మెంట్స్ ఇస్తూ కొద్దిగా చర్యలు తీసుకోవడం వల్ల పరిస్థితి మెరుగ్గా ఉంటుందని ఈ సభా ముఖంగా మనవి చేస్తున్నాను. ఈ మధ్య కాలంలో లారీ డ్రైవర్లు పార్కింగ్ లైసెన్సులు లేకుండా, వెనక లైట్లకు రేడియమ్ స్టిక్కర్స్ లేకుండా పోవడం, డబుల్ ఫోర్స్ లైట్లు వేస్తున్నారు. ఇంతకు ముందు లైట్లకు సగం వరకు బ్లాక్ రంగు వేసేవారు. దాని మీద ఎక్కువ స్ట్రెస్ తీసుకోవాలసిన అవసరం ఉంది. రోడ్ జామ్ అయినప్పుడు టర్నింగ్ పాయింట్స్‌లో లెఫ్ట్ రోడ్‌లో వెళితే రైట్ తక్కువగా ఉండాలి. రైట్‌లో టర్న్ అయితే లెఫ్ట్ తక్కువగా ఉండాలి. రోడ్ జామెట్రీ ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వీటి మీద అధిక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

రోజు రోజుకు వెహికల్స్ సంఖ్య పెరుగుతున్నది. ఎక్కడ చూసినా టూ వీలర్ వెహికల్స్ ఎక్కువగా పెరుగుతున్నాయి. ఈ వెహికల్స్ సాధ్యమైనంత వరకు అవసరం ఉంటే తప్ప, రిజిస్ట్రేషన్‌లో చాలా జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉంది. మాక్సి వెహికల్స్ రోడ్డు మీదకు వస్తున్నాయి. దాని వల్ల ఆర్‌టిసి కి నష్టాలు రావడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంది. లోడ్ ఎక్కువ వేస్తున్నారు. అంతే కాకుండా ముగ్గురు, నలుగురు కూడా టూ వీలర్స్‌లో పోవడం జరుగుతున్నది. ఆటోలలో కూడా క్రిక్కిరిసి పోవడం వల్ల జర్కులు ఇచ్చినప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి.
ఉ.10.30

అదే విధంగా ఇసుక లారీలు, కంకర లారీలు ప్రయాణాలు చేసేప్పుడు దాని పైన, అదే విధంగా బస్ టాప్ పైన ఎక్కువ మంది ప్రయాణం చేస్తుంటారు. ఆ విధంగా ప్రయాణం చేయడం వల్ల చెట్ల కొమ్మలు తగలి దాని వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎక్కువ మంది చనిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. దానిని నిషేధించాలి. ట్రాఫిక్ నియంత్రణ చేసి ట్రాఫిక్ జంక్షన్స్ ఎక్కువ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వీటి మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అన్నిటికన్నా మనం ఈ ట్రాఫిక్ మీద కొద్దిగా అవగాహన, చైతన్యం కలుగజేయవలసిన అవసరం ఉంది. స్కూల్స్‌లో, కాలేజెస్‌లో ఇది వరకు దీని పైన మోరల్ సబ్జెక్ట్ ఉండేది. ఇప్పుడు కూడా స్కూల్స్‌లో కాలేజెస్‌లో దీనిపైన ఒక సిలబస్‌గా ఒక పేపరు పెడితే ట్రాఫిక్ నిబంధనలు తెలుస్తాయి. ఏ విధంగా ప్రయాణం చేస్తే బాగుంటుందో తగిన సూచనలు, సలహాలు దానిలో ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా స్కూల్ చిల్డ్రన్‌కి ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా ట్రాఫిక్ లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాంప్‌లెట్స్ ప్రింట్ చేసి అందరికీ ఇవ్వవలసిన అవసరం ఉంది. స్కూల్ జోన్స్‌లో స్పీడ్ బ్రేకర్స్ ఎత్తుగా వేస్తున్నందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. తగినంత ఎత్తులోనే వేస్తే స్కూల్ జోన్స్‌లో ప్రమాదాలను నివారించవచ్చు. ప్రభుత్వ సహాయంతో దక్షిణ కొరియా, మలేషియా దేశాలకు పోయి చూసి వచ్చాము. అక్కడ స్పీడ్ కంట్రోల్ రాడార్ గన్స్ ఉన్నాయి. అదే విధంగా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆలోచించింది. దానిని కూడా ఇంప్లిమెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా మైత్రి, ఇతర స్వచ్ఛంద సంస్థలను వాడుకుని వారి సహకారం తీసుకుంటే తప్పకుండా ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుంది. ఈ రోడ్ ప్రమాదంలో కొన్ని వేల మంది చనిపోతున్నారు. కాబట్టి దీని మీద

ప్రభుత్వం మంచి చర్యలు తీసుకుంటున్నది. హోమ్ మినిస్టర్ గారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్స్‌లో రోడ్ సేఫ్టీ అథారిటీని ఏర్పాటు చేశారు. ఇచ్చిన సూచనలను తు.చ తప్పకుండా పాటిస్తే ఈ రోడ్ ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. ఎంతోమంది విలువైన ప్రాణాలను మనం సేవ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది అని మీ ద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈ రోజు మన దేశంలో అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ఒక్కటే కీలకమైన సమస్య. మనకు ఆందోళన కలుగజేస్తున్న విషయం ఈ పెరిగిపోతున్న రోడ్ యాక్సిడెంట్స్. ఈ రోడ్డు ప్రమాదాలలో చాలా విలువైన ప్రాణాలను మనం కోల్పోతున్నాము. ఒకసారి ఎనలైజ్ చేస్తే కూడా చాలా మంది యువకులు ఎవరైతే కుటుంబాలను పోషించే వ్యక్తులు ఈ ప్రమాదాలలో చనిపోతున్నారు. నిన్న కూడా చూశాము. మన శాసన సభలో ఉండే కొడంగల్ మాజీ శాసన సభ్యుడు రోడ్ ప్రమాదంలో మరణించారు. ఆ విధంగా ఈ రోడ్డు ప్రమాదాలు ఇంకా పెరుగుతున్నాయి. దీనికి చాలా కారణాలు ఉన్నాయి.

ముఖ్యంగా ఈ మధ్య కాలంలో రోడ్లు చాలా ఇంప్రూవ్ చేశాము. చాలా చక్కగా హైవేస్ ఇంప్రూవ్ అవుతున్నాయి. అయితే దానికి తగ్గట్లుగా రోడ్ యాక్సిడెంట్స్‌ను దృష్టిలో పెట్టుకుని మార్పులు, చేర్పులు చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. ఒకసారి మనం చూస్తే రాష్ట్రంలో 4104 కి. మీటర్లు నేషనల్ హైవే లెంగ్త్ ఉంది. అదే విధంగా స్టేట్ హైవేస్ కూడా 952 కి. మీటర్లు, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్ 34618 కి. మీటర్లు ఈ విధంగా పెద్ద రోడ్ లెంగ్త్ మన రాష్ట్రానికి ఉంది. అదే విధంగా వెహికల్స్ కూడా ఈ మధ్య కాలంలో చాలా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఎకనమిక్ యాక్టివిటీ బాగా పెరిగింది. చాలా కొనుగోలు శక్తి పెరిగింది. దీనితో విపరీతమైన వెహికల్స్ సంఖ్య పెరిగి ఈ నాడు రాష్ట్రంలో 2001-2002 సంవత్సరం వచ్చేసరికి 4.50 లక్షల హెవీ వెహికల్స్, ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ వచ్చాయి. ఆ విధంగా మొత్తం 44.50 లక్షల వెహికల్స్ ఈ రోజు రాష్ట్రంలో ఉన్నాయి. దీనిని అర్థం చేసుకుంటే జస్ట్ 5 సంవత్సరాల క్రితానికి ఇప్పటికీ మనకు చాలా డిఫరెన్స్ ఉంది. 5 సంవత్సరాల క్రితం 2,66,058 ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ ఉంటే 27 లక్షలు నాన్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ ఉన్నాయి. విధిన్ ఫైవ్ ఇయర్స్‌లో ఈ ఫిగర్ 44 లక్షలకు పెరిగి పోయింది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా రోడ్ యాక్సిడెంట్స్ కూడా గత మూడు సంవత్సరాల నుంచి ఒకసారి చూస్తే 2000 లో 27235 యాక్సిడెంట్స్ జరిగాయి. దానిలో 8265 మంది ప్రాణాలు కోల్పోయారు. 35981 మంది బాగా ప్రమాదాలకు గురయ్యి సీరియస్ ఇంజూరీస్ అయ్యాయి. 2001 సంవత్సరం వచ్చేసరికి 28902 యాక్సిడెంట్స్ అయితే దానిలో 8248 మంది చనిపోయారు. 37391 మందికి గాయాలు అయ్యాయి. 2002 సంవత్సరం వచ్చేసరికి 23142 యాక్సిడెంట్స్ అయితే 9532 మంది చనిపోయారు. 6816 మందికి సీరియస్ ఇంజూరీస్ అయ్యాయి. ఈ విధంగా ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరిగితే దీనిని బాగా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది అని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. దీనిపైనప్రభుత్వం కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని వీటిని ఏ విధంగా తగ్గించాలి, ఏమి చేస్తే బాగుంటుంది అన్న దాని పైన సీనియర్ ఆఫీసర్ లెవల్లో చాలాసార్లు సమావేశాలు ఏర్పాటు చేశాము. వివిధ డిపార్టుమెంటుల కో ఆర్డినేషన్‌లో ఆ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్ యాక్సిడెంట్స్ అనగానే అది ఏదో పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించినదో లేకపోతే ఒక డిపార్టుమెంటుకు సంబంధించిన సమస్యో కాదు. పోలీసు డిపార్టుమెంట్ రెగ్యులేట్ చేయాలి. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ఉంది. అదే విధంగా రెవిన్యూ వారు ఎన్‌క్రోచ్‌మెంట్స్ తొలగించవలసిన అవసరం ఉంది. మెడికల్ డిపార్టుమెంట్ వారు మెడికల్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా అనేక డిపార్టుమెంట్స్ ఉన్నాయి కనుక ఈ డిపార్ట్‌మెంట్‌లను అన్ని కో ఆర్డినేషన్‌తో పని చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కరించ జాలము. అన్ని డిపార్టుమెంటులను కో ఆర్డినేట్ చేసుకోవాలని చెప్పి ఒక అథారిటీని క్రియేట్ చేశాము. ఆ విధంగా రోడ్ సేఫ్టీ అథారిటీని ఏర్పాటు చేసి పోలీసు సీనియర్ ఆఫీసర్ డి.జి గారిని అథారిటీకి అధ్యక్షులుగా పెట్టుకుని వీటి మీద కో ఆర్డినేటర్‌గా వారిని పెట్టడం జరిగింది. ముఖ్యంగా వాటి ఆబ్జెక్ట్ ఒకసారి చూస్తే మొత్తం హైవేస్ పైన, అదే విధంగా రోడ్స్ పైన సేఫ్టీగా ఉండేట్లు చూడడం ట్రాఫిక్ ఇంజనీరింగ్‌తో ఇంప్రూవ్ చేసేట్లు ట్రోమా కేర్ సెంటర్లకు అంబులెన్స్‌లు ఏర్పాటు చేసేట్లు

చేస్తారు. అదే విధంగా ట్రాఫిక్ రెగ్యులేట్ చేసేట్లు, హైవేస్ మీద ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్స్ తొలగించేట్లు, హైవే పోలీస్‌ను ఇంట్రడ్యూస్ చేసేట్లు, అదే విధంగా కమ్యూనికేషన్ సిస్టం బాగు పడేట్లు ఇన్వాల్వ్ చేసేట్లు, అదే విధంగా హాస్పిటల్స్‌కు వాటికి కో ఆర్డినేషన్‌తో పని చేసేట్లు ఇవన్ని కూడా డిజి గారు కోఆర్డినేట్ చేసేట్లుగా వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని తమరి ద్వారా గౌరవ శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒకసారి మనం ఆలోచన చేస్తే వీటిని అన్నిటినీ కూడా ఆల్ ఎస్‌పిలను, సీనియర్‌మోస్ట్ ఆఫీసర్లను పిలిపించి దీనిపైన సుదీర్ఘమైన చర్చ చేశాము. పెరిగిపోతున్న మరణాల సంఖ్య ఆందోళన కలుగజేస్తున్నది. రాష్ట్రంలో మొత్తం నేరాలలో, వివిధ సంఘటనలలో చనిపోయిన వారి సంఖ్య చూస్తే 2500 మంది ఉన్నారు. అదే రోడ్ యాక్సిడెంట్స్‌లో చూస్తే 9500 మంది చనిపోయిన వారు ఉన్నారు. అదే విధంగా 39 నుంచి 40 వేల వరకు చాలా మంది వికలాంగులుగా అవుతున్నారు. ఇది ఆందోళన కలుగజేసే విషయం కనుక ఖచ్చితంగాఇనీషియేట్ తీసుకుని ఎస్.పి లకు అందరికీ క్లియర్ కట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. దాని ప్రకారం ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయమని చెప్పాము. దాని ప్రకారం మొత్తం యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేశారు. అదే విధంగా మొత్తం యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను అన్నిటినీ కూడా ఐడెంటిఫై చేశారు. ఎక్కడెక్కడ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయో, అక్కడ ఆ విధంగా యాక్సిడెంట్స్ జరగడానికి కారణాలు ఏమిటో ఎనలైజ్ చేశారు. దానితోబాటు ఏ టైమ్‌లో జరుగుతున్నాయో, ఏ టైప్ ఆఫ్ వెహికలక్స్ ఇన్వాల్వ్ అవుతున్నాయో వాటిని డిస్ట్రిక్ట్ వారీగా టోటల్‌గా ఎనలైజ్ చేయించి మొత్తం లెంగ్త్ అదీ కూడా సర్వే చేసి జరిగినటువంటి యాక్సిడెంట్స్ బ్యాక్ గ్రౌండ్ అదే తీసుకుని అన్ని జిల్లాల్లో వీటి అన్నిటి కారణాలను కూడా ఎనలైజ్ చేయడం జరిగింది.

ఉ.10.40

దానికి తగినట్లుగా యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేశాము. దాని ప్రకారం రోడ్లు, హైవేస్ అన్నిటిపైన ఒక పెట్రోలింగ్ వ్యవస్థను పెట్టకపోయినట్లయితే, ఈ వ్యవస్థను కంట్రోల్ చేయడం సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో మేము హైవే పెట్రోలింగ్ ను మార్చి నెలలో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. ఒక 60,000 వెహికల్స్‌ను హైవే పెట్రోలింగ్ కోసమని చెప్పి ఇంట్రడ్యూస్ చేయబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాము. ఈ హైవే పెట్రోలింగ్‌లో చాలా చక్కగా కొత్త వెహికల్స్ కొంటున్నాము. పారా మెడికల్ సిబ్బందిని కూడా దానిలో పెడతాము. పోలీసువాళ్లు కూడా వుంటారు. అందరికీ కొంత ట్రైనింగ్ యివ్వడం జరుగుతుంది. ఏదైనా ఒక యాక్సిడెంట్ జరిగి, దానిని ఎనలైజ్ చేస్తే, యాక్సిడెంట్ జరిగినఒక గంటలోపల వారిని హాస్పిటల్‌కు తీసుకుపోగలుగుతాము. దీని వల్ల 30 నుండి 40 శాతం వరకు మరణాల సంఖ్య తగ్గించడానికి అవకాశం వుంటుంది. టైమ్‌లోపల మెడికల్ ఎయిడ్ లేకుండా చాలామంది చనిపోతున్నారని రిపోర్ట్స్‌లో వస్తుంది. వారు సకాలంలో హాస్పటల్‌కు వెళ్లడం, రెగ్యులర్‌గా వెహికల్స్‌ను చెక్ చేయించడం, స్పీడ్ బ్రేకర్స్‌ను చెక్ చేయించడం , ఎవరైనా మత్తు పానీయాలు తాగి వెహికల్స్‌ను నడిపిస్తుంటే వారందరినీ చెక్ చేయించడం మొదలైనటువంటివి గల హైవేస్ పెట్రోలింగ్ వ్యవస్థను ఈ మంత్ ఎండింగ్ లోపల రాష్ట్రమంతటా మేజర్ రోడ్స్ అన్నింటిపైనా ప్రవేశపెట్టడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాము. వీటితోబాటు ఆల్‌రెడీ ఎక్కడైనా కొన్ని జిల్లాలలో ఎస్.పీస్‌కు కొంత అందుబాటులో వున్నటువంటి వెహికల్స్, మాన్‌పవర్‌తో ఆల్‌రెడీ స్టార్ట్ చేశారు. అక్కడ కొన్ని మంచి ఫలితాలు వస్తున్నాయి. కనుక ఇది కాంప్రెహెన్సివ్‌గా వుండేటట్లుగా ఇంటర్ స్టేట్ అంతా ప్రవేశపెట్టడం మూలంగా మంచి ఫలితాలు వుంటాయని ఆశిస్తున్నాను. అదే విధంగా మెడికల్ డిపార్ట్‌మెంట్ వాళ్లతో కోఆర్డినేట్ చేస్తున్నాము. ఎక్కడెక్కడయితే హాస్పిటల్స్ వున్నాయో హైవేస్ పైన వాటితో కోఆర్డినేషన్ చేస్తున్నామని చెబుతున్నాము. వాటితోబాటుగా కమ్యూనికేషన్ సిస్టమ్‌లో హైవేస్ అన్నిటకీ ఒక నెంబరు ఇవ్వదలుచుకున్నాము. ఏదైనా ఒక యాక్సిడెంట్ జరిగినట్లయితే, ఎక్కడ ఎవరికి ఫోన్ చేయాలి, ఎవరిని కాంటాక్ట్ చేయాలనేది కూడా హైవేస్‌లో ఒక బోర్డు పెట్టివ్వాలని అనుకుంటున్నాము. అదే విధంగా చీఫ్ ఇంజనీరు గారికీ, సబ్‌వేస్ అథారిటీ వారందరికీ చెప్పాము. టోటల్‌గా ఎక్కడెక్కడయితే రోడ్లు డిఫెక్ట్స్ వున్నాయో, వాటిని ఏ విధంగా రెక్టిఫై చేయాలో, వాటిని ఐడెంటిఫై చేసి వాళ్లకు పంపడం జరుగుతుంది. అదే విధంగా వారు కూడా స్పీడ్ బ్రేకర్స్ ఎక్కడ వెయ్యాలో, సైన్ బోర్డ్స్ ఎక్కడెక్కడ పెట్టాలో పెద్దయెత్తున తీసుకోబోతున్నారు. దానికి కావలసిన డబ్బును కూడా రిలీజ్ చేస్తున్నాము. ఈ విధమైనటువంటి చర్యల మూలంగా యాక్సిడెంట్స్ బాగా తగ్గిపోతాయని చెప్పి మేము అనుకుంటున్నాము. దానికి పబ్లిక్ కూడా

కోఆపరేట్ చేయాలి. ఇంకా కొన్ని డ్రాస్టిక్ స్టెప్స్ తీసుకోవాలి. ఎందుకంటే మనం డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా సరిగా చేయడం లేదు. కనుక లైసెన్స్‌లు యిచ్చేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వున్నది. అదేవిధంగా యాక్సిడెంట్స్ ఫ్రీక్వెంట్‌గా చేస్తూ వుంటే అందులో ఇన్‌వాల్వ్ అయిన వ్యక్తులకు, డ్రైవర్స్‌కు ఏ విధంగా లైసెన్స్‌లు కాన్సిల్ చెయ్యాలి, పనిష్‌మెంట్స్ ఏవిధంగా వుండాలనేటటువంటి వన్నీ కూడా ఎనలైజ్ చేస్తున్నాము. దానిలో ఏమైనా చట్టంలో సవరణలు తీసుకురావాలంటే, తీసుకురావడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విధమైన చర్యల వలన తప్పనిసరిగా యాక్సిడెంట్స్ తగ్గుతాయని మేము భావిస్తున్నాము. వీటితోబాటు ఆటోలను కూడా నేషనల్ హైవేస్ పైన బ్యాన్ చేస్తే చాలా మంది నిరుద్యోగులైనటువంటి ఆటో డ్రైవర్స్ ఇబ్బందులు పడుతున్నారని చాలా మంది గౌరవసభ్యులు రిప్రెజెంటేషన్ చేశారు. కనుక వాటిని 10 కిలోమీటర్ల వరకు అలౌ చేయమని చెప్పడం జరిగిందని మీద్వారా తెలియజేసుకుంటున్నాము. అయితే వాటిని కూడా ఎనలైజ్ చెయ్యాలి, ఎవరిని కూడా ఇబ్బంది పెట్టాలనేది మన ఉద్దేశ్యం కాదు. కాకపోతే యాక్సిడెంట్స్ చాలా పెరిగిపోతున్నాయి కనుక వాటిని తగ్గించాలనేటటువంటి ఉద్దేశ్యముతోనే కొన్ని చర్యలు తప్పడం లేదని మీకు తెలియజేసుకుంటున్నాము. హైదరాబాద్ నగరం అయితే మాకు చాలా ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికి 13 లక్షల 50 వేల వెహికల్స్ హైదరాబాద్ సిటీలో వచ్చినవి, అంటే లాస్ట్ 10 సంవత్సరాలలోనే ఇవి మూడు రెట్లు పెరిగిపోయినవి. నాలుగు లక్షలు వుండేటటువంటి వెహికల్స్ ఈ రోజు 13 లక్షల 50 వేలు వచ్చినవి. రోడ్డు అదే విధంగా వుంది. ఇంతకు ముందు రోడ్డు ఎంత లెంగ్త్ వుందో ఇప్పుడూ అంతే వుంది. ఈ మధ్య కాలంలో రోడ్డు వైడెనింగ్ చేశాము తప్ప, వెహికల్స్ విపరీతంగా పెరిగిపోవడంతో , ప్రతి సంవత్సరము ఒక లక్ష వెహికల్స్ అదనంగా యాడ్ అవుతున్నవి. హైదరాబాద్ సిటీలోపల వాటిని కూడా రెగ్యులేట్ చేయడానికి ఏమి చేస్తే బాగుంటుందో కూడా ఆలోచిస్తామని చెప్పి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాము. మీ అందరి సహకారంతో, ఇంకా మీరంతా సూచనలు యివ్వండి. ఇది చాలా ప్రధానమైన, కీలకమైనటువంటి సమస్య కనుక దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఇంకా మేము ముందుకు వెళ్లడానికి ఏమి చేస్తే బాగుంటుందో మీరందరూ సలహాలు యివ్వవలసిందిగా గౌరవసభ్యులను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. రేవతిపతి(టెక్కలి)ః అధ్యక్షా, ఈ రోజు భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో the single largest nature of deaths చూసుకుంటే ట్యూమర్స్ మూలంగా గాని లేదా ఎయిడ్స్ మూలంగా గాని ఏ దేశ వ్యాధులతో కంపేర్ చేసుకున్నా లేదా ఇదివరకు జరిగినటువంటి ఏ ఒక్క యుద్ధంలో కూడా చనిపోనంతమంది ఈ రోజు రోడ్డు యాక్సిడెంట్స్ మూలంగా చనిపోవడం జరుగుతుంది. ఒక్క ఏడాదిలో సుమారు 9 వేల మంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి వుంది. ఈ రోజు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యల మూలంగా పోలియో వ్యాధి సంపూర్ణంగా నివారించగలిగాము. కాని రోడ్డు యాక్సిడెంట్స్ మూలంగా జరిగేటటువంటి అంగవైకల్యాన్ని ఎవరూ కూడా నివారించలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యల మూలంగా ప్రపోర్షనేట్ డెత్ రేట్స్‌గాని, యాక్సిడెంట్స్‌గాని తగ్గుతున్నప్పటికీ యింకా ప్రత్యేకమైనటువంటి దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా వుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హోమ్ మినిష్టరుగారు చాలా విషయాలు చెప్పారు. అయితే మీద్వారా వారిని నేను కొన్ని క్లారిఫికేషన్స్ అడగదలిచాను. ఈ రోజు రాష్ట్రం లో వున్న 12 నేషనల్ హైవేస్‌లో 4,104 కిలోమీటర్ల పొడవుతో హైరిస్క్ యాక్సిడెంట్స్ జోన్స్‌ని ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ జోన్స్‌లో అన్నిచర్యలు ఒకేసారి తీసుకోవడం అనేది ఏ ప్రభుత్వానికి కూడా సాధ్యం అయ్యేటటువంటి పని కాదు కాబట్టి ఎటలీస్ట్ ఈ జోన్స్‌లో మనం శాటిలైట్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఏమైనా ఎస్టాబ్లిష్ చేయవలసి ఉంటుంది. ఈ రోజు ఈ రాష్ట్రం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో అందరికీ ఆదర్శంగా వుంది కాబట్టి ఈ సాటిలైట్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఎస్టాబ్లిష్ చేయగలుగుతామనే విషయాన్ని ఒకసారి పరిశీలన చేయమని చెప్పి మంత్రివర్యులను నేను కోరుతున్నాను. అదే విధంగా మనం టాస్క్‌ఫోర్స్ కమిటీలను వేసుకున్నాము. ఫ్లయింగ్ స్క్వాడ్స్ కనుక పెట్టుకుంటే ఈ ఫ్లయింగ్ స్క్వాడ్స్ మూలంగా యాక్సిడెంట్స్ అయితే highest accidental deaths due to irregular driving లేదనుకుంటే lack of expertiseness in driving లేదా ఎక్కువ టైం డ్రైవింగ్ చేయడం, ఇవన్నీ ప్రధానమైన కారణాలుగా వున్నాయి కాబట్టి ఈ స్క్వాడ్స్ కంటిన్యుయస్‌గా మానిటరింగ్ చేస్తూ వుంటే

డెత్ రేట్స్‌ను చాలావరకు ప్రివెంట్ చేయడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఈ స్క్వాడ్స్ ని ఇంటెన్సిఫై చేయవలసిన అవసరం వుంది. ఈ రోజు ప్రధానమైనటువంటిది ఇష్యూయింగ్ ఆఫ్ లైసెన్స్. లైసెన్స్ ఇష్యూ చేసేటప్పుడు కనీసం వారు సరైన శిక్షణ పొందారా, లేదా అనే విషయాన్ని మోటార్స్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ లెవెల్‌లో గాని, ఆర్.టి.ఓ లెవెల్‌లోగాని చాలా స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంటేషన్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది, దానిపైన దృష్టి పెట్టమని చెప్పి గౌరవ మంత్రివర్యులుగారిని కోరుతున్నాను.

ఉ.10.50

కాబట్టి దాన్ని ప్లాటినం పీరియడ్ అంటారు. అందువల్ల పోలీస్ డిపార్ట్‌మెంట్, మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు కోఆర్డినేట్ చేసుకుంటే, యాక్సిడెంట్ అయిన అరగంట లోపలే సంఘటనా స్థలానికి చేరుకొని , నియరెస్ట్ హాస్పిటల్‌లో వేసినట్లయితే 50 శాతం వరకు యాక్సిడెంట్‌కు గురియైన వ్యక్తిని సేవ్ చేయడానికి అవకాశం వుంటుంది. యాక్సిడెంట్ అయిన మొదటి గంట గోల్డెన్ పీరియడ్ అంటారు. గంటలోపల యాక్సిడెంట్‌కు గురియైన వ్యక్తిని హాస్పిటల్‌కు షిఫ్ట్ చేయగలుగుతే 50 శాతం వరకు డెత్స్‌కు ప్రివెంట్ చేయవచ్చు . అంబులెన్స్‌ను ఎవైలబుల్‌గా వుంచుకుంటూ పోలీస్ డిపార్ట్‌మెంట్ మరియు మెడికల్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్‌తో వున్నట్లయితే డెత్ రేట్‌ను చాలా వరకు ప్రివెంట్ చేసే అవకాశం వుంటుందని మీ ద్వారా గౌరవమంత్రిగారికి తెలియజేస్తున్నాను. మనం గమనించినట్లయితే చాలావరకు డేంజర్ లైట్స్ అనేవి వుండడం లేదు. ఒక వెహికిల్ బ్రేక్‌డౌన్ అయినట్లయితే , కనీసం అక్కడ ఒక వెహికిల్ వున్నట్లుగా ఐడెంటిఫై చేయడానికి కూడా అవకాశం లేని పరిస్థితులలో రోడ్డుమీద బ్రేక్‌డౌన్ అయిన వెహికిల్స్‌ను పెడుతున్నారు. అక్కడ డేంజర్ లైట్స్ వుండడం లేదు. ఈ విషయం పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అవసరం వుంది. అదేవిధంగా రోడ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ . This is one of the most important things to be taken into consideration.రోడ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించవలసిన అవసరం వుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా యాక్సిడెంట్ జరిగిన తరువాత , పేషెంట్ యిమీడియేట్‌గా రికవర్ కావడం కోసం ఫ్లూయిడ్ ట్రాన్స్‌ఫ్యూజన్, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ చాలావరకు అవసరం . అందువల్ల నేషనల్ హైవే హాస్పిటల్స్‌లో , ముఖ్యంగా ఏరియా కమ్యూనిటీ హాస్పిటల్స్‌లో బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ అండ్ ఫ్లూయిడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ హాస్పిటల్స్‌లో ఆర్థోపెడిక్ అండ్ న్యూరో సర్జన్స్‌ను కూడా ఎపాయింట్ చేయగలుగుతే , మనం మేక్సిమం డెత్స్‌ను ప్రివెంట్ చేయగలుగుతాము. యాక్సిడెంట్ కేసెస్‌లో 50 శాతం వరకు హెడ్ యింజరీ కేసెస్ వుంటున్నాయి. ఈ రకమైన డెత్స్ సంభవించకుండా ప్రివెంట్ చేయడం కోసం సఫిషియంట్ కేర్ తీసుకోవడం కోసం న్యూరోసర్జన్స్‌ను ఏరియా హాస్పిటల్స్‌లో ఎపాయింట్ చేయగలుగుతే , కొంతవరకు మనం డెత్స్‌ను ప్రివెంట్ చేయగలుగుతామని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): అధ్యక్షా, ఈ యాక్సిడెంట్స్ అనేవి అధికారపక్షమో, ప్రతిపక్షమో చేయిస్తే జరిగేవి కాదు. మంత్రివర్యులు చెప్పిన ప్రకారం గత నాలుగైదు సంవత్సరాల్లో లిబరలైజేషన్ క్రింద ఫైనాన్స్ కంపెనీల వారు లోన్స్ యిస్తున్నారు. ఫైనాన్స్ కంపెనీల వారు తక్కువ వడ్డీకి లోన్స్ యిస్తున్నారు. ప్రజలలో కూడా అవేర్‌నెస్ పెరిగింది. ఒక ట్యాక్సీని హైర్ చేసుకుంటే ఎంత కట్టాలో, యిన్‌స్టాల్‌మెంట్ కూడా అంతే కట్టవలసి వుంటుంది కాబట్టి , ఆ రకంగా కొనడం వల్ల కూడా వెహికిల్స్ నాలుగు రెట్లు పెరిగినాయి. రాబోయే ఒకటి, రెండు సంవత్సరాల్లో 10 రెట్లవరకు పెరిగే అవకాశం వుంది. రోడ్ యాక్సిడెంట్స్ అనేవి రెండు రకాలు. ఒకటి – మెకానికల్ ఫెయిల్యూర్. రెండు – ర్యాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్. ర్యాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌ను తగ్గించడానికి ఎక్కువగా ప్రయత్నం చేయాలి. అందుకోసం ఏవిధంగా చర్యలుతీసుకుంటారు? వైకేరియస్ లయబిలిటీ అనేది వుంటుంది. వైకేరియస్ లయబిలిటీ అనేది సివిల్ కేసెస్‌లో వుంది. క్రిమినల్ కేసెస్‌లో లేదు. The owner is not responsible but only the driver is responsible.వాడి మీద రు. 1000 లేదా రు. 2000 పెనాల్టీ వేస్తున్నారు.పనిష్ చేస్తున్నారు. ర్యాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌కు సంబంధించి ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఓల్డ్ అండ్ కండెమ్డ్ వెహికిల్స్

రోడ్ మీద తిరుగుతున్నాయి. 30, 40 సంవత్సరాల పాత వెహికిల్స్‌కు కూడా నంబర్ ప్లేట్ వుంటే చాలనే వుద్దేశంతో, యండివిఐలు, ఆర్‌టివోలు సర్టిఫికేట్స్ యిస్తూ వున్నప్పటికీ, అవి రన్నింగ్ కండిషన్ లోలేక యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయి. ఆ విషయంలో ఆలోచించవలసిన అవసరం వుంది. There are two kinds of transport facility viz., one is public transport and the other is private transport. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌లో డ్రైవర్స్ రిక్రూట్‌మెంట్ విషయం చూసినప్పుడు కొన్ని అవకతవకలు వున్నాయి. ఆర్‌టిసిలో 10 సంవత్సరాల క్రితం మహారాష్ట్రలో రు. 1000 యిస్తే లైసెన్స్ యిచ్చేవారు. ఆటో నడిపే వారు, రిక్షా తొక్కేవారు కూడా , స్టీరింగ్ , డ్రైవింగ్ అంటే ఏమిటో తెలియకుండానే లైసెన్స్ పొంది ఉద్యోగంలో చేరేవారు. ఈ రకంగా ఆర్‌టిసిలో చాలా మంది ఉద్యోగాలు సంపాదించడం జరిగింది. అప్పుడున్న ప్రభుత్వం ఈ విషయం గమనించి మహారాష్ట్ర లైసెన్స్ వున్న వారిని, వారికి 10, 15 సంవత్సరాల అనుభవం వున్నప్పటికీ సర్వీస్‌నుండి తొలగించడం జరిగింది. అది మంచి పద్ధతి. అదే విధంగా లైసెన్స్ రెన్యూవల్ చేసే విషయంలో కూడా సంబంధిత వ్యక్తి పోడు. ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు ముందు బ్రోకిర్ సిస్టమ్ వుంది. ఈ మధ్య లైసెన్స్ బ్రోకర్స్ విధానం పెట్టినట్లున్నారు. విఐపిలు, వారి పిల్లలు వ్యక్తిగతంగా పోకుండానే రెన్యూవల్ చేయించుకుంటారు. Without undergoing any test they are getting licence. ఆ విధానాన్ని దయచేసి మీరు స్ట్రింజెంట్ చేయవలసిన అవసరం వుంది. లైసెన్స్ రెన్యూవల్ చేసిన వారు, ఏదయినా జరిగితే సంబంధిత వ్యక్తికే నష్టం కదా అనుకోవచ్చు. You are giving licence to a murderer to kill people. The life is very precious. నిలువెత్తు ధనం యిచ్చినా, పోయిన ప్రాణం తిరిగి రాదు. వీడియో కాన్ఫరెన్సుల ద్వారా, టెలీ కాన్ఫరెన్సుల ద్వారా, యితరత్రా కంప్యూటరైజ్డ్ సిస్టంలో లైసెన్సులు యిస్తామని అంటారు. దీన్ని బాగా స్ట్రింజెంట్ చేయాలి. ఎక్కువ యాక్సిడెంట్స్ ఓనర్ డ్రైవెన్ వెహికిల్స్ వల్ల వస్తున్నాయి. ఆ ఓనర్ నేను కావచ్చు, మరొకరు కావచ్చు . Any owner or anybody has no control. He thinks that he is the master of the road. ఓనర్ డ్రైవర్స్ డ్రైవ్ చేస్తూనే సెల్ ఫోన్స్‌లో మాట్లాడుతూ వుంటారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ మాట్లాడకూడదనే నిషేధం వున్నప్పటికీ, అది యింప్లిమెంట్ కావడం లేదు. ఈ రకంగా కూడా యాక్సిడెంట్స్ రేట్ ఎక్కువవుతోంది. అన్నిటికంటే ఎయిర్ జర్నీ సేఫెస్ట్ జర్నీగా వుంది. ఎయిర్ ట్రావెల్‌లో పర్సెంటేజ్ ఆఫ్ యాక్సిడెంట్స్ మినిమైజ్డ్‌గా వుంటున్నాయి. రోడ్ అండ్ ట్రెయిన్ యాక్సిడెంట్స్ ఎక్కువగా వున్నాయి. మోటర్ వెహికిల్ యిన్‌స్పెక్టర్స్, ఆర్‌టివోస్, వీరు చెకింగ్ అథారిటీ కలిగి వున్నారు. వారు రోడ్డు మీద నిలబడేది కేవలం మామూళ్ల వసూలుకే తప్ప , వెహికిల్స్ చెక్ చేసి కేసులను బుక్ చేయడం లేదు. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. గత 50 సంవత్సరాలుగా మోటర్ వెహికిల్ యిన్‌స్పెక్టర్స్‌కు, ఆర్‌టివోలకు గవర్నమెంట్ వెహికిల్స్ లేవు. Every Motor Vehicle Inspector and every Regional Transport Officer is travelling in a car or more than that of a luxury vehicle. అవి బినామీ పేర్లతో, భార్య పేరుతోనో, బిడ్డల పేరుతోనో, బావమరదుల పేర్లతోనో వుంటున్నాయి. అధ్యక్షా, ఈ విషయం అందరికీ తెలుసు. మోటర్ వెహికిల్ యిన్‌స్పెక్టర్, ఆర్‌టివో ఖరీదైన కార్లను, బస్సులను, వెహికిల్స్‌ను ఆపి చెక్ చేయవలసిన అవసరం వున్నందునఅతనికి కొన్ని మినమం ఫెసిలిటీస్ యివ్వవలసి వుంది. ఎక్కువ యాక్సిడెంట్స్ హైవేస్ మీద అవుతున్నాయి. హైవేస్ మీద రోడ్ డివైడర్స్ కొన్ని చోట్ల వున్నాయి. కొన్ని హైవేస్ వైడెన్‌గా వున్నాయి. సేఫ్టీ మెజర్స్ క్రింద రోడ్లను వైడెన్ చేయాలి. సేఫ్టీ మెజర్స్ ఎక్కువగా తీసుకోవలసిన అవసరం వుంది. అదే విధంగా పార్కింగ్ జోన్స్ పెట్టాలి. పార్కింగ్ లైట్స్ పెట్టవలసి వుండగా పెట్టడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : క్లారిఫికేషన్స్ సందర్భంగా అడగండి.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: నేను క్రిటిసైజ్‌చేయడం లేదు. యాక్సిడెంట్స్‌కు రీజన్స్ చెబుతున్నాను. హైవేస్ మీద బార్స్‌కు, వైన్ షాప్స్‌కు లైసెన్సులను ప్రొహిబిట్ చేయండి. అందువల్ల కూడా యాక్సిడెంట్స్ మినిమైజ్ అవుతాయి. రోడ్ డివైడర్స్ పెట్టి, పార్కింగ్ జోన్స్ ఏర్పాటు చేయండి. అంతే కాకుండా హైవేస్ మీద పోలీస్ బందోబస్తు పెడితే కొంతవరకు కంట్రోల్ వుంటుంది. హైవేస్ మీద స్పీడ్‌ను కూడా కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది. ఏ జోన్‌లో ఎంత స్పీడ్ వుండాలనేది నిర్ణయించి, డీవియేట్ అయిన వారిపై స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. అవసరమైతే వీడియోలు పెట్టి స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోండి.

ఇప్పుడున్న చట్టాలు బలంగానే వున్నా, యింప్లిమెంటేషన్‌లో పొరబాట్లు జరుగుతున్నాయి. పోలీస్ వారు కేవలం పోస్ట్‌మార్టంగా వస్తున్నారు. మెడికో లీగల్ కేసు – యంయలొసి – రిజిస్టర్ చేయడం తప్ప ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవడం లేదు. అందువల్ల ప్రివెంటివ్ మెజర్స్ కూడా తీసుకోవలసిన అవసరం వుంది. ఆటోస్ స్లోగా తిరుగుతాయి. అందువల్ల వాటికి సపరేట్ జోన్స్ ఏర్పాటు చేయండి. వారి బ్రతుకుతెరువు మనం తీసివేయలేము. వారు ఫైనాన్స్ కంపెనీల నుండి లోన్స్ తెచ్చుకున్నారు. వారికి ఉద్యోగాలు యివ్వలేము. వాడు ఆటోను హైవే మీద నడపకుండా ఏమి చేయాలి? అమ్ముకోవాలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: 10 నిముషాలు మాట్లాడుతే ఎలా? డిమాండ్స్ సందర్భంగా మాట్లాడండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, మంత్రిగారు అన్ని విషయాలు చెప్పారు. రోడ్ యాక్సిడెంట్స్ మూలంగా చాలామంది చనిపోతున్నారు. మూడు విషయాలను తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారు స్పందించాలి. ఒకటి– దేశంలోని యితర రాష్ట్రాలలో, మన రాష్ట్రంలో కంటే ఎక్కువ వెహికిల్స్ వున్నప్పటికీ తక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్న రాష్ట్రాలు వున్నాయి. దాని విషయంలో మనం అధ్యయనం చేయాలి. ట్రాఫిక్ రూల్స్ కొద్దిగా స్ట్రిక్ట్‌గా పెడితే కొంతవరకు యాక్సిడెంట్స్ తగ్గించే అవకాశం వుంది కనుక దాని గురించి మంత్రిగారు ఆలోచన చేయాలి.
ఉ.11.00

రెండవది , ఈ రోజు డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఒక్కొక్క దగ్గర 5, 10 మంది చనిపోవడానికి కారకులు అవుతున్నారు. అయితే చట్టంలో లొసుగులు ఉండటం వల్ల దర్జాగా తిరిగి వాళ్లు బయటకు వచ్చేసి, తిరిగి వారి వారి కార్యక్రమాలు చేసుకొంటున్నారు. కాబట్టి అటువంటి డ్రైవర్లను కఠినంగా శిక్షించడానికి చట్టంలో తగిన మార్పులు తీసుకొని రావాలని కోరుతున్నాను. మూడవది, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు గాయపడిన వారిని తక్షణమే అందుబాటులో ఉన్నటువంటి హాస్పిటల్స్‌కు తీసుకొని వెళ్లగల్గితే కొంత మంది ప్రాణాలను కాపాడవచ్చు. అయితే ప్రభుత్వమే దీనిపైన పూర్తిగా నిధులు వెచ్చించాలంటే కష్టం కాబట్టి, మీ ద్వారా హోమ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను, నేషనల్ హై వే మీద ప్రతి 25 కి.మీ.లకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కాబట్టి హోమ్ మినిస్టర్‌గారు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చి, ఆయా జిల్లాల్లో ఉండే స్వచ్ఛంద సంస్థల ద్వారా కాని, ఆయా జిల్లాల పార్లమెంట్ సభ్యుల నియోజక వర్గాల నిధుల నుండి అయినా సరే కొంత అమౌంట్‌ను కేటాయించి అంబులెన్స్‌లను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి (మెట్‌పల్లి): అధ్యక్షా, రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని, వాటిని అరికట్టడానికి తీసుకొంటున్న చర్యల గురించి మంత్రిగారు చెప్పారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరగడానికి లారీలు, ఆటోలు కారణం అని అన్నారు. గతంలో కూడ రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. రోడ్ల మీద ట్రాఫిక్ ఎక్కువ అయిన మాట వాస్తవమే. రోడ్లు వెడల్పు అయ్యాయి. దానితోపాటు, దానికి తగిన స్పీడ్ కల్గిన కొత్త కొత్త వాహనాలు కూడ వస్తున్నాయి. అయితే వాటిని కంట్రోల్ చేయగల మెషినరీ వాటికి ఉన్నాయి. అయితే ప్రధానంగా రోడ్డు ప్రమాదాలకు దారి తీసేది లైసెన్స్ ఇచ్చే విధానంలో పొరపాట్లు జరుగుతున్నాయి. రోడ్డు మీద వెళ్లుతున్నప్పుడు పాటించే విధానాలు బాగా లేవు. ఈవేళ ప్రధానంగా ప్రధాన రహదార్ల ప్రక్కనే క్రషింగ్ మెషీన్లు ఉంటున్నాయి. వాటి నుండి వచ్చే డస్ట్ వల్ల ఉదయం పూట ఎదురుగా వచ్చే వాహనాలు కనపబడకుండా ఉండటం వల్ల కూడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా రోడ్ల మీద ఏర్పాటు చేసే స్పీడ్ బ్రేకర్స్ విధానంలో కూడ కొన్ని తప్పులుంటున్నాయి. దగ్గరకు వచ్చే వరకు స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయనే సంగతే తెలియటం లేదు. ఫోర్ వీలర్స్ వంటి వాటిని కంట్రోల్ చేసుకొనే వీలు ఉన్నప్పటికీ, స్కూటర్స్, బైక్స్ మాత్రం కంట్రోల్ కాలేక కింద పడిపోయి యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. వాళ్లు కూడ ఎటువంటి కంప్లయింట్ ఇవ్వకుండా వెళ్లి హాస్పిటల్‌లో జాయిన్ అయి చికిత్స చేయించుకుని వెళ్లిపోతున్నారు.

అందువల్ల ఇటువంటి ప్రమాదాల గురించి అధికారులకు తెలియడం లేదు. లైసెన్సు పొందిన వారిని రోడ్డు మీద ఆపి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అడిగితే చెప్పే పరిస్థితిలో ఉండరు. ఇంతకు ముందే బొమ్మా వెంకన్నగారు అన్నట్లుగా యూనిఫామ్ వేసుకొని అధికారులు తమ టార్గెట్స్ పూర్తి చేసుకోవడానికి వెహికల్స్ చెక్ చేస్తున్నారు తప్ప ప్రమాదాల గురించి అసలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. రాత్రి వేళల్లో ముఖ్యంగా ఇండికేటర్స్ వేయాలి . అవి ఎందుకున్నాయి అధ్యక్షా ? అధికారులు కూడ రాత్రిపూట వి.సి. ఆర్. పెట్టుకొని చూడటమే తప్ప, వెహికల్స్ నడిపే వాళ్లు ప్రాపర్‌గా ఇండికేటర్స్ వేస్తున్నారా లేదా, వేసినట్లుగా లెఫ్ట్, రైట్ కరెక్టుగా టర్న్ తీసుకొంటున్నారా లేదా కూడ చూడరు. అదే విధంగా పెద్ద పెద్ద వెహికల్స్‌ను రోడ్ సైడ్ పార్కింగ్ చేస్తూ ఉంటారు. రోడ్డు మీద ఉండే ధూళి వల్ల ఆ పార్క్ చేయబడిన వెహికల్స్ యొక్క ఇండికేటర్స్ కనపడక కూడ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి భారీ వాహనాల వెనుక వైపు పెద్ద పెద్ద రెఫ్లెక్టర్స్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను. అదే విధంగా ట్రాక్టర్స్, వాటి వెనుక ఉండే ట్రాలీలకు కూడ ఇటువంటి పెద్ద పెద్ద రిఫ్లెక్టర్స్ అమర్చేటట్లు చూడాలి. అదే విధంగా ఆటో డ్రైవర్లుకు కూడ డ్రైవింగ్‌కు సంబంధించి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ సరిగ్గా తెలియవు. అదే విధంగా ప్రమాదాలు ఎక్కువగా రాత్రి వేళల్లోనే పెద్ద ఎత్తున జరుగుతున్నాయనే విషయం గురించి మంత్రిగారు ఆలోచన పెట్టాలి . దానికి ప్రధాన కారణం రహదార్లు మీద పార్కింగ్ వ్యవస్థ సక్రమంగా ఉండకపోవడం . స్పీడ్ బ్రేకర్ల గురించి ఇంతకు ముందే చెప్పడం జరిగింది. వాటికి అందరికీ కనిపించే విధంగా పేయింట్ వేయాలి. స్పీడ్ బ్రేకరుకు ఒక కిలో మీటర్ ముందు నుండే సిమెంట్ రోడ్ ఏర్పాటు చేసినట్లయితే, స్పీడ్ బ్రేకర్ రాబోతుందని ముందుగానే డ్రైవర్లు తెలుసుకొని, వెహికల్స్ యొక్క స్పీడ్ తగ్గించే అవకాశం ఉంటుంది. ఈ విధంగా మంత్రిగారు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. యాక్సిడెంట్లకు కారకులైన డ్రైవర్ల యొక్క లైసెన్సును కనీసం ఆరు నెలలపాటు సస్పెండ్ చేయాలి. తిరిగి యాక్సిడెంట్‌లు జరిపితే, ఆ డ్రైవరును జైలుకు పంపించాలి. ఈ విధంగా కఠిన నిర్ణయాలు తీసుకొనే విధంగా చట్టంలో మార్పులు తీసుకొని రావలసిందిగా సూచిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారికి మీ ద్వారా కొన్ని నిర్దిష్టమైన సూచనలు చేయబోతున్నవి ఏమిటంటే ప్రమాదాలకు ప్రత్యేకమైన కారణం రాత్రిపూట అయితే హెవీ ఓల్టేజ్ లైట్స్ వేసుకొని వస్తూ ఉంటారు. ఎదుటి వాడి కళ్లు కనపడకుండా వేసుకొని వస్తారు. అది కూడ ప్రమాదాలకు కారణం అవుతున్నది. దానిని గురించి కనీసం మీరు ఎప్పుడైనా పరిశీలన చేస్తున్నారా ? అది పోలీసుల డ్యూటీ కాదు, ఎం .వి.ఐ.లది అంటారు. అల్టిమేట్‌గా అందరూ ఒకటిగా ఉండి చూడాలి. కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ. ఏమి చేస్తున్నారో తేల్చండి. ఇంకొక విషయం ఏమిటంటే, న్యారోగా ఉన్న రోడ్లను వెడల్పు చేస్తామని చెపుతున్నారు. కాని అవి ఎక్కడా జరగడం లేదు. కారణం పర్‌మ్యాయేషన్ లేకపోవడం . ఆ పర్‌మ్యాయేషన్ కోసం మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు ? విజయవాడ నేషనల్ హై వే మీద చూస్తే, ఇసుక లారీలు యమదూతల్లాగా, యమ కింకర్లుగా ఎప్పుడు ఎవరి ప్రాణం తీస్తాయో తెలియకుండా ఉంది. కాబట్టి 60 కి.మీ.కి స్పీడ్ లాక్ చేయించండి. అంతకు మించి స్పీడ్ నడిపే డ్రైవర్లును పట్టుకొని లోపల వేయండి. రోజుకి అయిదారు పెద్ద పెద్ద యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయి. మీరు వెంటనే ఆ పని చేయించండి. నిన్ననే నేను గుంటూరు వయా మిర్యాలగూడ వెళ్లే రోడ్డు మీద వెళ్లాను. ఆ రోడ్డు మీద వెళ్లుతుంటే నేను మా డ్రైవర్‌ను ప్రత్యేకంగా చూసుకోవలసిన పరిస్థితి ఉంది. కిలో మీటరు రోడ్డుకు 1 కోటి 25 లక్షల రూ.లుఖర్చు పెట్టామండి. ఎంత రెస్పాన్సిబిలిటీతో ఆ రోడ్డు వేయించారండీ ? మీరు ఒకసారి ప్రత్యేకంగాఆ రోడ్డును చూస్తే పరిస్థితి అర్థమవుతుంది.

ఇక పార్కింగ్ విషయానికి వస్తే, పోలీసులతో బాధ . నేషనల్ హై వేస్ మీద హోటల్స్ ఉంటాయి. లోపల పార్కింగ్ చేసుకోమని చెప్పండి. రోడ్డు మీదే పార్కింగ్ చేయడం వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.

ఇకపోతే అధ్యక్షా, పొట్టు లారీల వల్ల కూడ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ఎంత ఉంటుందో అం త వెడల్పు వరకు లారీల్లో పొట్టు లోడ్ వేసుకొని వెళ్లుతూ ఉంటాయి. 50 రూ.లకు కక్కుర్తి పడి రోడ్డు మీద కాపలా కాయవలసిన వాడు

పట్టించుకోకపోవడం వల్ల అటువంటి హెవీ లారీలు న్యారో రోడ్స్ మీద స్పీడ్‌గా వెళ్లుతూ మనుష్యుల ప్రాణాలను తీస్తున్నాయి. ఇటువంటి వెహికల్ డ్రైవర్స్‌కు, ఓనర్స్‌కు ఛార్జ్ మెమోలు ఇవ్వవలసిన అవసరం ఉంది. అది క్రింది పోలీసు ఆఫీసర్ చేయాలా, లేక పై పోలీసు ఆఫీసర్‌తో చేయించాలా అని కాకుండా ఆ విధంగా చేయించవలసిన బాధ్యత మీ మీద ఉంది.

నేను ఇంకొక విషయం చెప్పదలచుకునేదేమిటంటే .....

ఉ.11.10

ఇప్పుడేమన్నా చేయండి. భూకంపాల కంటే కూడా ఎక్కువ మంది ఈ రోడ్డు యాక్సిడెంట్సులో చనిపోతున్నారు. నిర్దుష్టమైన ఆలోచనా విధానంతో చేయాలి. అక్కడ ఎవరో సి.ఐ.లతో సంతకాలు పెట్టి కాగితాలిస్తారు. అక్కడ ట్రాఫిక్ కానిస్టేబులో ఎవరో ఉంటారు. కాగితం మీద రూ.50 రాసి రూ.100 వసూలు చేసుకుంటారు. ఇటువంటి చిన్న అవినీతి వల్లనే నిండు ప్రాణాలు పోతున్నాయి. మీకు తెలుసు, రోడ్డు యాక్సిడెంట్సు అంటే ఎంత కష్టమో. కాని లాభం ఎవరికో కూడా తెలుసు. అడ్వకేటుగా నాకు తెలుసు? ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు తెలుసు. పోలీసులకు ఎంత లాభమో మీకు తెలుసు. ఈ విషయాలలో ప్రత్యేకంగా ఏ రకమైన చర్యలు తీసుకోవాలో అన్ని పార్టీల వారితో, జిల్లాస్థాయిలో పిలవండి. ప్రమాదాలకు కారణ మవుతున్న అన్ని విషయాలనూ ఆలోచించండి.

ఇక హెవీ లోడ్ విషయానికొస్తే, కెపాసిటీ కంటే ఎక్కువ లోడ్‌తో కొన్ని వెహికిల్సు వెడుతూ వుంటాయి. ఏ బండి అయినా సరే. వారిని పట్టుకోవాల్సిన బాధ్యత పోలీసులది కదా. అది చెప్పని పరిస్థితి. ఈ 304 చర్చ అధికార పార్టీ నుంచి తెచ్చారు, అందుకు వారికి ధన్యవాదాలు. కాబట్టి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. పుష్పలీల (ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా, రోడ్డు ప్రమాదాల గురించి మినిస్టరు గారు చక్కగా చెప్పారు. వారు తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు. అయితే నా నియోజకవర్గానికి సంబంధించి నేషనల్ హై వే ఉందక్కడ. 7 ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయక్కడ. ఆర్ అండ్ బి అధికారులను అనేకసార్లు రిక్వెస్టు చేయడం జరిగింది. హైవే రోడ్డు మీద చాలా కర్వ్సు ఉన్నాయి. ఆ కర్వ్సు వద్ద రోజూ రెండు మూడు యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ కర్వ్సు రిపేరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఎక్కడైనా కాకులు చనిపోతే మిగతా కాకులన్నీ వచ్చి విచారిస్తాయి. సహాయం చేయడానికి ప్రయత్నిస్తాయి. అట్లా కాకుండా రోడ్డు మీద ఏదైనా యాక్సిడెంటు జరిగితే, చూస్తూ వెడతారు తప్ప, ముట్టుకుంటే మన మీదకు వస్తుందనే భయంతో ఎక్కడ యాక్సిడెంటు జరిగినా పలకరించే నాథుడు కరువయ్యే పరిస్థితి ఉంది. మినిస్టరు గారికి నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఎవరికైనా రోడ్డు యాక్సిడెంటు జరిగితే, ఆ తీసుకువచ్చిన వ్యక్తి మీద కేసులు పెట్టడం, ఇబ్బందులు పెట్టడం వంటివి చేయకుండా ఉంటే, ఎవరైనా చొరవ తీసుకుని ఆదుకోడానికి ముందుకు వస్తారు. హాస్పిటల్‌కు చేరుస్తారు. కాబట్టి ఇటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

యాక్సిడెంటు జరిగితే, ఉస్మానియా హాస్పిటల్ డాక్టర్సుకు ఎమర్జెన్సీ ఫోను చేస్తే ఎవరూ రిసీవ్ చేసుకోర□ు. యాక్సిడెంటు జరిగితే డాక్టర్సు ఎవైలబుల్‌గా లేరని అంటే, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయండి, ప్రత్యేకంగా యాక్సిడెంట్స్ కోసం డాక్టర్సును కేటాయించి, ఒక సెల్ ఫోనును కూడా ఇస్తే, డాక్టర్సు డ్యూటీ ఛేంజ్ అయినపుడు మార్చుకుంటామని వారు చెబుతున్నారు. ప్రభుత్వ నిధుల నుంచి ఒక సెల్ ఫోనును ఏర్పాటు చేయమని కోరుతున్నారు. అట్లాగే ప్రైవేటు హాస్పిటల్సు వారు

యాక్సిడెంట్సు జరిగితే, చేర్చుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. నేషనల్ హైవేలకు సమీపంలో ఉన్న ప్రైవేటు హాస్పిటల్సుకు యాక్సిడెంట్ కేసులను చేర్చుకునే విధంగా మంత్రి గారు పర్మిషన్సు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గౌ. సభ్యులు నరసింహయ్య గారు చాలా మంచి సూచనలు చేశారు. యాక్సిడెంటు జరిగినపుడు కార్నర్స్‌లో, మలుపుల్లో లారీలను రాత్రి సమయంలో వదలి వేసి పోతున్నారు. వాటికి రెడ్ లైట్స్ లేకపోవడం వల్ల తిరిగి అదే వెహికిల్‌ను వెనక నుంచి వచ్చే మరో వెహికిల్ గుద్ది యాక్సిడెంట్ చేయడం, మరి కొందరు చనిపోవడం జరుగుతోంది. ఇటువంటి సందర్భాల్లో లారీ ఓనర్సు మీద ఆర్‌టిఎ వారు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

యాక్సిడెంటు జరిగినపుడు కేవలం లారీ డ్రైవర్సు ఇన్సూరెన్సు ఇస్తాము, ప్రాణం పోయినా పట్టింపు లేదు అంటున్నారు. వారికి లైసెన్సు రద్దు చేసి, తిరిగి ఇవ్వకుండా పనిష్మెంటు విధిస్తే బాగుంటుంది. ఆ విధంగా చేయకపోతే ఒక యాక్సిడెంటు చేశాక, మరో యాక్సిడెంటు కూడా చేసే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఖచ్చితమైన ఆదేశాలుండాలని కోరుతున్నాను.

చిన్న చిన్న విషయాలు చాలా మంది పట్టించుకోరు. చదువుకోని వారే కాదు, చదువుకున్న వారు కూడా ఇదే విధంగా చేస్తున్నారు. రోడ్డు మీద ఏదైనా లారీ గాని, మరే వాహనం గాని రిపేరు చేసేటప్పుడు చిన్న రాళ్లను వాహనం కదలకుండా ఉండటానికి పెట్టి, రిపేరు చేసుకుంటారు. రిపేరు పని పూర్తి అయినాక ఆ రాయిని రోడ్డు మధ్యలోనే వదలిపెట్టి పోతారు. రాత్రి పూట ప్రయాణం చేసే వారు ఆ రాళ్లను చూడక ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

చనిపోయిన వారికి సంబంధించినంత వరకూ, పోలీస్ స్టేషన్ అనగానే సాక్షులు వెనక్కిపోతున్నారు. దీని వల్ల ఎక్స్‌గ్రేషియా విషయంలో పొరబాట్లు జరుగుతున్నాయి. ఈమధ్య వనస్థలిపురంలో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఒక వక్తిని లారీ గుద్దడం వల్ల చనిపోయాడు. లారీ ఓనర్ లారీని తప్పించి, అది తన లారీ కాదని తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అటువంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను.

అలాగే డ్రైవర్సుకి సంబంధించి శిక్షణా కార్యక్రమాలు పెట్టాలి. ట్రాఫిక్‌కి సంబంధించి ప్రతి డ్రైవరుకు సంవత్సరానికి ఒకసారి డ్రైవింగ్‌లో వారికి శిక్షణ ఇస్తే అది ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే దొంగ లైసెన్సులు తీసుకునే వాళ్లను ఆ శిక్షణా కాలంలో పట్టుకుని, ఆ లైసెన్సులను రద్దు చేయవచ్చు. కాబట్టి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.

నా నియోజకవర్గంలో రోడు కర్వులను వెంటనే రిపేరు చేసి, వెడల్పు చేయాల్సిందిగా ఆర్ అండ్ బి వారికి ఆదేశాలు ఇవ్వాలని, తద్వారా విద్యార్థులను, ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ :- అధ్యక్షా, ఈ మధ్య ఇసుక లారీలు ఎక్కువగా తిరుగుతున్నాయి. తక్కువ టైములో ఎక్కువ ట్రిప్పు వేయాలని, ఓవర్‌లోడ్సుతో లారీలు వెడుతున్నపుడు వాటి వెనక వచ్చే కార్లు వంటి ఇతర వాహనాల మీద ఇసుక పార్టికల్సు పడి ఆ వాహనాల ముందు అద్దాలు పగిలిన సంఘటనలు ఉన్నాయి. అటువంటి సందర్భాలలో డ్రైవర్సు కన్‌ఫ్యూజ్ అయి, యాక్సిడెంట్సు చేస్తున్నారు. కాబట్టి ఈ ఇసుక లారీల మీద టార్పాలిన్ కప్పే విధంగానూ, ఆ లారీల మీద లేబర్ కూలీలు పడుకుని ప్రయాణించకుండానూ తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- స్పీకర్ సార్. గౌరవ సభ్యులు చాలా సూచనలు చేశారు. ముఖ్యంగా పల్లె రఘునాథరెడ్డి గారు యాక్సిడెంట్స్ టైము గురించి మెన్షన్ చేశారు. టైము ఎనలైజు చేశాము. ఎర్లీ అవర్సులో యాక్సిడెంట్సు ఎక్కువ

జరుగుతున్నాయని రిపోర్ట్సులో ఉంది. ప్రత్యేకించి ఉదయం ఎర్లీ అవర్సులో నిద్రపోతూ వుంటారు. అందువల్ల ఆ సమయంలో యాక్సిడెంట్సు ఎక్కువ అవుతున్నాయి. దీనికి ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము.

అలాగే స్కూల్ చిల్డ్రన్ని ఎడ్యుకేట్ చేయాలన్నారు. ఇది చాలా అవసరం. చిన్నప్పటి నుంచి విద్యార్థులకు పాఠ్యాంశాలలో ట్రాఫిక్ గురించి చేర్చాలని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారిని రిక్వెస్టు చేయదలచుకున్నాము. ఇది చాలా హెల్ప్ చేస్తుంది. గ్రామాలలో సెపరేట్‌గా మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. వీళ్లు కూడా హెల్ప్ చేస్తున్నారు. వీళ్ల నుంచి ట్రాఫిక్ గార్డ్సుగా తీసుకోవడం జరుగుతోంది. స్పీడ్ కంట్రోల్ కోసం కొన్ని సజెషన్సు ఇచ్చారు. వాటిని పాటించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

రేవతీపతి గారు మాట్లాడుతూ హై రిస్క్ జోన్సు ఏవైతే 1994లో ఐడెంటిఫై చేశామో వాటి మీద యాక్షను తీసుకోవాలని అన్నారు. యాక్షను స్టార్టు అయింది. ఆల్ డిపార్టుమెంట్సుతో కోఆర్డినేషను జరుగుతోంది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అలాగే ఫ్లైయింగ్ స్క్వాడ్స్ గురించి చెప్పారు. హైవే మీద పెట్రోలింగ్ వెహికిల్సు వాటి గురించి పని చేస్తూ వుంటాయి. వాళ్లు రెగ్యులేట్ చేస్తూ వుంటారు. అలాగే సెటిలైట్ జిఐఎస్, జిపిఎస్ సిస్టం స్టడీ చేస్తున్నాం. హైదరాబాదులో ఆ సిస్టం స్టార్టు చేయదలచుకున్నాం. కంట్రోల్ కెమెరాలను కూడా వర్కవుట్ చేస్తున్నాం. హైవేస్ మీద ఏం చేస్తే బాగుంటుందో ఆలోచిస్తున్నాం. టెక్నికల్‌గా కాస్ట్‌లీగా అయ్యేటట్టు ఉంది. అయినా దానిని ఎడాప్టు చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

లైసెన్సింగ్ గురించి చెప్పారు. సిస్టం ఇంకా కఠినంగా ఉండాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఈజీగా జరుగుతున్నాయి. దీనిని కఠినతరం చేయాలని మేము ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు వారికి సూచనలు చేశాం.

ఉ 11 . 20

వారు కూడా ఫాలో అవుతున్నారని తెలియజేస్తున్నాను . అంబులెన్స్, క్రేన్స్ గురించి చెప్పారు . హైవేలపైన పెట్రోలింగ్‌తో పాటు అంబులెన్స్, స్ట్రెచర్, ప్యారా మెడికల్ స్టాఫ్‌ను పెట్టాలని అనుకుంటున్నాము . దీనికి సెపరేట్ అంబులెన్స్ ఇంట్రడ్యూస్ చేయాలనే ఆలోచన చేస్తున్నాము . క్రేన్ కూడా పెట్టాలని అనుకుంటున్నాము . యాక్సిడెంట్ జరిగిన తరువాత వాహనం పక్కకు తీయకపోతే నేషనల్ హైవేలలో ట్రాఫిక్ జామ్ అవుతున్నది . అందువలన వీటిని అరేంజ్ చేయాలని నిర్ణయించాము . దీనికి గాను కొంత డబ్బు కూడా రిలీజ్ చేశాము . డేంజర్ లైట్లు, సిగ్నల్స్‌కు సంబంధించి కొన్ని సూచనలు ఇచ్చారు . ఇవి చాలా అవసరం . నేషనల్ హైవేలలో పార్క్ చేసిన వాహనాలకు వెనుక నుండి వెళ్లి యాక్సిడెంట్ చేస్తున్నారు . అందువలన హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా తప్పనిసరిగా రెడ్‌స్టిక్కర్స్ పెట్టాలని అనుకుంటున్నాము . అక్కడ పార్క్ చేసిన వాహనం చెడిపోతే పక్కకు పెట్టాలి తప్ప మెయిన్ రోడ్ మీద పార్క్ చేయడం జరుగుతున్నది . అటువంటి వారిపై చర్య తీసుకుంటున్నాము . అటువంటి వెహికల్ మూవ్ చేయడానికి అవకాశం లేకపోతే రెడ్ స్టిక్కర్స్ విజిబుల్‌గా వుండేవిధంగా కొంత మెటీరియల్ ఉంటుందని తెలియజేస్తున్నాను . రిఫ్లెక్టర్స్ పెట్టాలని కూడా అనుకుంటున్నాము . రోడ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ చాలా వున్నాయి . ఇతర డిపార్ట్‌మెంట్స్ కో ఆర్డినేషన్‌తో రోడ్లపై ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్లను తొలగించడం జరుగుతుంది . హైవేలపైన

కొన్ని హాస్పిటల్ సదుపాయాలు, బ్లడ్‌బ్యాంకు పెట్టించాలని అన్నారు ఇది అవసరం . ఇవన్నీ ఒకేసారి చేయడం సాధ్యం కాకపోవచ్చు కానీ వీటిని ప్రైవేటు హాస్పిటల్స్‌కు టై అప్ చేసుకోవాలి . గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఇనీషియల్ స్టాక్ పెట్టాలని చెప్పారు . బొమ్మా వెంకటేశ్వర్‌గారు మాట్లాడుతూ పాత వాహనాల గురించి చెప్పారు . పాతవి 15 సంవత్సరాల తరువాత తీసివేయడం జరుగుతుంది . ఫిటింగ్స్ విషయంలో జరుగుతున్న అవకతవకలు కూడా ప్రభుత్వదృష్టికి వస్తున్నాయి . ర్యాష్ డ్రైవింగ్‌కు సంబంధించి కూడా 304 (ఎ) యాక్ట్‌లో మార్పులు తేవడానికి గాను భారతప్రభుత్వ పరిశీలనలో ఉంది . అది వస్తే కొంత భయం ఉంటుంది . ఆర్‌టిసి డ్రైవర్ల లైసెన్సుల గురించి కూడా చెప్పారు . ఇది ఆర్‌టిసి వారి దృష్టికి తీసుకుని వెళ్లాము . వారు కూడా స్ట్రిక్ట్‌గా అమలుచేస్తున్నారు . ఇసుకలారీలపై మంచి సూచన ఇచ్చారు . చాలా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారు . వారి స్పీడ్ లిమిట్ చేసేందుకు గాను హై పెట్రోలింగ్ అధికారులకు ప్రత్యేకంగా సూచనలు ఇవ్వడం జరుగుతుంది . ఇసుకపై తప్పనిసరిగా టార్పాలిన్ వేసే విధంగా తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుందని గౌ□వసభ్యులకు తెలియజేస్తున్నాను . హైవే బార్లు, రెస్టారెంట్లు ఏ విధంగా ఇకముందు కంట్రోల్ చేయాలి అనే దానిపై నిర్ణయం తీసుకుంటాము . ప్రస్తుతం ఉన్నవాటి విషయంలో కూడా ఆలోచన చేయవలసి ఉంది . ఇండికేషన్స్ ఎలా వుండాలి మూవింగ్ వాహనాల గురించి చెప్పారు . మనకున్న రోడ్ లెంగ్త్ తెలుసు . దేశంలో ఎక్కడా లేని రకరకాల వాహనాలు ఉన్నాయి ఎడ్ల బండ్లు, రిక్షాలు, స్కూటర్లు, సెవెన్ సీటర్లు అన్నిరకాల వాహనాలు మనం దేశంలో వున్నాయి . వీటికి కావలసిన జోన్లు పెట్టడానిక సాధ్యం కాదు . ఈ మధ్య కొంత మార్కింగ్‌లు సాధ్యమయినంతవరకు చేయాలని చెప్పాను . అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాలతో కంపేరిజన్ చేయాలని అన్నారు . అక్కడ కూడా ఇలాంటి సమస్యలే వున్నాయి . మన స్టేట్ రోడ్లు బాగా ఇంప్రూవ్ చేశాము కాబట్టి స్పీడ్‌గా వాహనాలు డ్రైవ్ చేయడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి . అంబులెన్స్ గురించి చెప్పారు . వీటిపై తగువిధంగా చర్య తీసుకుంటాము . వెంకట రమణా రెడ్డిగారు మాట్నాడుతూ స్టోన్ క్రషర్స్ విషయం ప్రస్తావించారు . ఈ జోన్లను గుర్తించి ఎనలైజ్ చేస్తున్నాము . ఫిగర్స్ రావలసి ఉంది . దీనిపై చర్య తీసుకుంటాము . రిఫ్లెక్టర్స్ కూడా ఏర్పాటుచేస్తాము . నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ రోడ్ల మీద న్యారో కర్వ్ ఐడెంటిఫై చేశారా అని అడిగారు . దీనిపై జిల్లావారీ యాక్షన్‌ప్లాన్ తయారుచేస్తున్నాము . మూడురోజుల క్రితం తూర్పు గోదావరి జిల్లాకు వెళ్లినపుడు రోడ్ కర్వ్‌లకు సంబంధించి ప్రెజెంటేషన్ కర్వ్ ఏ రోడ్‌లో ఉంది, ప్రెషర్ ఎక్కడ జరుగుతున్నది, ఏ టైంలో ఎటువంటి వాహనాల ద్వారా సంఘటనలు జరుగుతున్నాయి అనేదానిపై మా అధికారులు జిల్లావారీ అనలైజ్ చేస్తున్నారు . నేషనల్ హైవేలలో పార్కింగ్ స్థలం, హాస్పిటల్స్ చాలా అవసరం . పుష్పలీల గారు నాగార్జున సాగర్ రోడ్‌పై ఉన్న కర్వ్‌ల గురించి చెప్పారు . ఇవి కొంత చేయించాము . ఆర్ అండ్ బి కల్వర్ట్‌లు ఇంప్రూవ్ చేశారు అయినా సరిపోవడంలేదు . ట్రాఫిక్ బాగా పెరిగింది . ఈ విషయం ఆర్ అండ్ బి దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుంది . హోం ఫెసిలిటీ అడిగారు . అది కూడా మాట్లాడుతామని తెలియజేస్తు, హాస్టిటల్స్ పార్కింగ్ స్థలాలు ఉండాలి . వాహనాలకు రిపేరు వంటివి వచ్చినపుడు రాళ్లు పెట్టి చేసుకుని ఈ రాళ్లు అలాగే వదిలివేయడ ం వలన కూడా ఇబ్బంది కలుగుతున్నది . ఇది కూడా ఆందోళన కలిగిస్తున్న సమస్య . 9,500 మంది ఒకే సంవత్సరంలో యాక్సిడెంట్ల ద్వారా చనిపోవడం సామాన్యమయిన విషయం కాదు . ప్రతి సంవత్సరం జరుగుతున్నది . 10 నుండి 14 శాతం ఇది పెరుగుతున్నది . ఖచ్చితంగా అందరి సహకారంతో బాగా కంట్రోల్ చేయడానికి సైంటిఫిక్‌గా ముందుకు వాళుతున్నాము . బాగా తగ్గించగలమనే నమ్మకం మాకుంది . దీనికి అందరూ సహకంరిచాలని గౌరవ సభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

MR.DEPUTY SPEAKER: The second issue posted under Rule 304 , matters posted under Rule 74 are postponed.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ఇంతకుముందే మంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాను . ఇసుకలారీల వలన చాలా ఇబ్బంది కలుగుతున్నది . స్పెసిఫిక్‌గా రిప్రజెంట్ చేశాను దానికి రిప్లయి ఇవ్వండి . రామంతాపూర్ సెయింట్ జోసెఫ్

స్కూలు దగ్గర ఇసుక లారీలు వరుసగా నిలపడం వలన స్కూలు పిల్లలకు చాలా ఇబ్బంది కలుగుతున్నది . దీనిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ టి వెంకట రమణా రెడ్డి : మంత్రిగారికి సజెస్ట్ చేస్తున్నాను . రైట్ ఇండికేటర్ వాడేప్పుడు వెనుక వాహనం పోవడానికి సిగ్నల్ పడుతుంది . తరువాత స్పీడ్ బ్రేకర్స్‌కు పెయింట్ వేయకపోతే కనిపించడంలేదు . సిమెంట్ రోడ్ ఏర్పాటుచేస్తే డ్రైవింగ్ చేసేవారికి కనిపిస్తుంది . కొత్త రిఫ్లెక్టర్స్ ఉండాలి . మంత్రిగారు దయచేసి రాత్రిపూట హైవేలపై రెండు గంటలు కూర్చుంటే ఏ విధంగా డ్రైవింగ్ చేస్తున్నారు కారణం తెలుస్తుంది . మంత్రిగారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నోముల నర్సింహయ్యగారు స్పెసిఫిక్‌గా రామంతాపూర్‌లో ఇసుక లారీల గురించి చెప్పారు . దీనిపై ఖచ్చితంగా చర్య తీసుకుంటాము . తగినవిధంగా వాటి పార్కింగ్ అక్కడక్కడ ఏర్పాటుచేశారు . నా కానిస్టిట్యుయెన్సీ, ఇసుక లారీలు ఉన్న ప్రాంతంలో తగు జాగ్రత్తచర్యలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి . వెంకటరమణా రెడ్డిగారు రెఫ్లెక్టర్ల గురించి చెప్పారు . వీటి అవసరం ఉంది . ఈ విషయం అధికారులకు తెలియదు అని కాదు . ఇండికేటర్స్ ఏ విధంగా ఉండాలనే దానిమీద సరైన అవగాహన లేదు . ఖచ్చితంగా మార్చాలి . దీనిపై కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

ఉ.11.30

శ్రీ టి.వెంకట రమణారెడ్డి : డ్రైవర్లకు ఇండికేటర్లను ఏ విధంగా ఉపయోగించాలి అనేటటువంటి విషయాలపై ట్రైనింగ్ క్లాసెస్ కండక్ట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : ఈవెన్ ఎడ్యుకేషన్‌లో కూడా చిన్నప్పటి నుంచీ దానిని పాఠ్యాంశాలలో పెట్టాలని మేము కూడా అనుకుంటున్నాము కాబట్టి ఆ విధంగా కూడా చేయడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నౌ, నాన్ అఫిషియల్ రిజల్యూషన్. రాజశేఖర రెడ్డి గారూ మాట్లాడండి.

## సభా కార్యక్రమము

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, with regard to the non-official resolution, I have a submission to make. Sl.No.1 is "This House resolves to recommend to the Government to take immediate administrative steps for changing the name of Nellore District as 'Potti Sreeramulu District.' There was a discussion a few days ago just before this Assembly Session started. At that time the thinking emerged was that this is a good idea. A process of consultation with representatives of the district and of course the leaders was required. So, this process is likely to get conveyed. If we are able to develop a consensus which Government is also trying, then this thing will become a reality. So, I would like not to get into controversy of any sort. If it could be left like that, we can continue the exercise of consultation and go ahead with our intention. The intention is to develop a consensus on it and make it implementable. We would be convening a meeting and probably we would be inviting all the Floor Leaders along with representatives cutting across all political parties and leaders of the district.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఇందులో కాన్‌సెన్సస్ లేకపోవడానికి పెద్ద ఇబ్బంది ఏమీ వుంటుందని నేను అనుకోవడం లేదు. కాని, గడచిన రెండు వారాలుగా ఇది పోస్ట్‌పోన్ అవుతూనే వుంది. ఈ అసెంబ్లీ సమావేశాలు మొదలైన తరువాత మొదటి శుక్రవారం నాడు ఇది వచ్చింది. ఆ రోజు నాన్ అఫిషియల్ రిజల్యూషన్ డిస్కషన్‌కు రాలేదు. పోయిన

శుక్రవారం నేను ఒక్కడినే మాట్లాడాను, తరువాత వచ్చే శుక్రవారానికి వాయిదా వేద్దామని అనుకున్నాము. కాన్సెన్సస్ డవలప్ కావాలి అంటే, బయటే అది డవలప్ కావాలనే ఏముంది. తెలుగుదేశం పార్టీకి కూడా అదే విధమైన ఉద్దేశ్యం వున్నపుడు, మిగిలిన పార్టీస్‌కు కూడా అదే విధమైన ఉద్దేశ్యం వున్నపుడు స్ట్రెయిట్ అవే ఈవాళే ఆ కార్యక్రమాన్ని కంప్లీట్ చేసుకుని మేము పెట్టిన నాన్ అఫిషియల్ రిజల్యూషన్‌ను వారు సపోర్ట్ చేస్తే బాగుంటుంది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am also not expecting any difference of opinion at all here. The idea is to make the exercise of consultation. The process of consultation has to be done. We would like to hasten that. This is a non-controversial issue. No controversies are here. I don't think anybody is going against it. Everybody is for it. All political parties are for it. But a formality is there. We have to go through the process of consultation. We will finish it off within a few days and we can do it. There may not be a need for this type of resolution. Everybody is at it including the Leader of the Opposition. So, there is no real difference of opinion here. That is why I am requesting not to press resolution, which generates some controversy on this.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఇక అటువంటప్పుడు సమస్యేముంది అధ్యక్షా ?

SRI P.ASHOK GAJAPTHI RAJU: That is why I am requesting the august House and especially the Leader of the Opposition. Let us hasten the process. Agreed that it has been delayed. We have to hasten it. Let us hasten it.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అట్లా అయితే, నాది ఒక సబ్మిషన్. ఒక పని చేయండి. ఈవాళ మాట్లాడే వారు మాట్లాడతారు. ఈవాళ ఆనం వివేకానంద రెడ్డి గారు రిజల్యూషన్‌ను సెకండ్ చేస్తారు. అప్పుడు వచ్చే శుక్రవారానికి పోస్ట్‌పోన్ చేయించండి. కాన్సెన్సస్ కార్యక్రమాన్ని ఈలోగా పూర్తి చేసి వచ్చే శుక్రవారం రిజల్యూషన్ పాస్ చేయించే ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: O.K., we can postpone it. I am hopeful that we will be able to finish the process also because this is a formality. So, we can postpone it. ఆయన సజెస్ట్ చేసారు, పోస్ట్‌పోన్ చేయమని. ఎవరిని మాట్లాడమన్నా నాకు ప్రాబ్లమ్ లేదు. కాని అన్‌నెసెసరీగా కాంట్రావర్సీ ఎందుకని because he is a great man. అది అందరికీ తెలిసిన విషయమే. Everybody is for it. We will just have the process of consultation and get it done.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం టైమ్ ఇస్తే నేను ఒక విషయాన్ని సబ్మిట్ చేస్తాను.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, జనరల్‌గా నాన్ అఫిషియల్ రిజల్యూషన్‌ను మూవ్ చేసిన తరువాత, ఏ పార్టీ మూవ్ చేసిందో ఆ పార్టీ వారు మాట్లాడడమనేది సందర్భం. రాజశేఖర రెడ్డి గారు మాట్లాడారు. రెవిన్యూ మినిస్టర్ గారు క్యాటగరికల్‌గా చెప్పారు. 2, 3 రోజులలో ఒక మీటింగ్ పెట్టి పాజిటివ్‌గా ఒక డెసిషన్ తీసుకోవాలనేది మా ఆలోచన. దానికి ఫర్దర్‌గా డిస్కషన్ అనవసరం. కాకపోతే ఫ్రైడేకు పోస్ట్‌పోన్ చేసినట్లయితే, by that time we will be ready to give the answer.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నా అభిప్రాయం నేను చెప్పాలి కదా.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మూవ్ చేసింది, కాంగ్రెస్ పార్టీ వారు వ్యూస్ చెప్పారు. దాని మీద మేము వేరే ఏమీ చెప్పడం లేదు. కాబట్టి మనం ఒక మీటింగ్ పెట్టి డెసిషన్ తీసుకుందామని గవర్నమెంట్ వ్యూ ఎక్స్‌ప్రెస్ చేయడం జరిగింది. ఇప్పుడు దాని మీద ఎవరైనా మాట్లాడితే, మళ్లీ ఇంకొకరు, ఇంకొకరు మాట్లాడాలని అంటారు. Instead of going in detailed discussion, I suggest one thing. We have got infrastructure development group now. That is very important. Our consensus in the Speaker's chamber is also that at 11.30 a.m. we have to take up the debate on infrastructure demands. అందుచేత అది టేకప్ చేస్తే బాగుంటుంది. That will take 1 ½ hours, as Mysura Reddy Garu says.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోకి పోను కాని ఒక చిన్న సూచన చేస్తాను. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఏమంటున్నారంటే, ఇది అందరూ ఒప్పుకునే అంశమని అంటున్నారు. అది సరియైనదే. కాని తమరి ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రులనూ కోరేది ఏమిటంటే, దీనికి ఒక టైమ్ బౌండ్ పెట్టండి. ఎప్పటిలోగా, ఏ విధంగా చేస్తారనేది చెప్పమనండి. ఇయర్స్ టుగెదర్ కాలయాపన చేయడం వల్ల ఉపయోగం ఏముంది ?

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : గౌరవ ప్రతిపక్ష నాయకులే సజెస్ట్ చేసారు. దీనిని నెక్స్ట్ వీక్‌కి పోస్ట్‌పోన్ చేద్దాము, ఈ లోపల కన్‌సల్టేషన్ ఫినిష్ చేయమని చెప్పారు. దాని మీద ఇంకా 2, 3 నెలల టైమ్ ఎందుకు ? Let us try. We are trying to develop a consensus so that there will not be any hiccups. అంతే తప్ప మరొకటి కాదని మీకు మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : బడ్జెట్ డిస్కషన్, మైసూరా రెడ్డి గారు.

## 2003-2004వ సం.పు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్)

**గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

**అభ్యర్థన నెం. IX (11) - రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు**

**అభ్యర్థన నెం. XXXIV(34) - చిన్నతరహా నీటిపారుదల**

**అభ్యర్థన నెం. XXXIII (33) - పెద్దతరహా మరియు మధ్యతరహా నీటిపారుదల**

**అభ్యర్థన నెం. XXXV (35) - ఇంధనం**

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన 3 రంగాలు - ఇరిగేషన్, పవర్, రహదారులకు సంబంధించిన డిమాండ్స్.

ఉ.11.40

ఈ డిమాండ్లకువెళ్లే ముందు నేను ఈ రాష్ట్రానికి వస్తున్న రెవెన్యూ రిసీట్స్ అంటే 1957-58 సంవత్సరం నుండి 2002-03 వరకూ రెవెన్యూ ఎస్టిమేట్స్ వివరాలు మీకు పంపిస్తాను. అందులో రాష్ట్రంలో కీలక రంగాలయిన ఇరిగేషన, పవర్, ట్రాన్స్‌పోర్ట్‌కి సంబంధించి 1957-58 నుండి 2002-03 వరకూ బడ్జట్ కేటాయింపులు, ఎక్స్‌పెండిచర్ తమకు పంపిస్తున్నాను. ఇది రికార్డ్‌లలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే దాదాపు మొత్తం 50 సంవత్సరాల చరిత్ర, అంతా చదివితే సమయం పడుతుంది. ఈ పేపర్లు మీకు పంపిస్తాను. కాబట్టి వీటిని రికార్డ్‌లోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.( సదరు పేపర్లు పంపించడం జరిగింది ) ఈ డిమాండ్లు టేకప్ చేసే ముందు ఈ రాష్ట్రంలో ప్రస్తుతం ఈ మూడు రంగాలకు సంబంధించి

నేను మొదలుపెట్టే ముందు మీకు ఒక చిన్న కథ చెబుతాను. ఒక ఇంద్ర జాలకుడు హైదరాబాదు పట్టణానికి వచ్చాడు. ఆయనను గండిపేట చెరువు వద్దకు తీసుకువెళ్లారు. చెరువులోన నీటిని అంతా "హాం ఫట్ "అని మాయం చేశాడు. అలాగే 420 కె.వి లైన్‌ని కనికట్టుతో పట్టుకోమన్నారు. అలాగే చేశాడు, షాక్ తగలలేదు. ఇవన్నీ చూసిన తరువాత ఎంతో పెద్ద ఇంద్రజాలకుడని, అన్నీ తెలసిన అతన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంద్రజాల చక్రవర్తి బిరుదును ఇచ్చి సన్మానించింది. నాకన్నా పెద్దవారు రాష్ట్రంలో ఉన్నారా , ఏమో చూద్దామని అంతా తిరిగితే ఒక గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడ చిన్న పిల్లలు కరెంటు లైన్‌ని పట్టుకొని పుల్లప్ తీస్తున్నారు. ఆయనకేమో పెద్ద బుగులు పట్టుకుంది. ఇంత చిన్న పిల్లలు కరెంటు తీగను పట్టుకొని పుల్లప్ తీస్తున్నారు, వీరు నాకన్నా పెద్ద ఇంద్ర జాలకులని అనుకున్నాడు. ఆయన అలాగే కొద్ది దూరం పోయిన తరువాత మహిళలు బట్టలు ఉతికి కరెంటు వయర్ల మీద ఆరేసుకుంటున్నారు. తాళ్లు కట్టుకోకుండా వయర్ల మీద ఆరేసుకుంటున్నారు. ఒయమ్మో ఇదీ ఇంద్రజాలమని ఇంకా ముందుకు వెళ్లాడు , అలా తిరిగి తిరిగి నాగార్జునసాగర్ చేరుకున్నాడు. అక్కడ ఒక రజకుడు జలాశయం మధ్యలో బట్టలు ఉతుకుతున్నాడు. అతను చాలా పెద్ద ఇంద్ర జాలకుడని అనుకుని ఈ ఇంద్రజాలకుడు హైదరాబాదుకు వచ్చి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి నాకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఇంద్రజాలకుడని ఇంద్రజాల చక్రవర్తిఅని బిరుదునిచ్చింది....

శ్రీ వై. రామకృష్ణుడు: ఇందాక గౌరవ సభ్యులు ఉగాది సెలవు గురించి అన్నారు. Sir, this is regarding Ugadi. Government has already issued orders that Ugadi is going to be a holiday on 2nd April, 2003. I am sending this paper to the Hon'ble Speaker for information.

(Paper was submitted)

డా. యం.వి. మైసూరారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇంద్రజాలచక్రవర్తిఅనే బిరుదును నేను త్యజిస్తున్నాను. నాకన్నా పెద్ద ఇంద్రజాలకులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారని అన్నారు. అతనితోకూడా వెళ్లినతను కనబడి కాదు, కరెంటు వయర్లలో కరెంటు ఉండదు కాబట్టి అక్కడ పిల్లలు పుల్లప్ తీశారు, మహిళలుబట్టలు ఆరేసుకున్నారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీరు లేదు.కాబట్టి అతను మధ్యలో బట్టలు ఉతుక్కుంటున్నారు. అదంతా ఏ ఇంద్రజాలం కాదు. అంతా " చంద్ర మాయ'అని అన్నాడు. ఇంద్రజాలం కాదు కాబట్టి బిరుదును త్యజించాల్సిన అవసరం లేదన్నాడు.

( సభలో నవ్వులు )

ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2003-04 సంవత్సరానికి ప్రతిపాదించిన డిమాండ్ మొత్తం రు. 2,178 కోట్లు, అందులో ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ రు.753 కోట్లు, ఆర్ఐడిఎఫ్ రు.326 కోట్లు, ఏఐబిఎఫ్ రు.371 కోట్లు, రాష్ట్రానికి వచ్చి రు.726 కోట్లు. ఈ డిమాండ్లు ఒక్కసారి పరిశీలిస్తే రు.2,178 కోట్లలో రు.500 కోట్లు జీతాలకు మిగతా ఖర్చులకు పోతాయి. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రు.1,677 కోట్లు, ఏఐబిఎఫ్ కేంద్ర ప్రభుత్వ స్కీము. A large number of projects both multi-purpose and irrigation, have spilt over from plan to plan mainly because of financial constraints faced by the State Government. As a result of this despite a huge investment having already been made on these projects, it is not able to derive the desired benefit. This matter was of grave concern for the Union Government. So, the Government of india launched accelerated irrigation benefit programme. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది. భగీరథ బుక్‌లో స్కీమ్ గురించి ఇచ్చింది. ఏఐబిఎఫ్ క్రింద చూపించిన రు.250 కోట్లకు సంబంధించిన ప్రాజెక్ట్స్ ఉన్నాయి. అందులో కొన్ని కల్వకుర్తి, నెట్టెంపాడు, గుండ్లవాగు, గుండ్లకమ్మలాంటి పథకాలు ఉన్నాయి. వీటికి క్లియరెన్స్ లేదు. అవి స్కీమ్‌లో వస్తాయా? రావా? కేవలం బడ్జెట్‌లో అలొకేషన్ పెంచడానికి చూపించారో నాకు తెలియదు. ఇంతవరకూ క్లియరెన్స్‌రాలేదు. మంత్రిగారు కాస్ట్ ఎస్కలేషన్ తీసుకున్నారా లేదా? తీసుకొని ఉంటే ఈ ప్రాజెక్టులకు నిధులు బడ్జెట్‌లో కేటాయించారు, ఆ నిధులతో ప్రాజెక్టులు ముందుకు రావు. వెనకకుపోతాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్లు

ఈ ప్రాజెక్టులు ఈ ప్రకటించిన నిధులతో ముందుకు సాగి ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అవుతుందని అనుకునేది పూజ్యంఅని మనవిచేస్తున్నాను.

వెనకబడిన ప్రాంతాలకు ప్రియారిటి ఇస్తాముని డ్రాఫ్ట్ బడ్జట్‌లో ప్రకటించారు. ఈ విధంగా వక్రీకరించి ప్రజల ముందుకు తీసుకువెళ్లారు. ఇది ప్రజల ముందు పెట్టినప్పుడు ఈ సంవత్సరం మంచి బుక్‌లెట్ మంచి ప్రాజెక్ట్‌లతో వేశారు. ఈ పుస్తకంలో హై ప్రియారిటి బాక్‌వర్డ్ ఏరియాస్‌కిఅని పేజీ నెం:3లో మెన్షన్ చేశారు. The principal focus of the Irrigation Department is therefore increased on irrigated areas particularly in drought and backward areas of the State. Specifically new areas would be brought in the chronically drought and poverty affected areas of the State- ప్రజల ముందుకు డ్రాఫ్ట్‌బడ్జట్‌ని ప్రచురించి పెట్టినప్పుడు విధాన నిర్ణయాలు చెప్పారు. కానీ బడ్జట్ ఒక్కసారి పరిశీలిస్తే వెనకబడిన ప్రాంతాలలో డ్రౌట్‌ప్రోన్ ఏరియాస్‌లో పథకాలు ఉన్నాయి. మా పక్కనున్న మిత్రులు అనంతపురం వెనకబడిన ప్రాంతమనీ, ప్రపంచంలో ఇది రెండవ స్థానమో, మూడవ స్థానమో ఉంటుందని చెబుతూ ఉంటారు. దానికి హంద్రీ – నీవా పథకము, మా కడప జిల్లాలో చూసినట్లయితే నెత్తీనోరూ కొట్టుకుంటే గాలేరు నగరి పథకము మాకు సంబంధించినవి. తెలుగుగంగ ప్రాజెక్టు మద్రాసు నీటికి సంబంధించింది వెలిగల్లు.

మహబూబ్‌నగర్ జిల్లాని ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్నారు. ఆ జిల్లా నుండి చాలా మంది ప్రతి సంవత్సరం వలసపోతూ ఉంటారు. మిత్రులు తెలంగాణా ఉద్యమంఅని, మాకు అభివృద్ధి జరగాలని కోర్కెలు కోరుతున్నారు. ఆ ప్రాంతానికి సమస్య నెట్టెంపాడు, కల్వకుర్తి,భీమా, ఎస్ఆర్ఎస్పి స్టేజ్.2 ,దేవాదుల మొదలయినవి. ఇటీవల కాలంలో తెలంగాణా ఉద్యమాన్ని నీరు కార్చారని అన్నప్పుడు, వెంటనే ముఖ్యమంత్రిగారు, ఆఘమేగాల మీద హెలికాప్టర్‌లో ఇటుకలు, ఇసుక మొదలైనవి కూడా తీసుకువెళ్లారని చెప్పారు. నాకూ తెలియదు. అక్కడ వాటితో శిలాఫలకం పెట్టి శంఖుస్థాపన చేశారు. దేవాదుల, యల్లందు ప్రాజెక్టులు స్టేట్ ప్లాన్‌లో చూపించారు.
ఉ.11.50

స్టేట్ ప్లాన్‌లో చూపించారు. ఇవి వెనుకబడి ఉన్న ప్రాంతాల్లోని ప్రాజక్టులు. గత రెండు మూడు సంవత్సరాల బడ్జెటు, ఎక్స్‌పెండీచర్‌ల కేటాయింపులను చూస్తే, రెండు, మూడు వందల కోట్లు కూడా ఖర్చు కావడం లేదు. లాస్ట్ క్వార్టర్ సిండ్రోమ్ ఉంది. లాస్ట్ క్వార్టర్ లో రిలీజ్ చేయరు. 30వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత రిలీజ్ చేస్తారు. అది తిరిగి వెనక్కి వస్తుంది. 2001-02 లో ఇరిగేషన్‌కి సంబంధించిన బడ్జెట్ అలకేషన్ రూ.1737 కోట్లు. అందులో ఖర్చు చేసింది 1125 కోట్లు. దాదాపు ఆరు వందల కోట్లు ఖర్చు కాలేదు. నేను రఫ్ ఫిగర్స్ చేపుతున్నాను. 2002-03 సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్స్, బడ్జెటు ఎస్టిమేట్స్ వచ్చి 1849 కోట్లు. ఖర్చు పెట్టింది expenditure for Revised Estimates 1599 crores. అంటే, 300 కోట్ల రూపాయలు కూడా ఖర్చు కావడం లేదు. కేవలం వెనుకబడిన ప్రాంతాలు డ్రౌట్ ప్రోన్ ఏరియాల నిమిత్తం పెట్టిన డబ్బు మాత్రమే వెనక్కి వస్తోందంటే, కేవలం కంటి తుడుపు చర్యలాగా కనిపిస్తోంది. వెనుకబడిన ప్రాంతాల వారు బాధ పడకూడదని, కేవలం కాగితాలపై ప్రాజక్టులు చూపిస్తున్నారే తప్ప పనులు జరగడం లేదు. బడ్జెటులో రూ. 765 కోట్లు మాత్రమే ఖర్చోతోంది. నిజంగా ప్రాజక్టులకు కేటాయింపు ఉంటున్నాయి. కానీ, ఖర్చు మాత్రం చేయడం లేదు. పనులు జరగడం లేదు.

ఇరిగేషన్ పొటెన్షియల్ వస్తుందో, రాదో తెలియదు కానీ, రాయలసీమ ప్రాంతంలో ఒక కోటి ఎకరాల ఇరిగేషన్ పొటెన్షియల్, కోస్టల్ ఆంధ్రా లో 1లక్ష75 వేల ఎకరాలు, తెలంగాణాలో ఒక లక్షా, 75 వేల ఎకరాల ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అవుతుందని అన్నారు. పేపర్‌పై అంకెలు చూపించేప్పుడు, గతంలో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా చూపిస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఎక్కువ ఐ.పి. చూపించాల్సి ఉంది. అది చూపించడం లేదు. వెనుకబడిన ప్రాంతాల పట్ల ప్రభుత్వాలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నట్లు ఈ రెండు అంశాల ద్వారా చెప్పాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన ప్రాంతాలు,

డ్రౌట్ ప్రోన్ ఏరియాలకు టాప్‌మోస్ట్ ప్రయారిటీ ఇచ్చే సమయం ఆసన్నమైనప్పటికీ, ఇంకా మీన మేషాలు లెఖ్ఖపెడుతున్నారు. ఇది సవతి తల్లి ప్రేమ కాదా అని అడుగుతున్నాను. ఇరిగేషన్ పొటెన్షియల్ గురించి చెప్పారు. బడ్జెటులో చూపించ లేదు. బయట ప్రపంచం వారు బాగా చదువుకొంటారు అనుకొన్నారో ఏమోగానీ వారికి చూపించలేదు.

డ్రాఫ్ట్ బడ్జెటు ప్రతిలోని 5వ పేజీని చూడండి. టి.జి.పి. లో ఒక లక్ష ఎకరాలు క్రియేచేస్తారుట. అందులో కర్నూలులో 30 వేల ఎకరాలు, కడపలో 5వేలఎకరాలు, చిత్తూరులో30 వేల ఎకరాలు, నెల్లూరులో 35 వేల ఎకరాలు అని చెప్పారు. నెల్లూరు సభ్యులను అడిగితే, కాలువల పనులే జరగలేదు ఒక ఎకరం కూడా ఈ సంవత్సరం రాదని వారు చెప్పారు. కడపలో వర్షాలు పడితే, 'ఎ' బండ్, 'సి' బండ్ పూర్తై, వర్షాలు వస్తే నీరు వదిలితే అది వస్తుందేమో నాకు తెలియదు. వెలుగోడులో 7 టి.ఎమ్.సి.ల నీరు ఉంది. 70 వేల ఎకరాలు ఇచ్చారు. కడపకి ఎట్లా వస్తుందో అర్థం కావడం లేదు. 75 కోట్లు తెలుగు గంగకి మంజూరు చేస్తే, కడప జిల్లాలో 10 కోట్లు ఖర్చౌతుంది. ఎప్పటికి పూర్తి చేస్తారు. మద్రాసుకి దొడ్డి దారిన తీసుకు వెళ్లారు. చాలా మంది కి అర్థం కాదు. వెనుకడిన ప్రాంతాల్లో భాగమైన కడప, కర్నూలు చిత్తూరు జిల్లాలకు ఇది అవసరమైన ప్రాజక్టు. ఇక్కడ ఏమీ పనులు జరగడం లేదు. బద్వేల్‌కి వెళ్లాల్సి ఉన్నప్పటికి వెళ్లడం లేదు. అక్కడ ఒక ఎకరా కూడా లేదు. మెయిన్ కెనాల్ లోకి కొండల్లోని నీరు వస్తే 5వేల కఎకరాలు సాగులోకి వస్తుంది. రెండు, మూడు సంవత్సరాల నుండి ఇదే చూపిస్తున్నారు. ఎస్.ఆర్.ఎస్.పి. క్రింద 60 వేల ఎకరాలు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రింద చూపించారు. నిజమా? నమ్మాలా వద్దా అని డిమాండ్‌లో చూస్తే అనిపిస్తుంది. ఈ సంవత్సరం, ఈ పూట గడిస్తే సరిపోతుందని మంత్రులు అనుకొంటున్నారు. నిజంగా, చిత్తశుద్ధి ఉంటే అమలు లేకి తేవాలా వద్దా అని ఆలోచించడం లేదు. శాసనసభ పవిత్రతను కాపాడడం లేదు. సత్యదూరమైన మాట లు చెపుతున్నారు. 2002-03 లో డిమాండ్ ప్రజంట్ చేసినప్పుడు, అప్పుడు కూడా కడియం శ్రీహరి గారే మంత్రిగా ఉన్నారు. పేజీ నెం. 7 లో an amount of Rs.128 crores is provided in the Budget Estimate of 2002-03 under AP-III Project and it is programmed to create a new IP of one lakh acres by December 2002 and 42,000 acres more by 2002-03. 2003 అయిపోయింది. కేవలం 15 రోజులే ఉంది. 2002 డిసెంబర్‌కి లక్ష ఎకరాల్లో ఐ.పి. ఏమైందని అడుగుతున్నాను. 45వేల ఎకరాల్లో మూడవ మాసానికి చెప్పారు. 15 రోజుల్లో ఒక లక్షా 60వేల ఎకరాలు ఇంద్ర జాలకుడైతేనే చేస్తాడు. కడియం శ్రీహరి గారు శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లో చూపించగలుగుతాడో ఏమో. నాకు తెలియదు. నిజంగా మంత్రి డబ్బు ఖర్చు చేసి పనులు చేసినా, ఒక లక్షా,45 వేల ఎకరాలు పారదు. అటువంటప్పుడు ఎస్.ఆర్.బి.సి.లో 60 వేల ఎకరాల ఐ.పి. ఎట్లా క్రియేట్ చేస్తామని చెపుతున్నారు.

సోమశిల క్రింద 41వేల ఎకరాలు చూపించారు. ఫాస్ట్ ట్రాక్ ఏప్రియల్30, 2003కి కంప్లీట్ చేయాలి. లేకపోతే, నిధులు మునిగిపోతాయి. మునిగిపోతాయో, లేకపోతే నిధులు ఖర్చు చేశామని రికార్డుల్లో వ్రాసుకొంటారో నాకు తెలియదు కానీ, అటువంటి పనులు చేయడంలోఈ ప్రభుత్వం సిద్ధ హస్తులు. ఇంత వరకు పనులు కాలేదు. ఇవి జరుగుతాయని అనుకోవడం లేదు. ఇరిగేషన్ పొటెన్షియల్ పేపర్‌లో మాత్రమే కనిపిస్తున్నది. కానీ, 2002-03 కి 2.5 లక్షలు క్రియేట్ చేస్తామని అన్నారు. ఎక్కడా క్రియేట్ చేసినట్లు కనిపించడం లేదు. 2003-04లో 4లక్షల50వేల ఎకరాలు చూపిస్తున్నారు. బుక్స్‌లో కనిపిస్తోంది కానీ, భూమి మీద లేదు. కరణంగారి కాకి లెఖ్ఖల లాగా ఉంది. ఒక కరణంగార్ని కలక్టర్ గారు గ్రామంలో ఎన్ని కాకులు ఉన్నాయని అడిగితే ఆయన నాలుగువేలు ఉన్నాయని చెప్పాడు, లెఖ్ఖించగా, రెండు వేలే ఉన్నాయని కలక్టర్ అంటే, మిగిలినవి మేతకు వెళ్లాయని అన్నారు. ఎక్కువ వస్తే, ఇటు చూడండి కాకుల ఇక్కడకు వచ్చాయనట్లు చెపుతూరు. ఇరిగేషన్ పొటెన్షియల్ క్రింద ఈ ప్రభుత్వం మాకు అందజేసిన రికార్డులు కాకుల లెఖ్ఖల్లాగా ఉన్నాయి. బడ్జెటు ప్రసంగంలో ఫైనాన్స్ మినిస్టర్ గారు చాలా గొప్పగా చెప్పారు. పేజీ 6 లో పైన ఉన్న రెండు లైన్స్‌లో 'శాతం' అని ప్రింటు పడలేదేమో, కంప్యూటరీకరణ ఎట్లాఉందో, ఏమో కానీ శాతం పడలేదు. హై టెక్ ప్రభుత్వం ఇది. హై టెక్నాలజీతో బాగా ప్రింట్ కావాలి. కానీ ' శాతం ' అని పడలేదు.

2002-03వ సంవత్సరలో సేద్యపు నీటి రంగానికి 15.87 శాతం ప్రణాళిక నిధులు కేటాయంచగా 2003-04 సంవత్సరానికి 16.54 శాతానికి పెంచడం జరిగిందని గొప్పగా చెప్పారు. మంత్రి గారు గతాన్ని పరిశీలించుకోవాలని కోరుతున్నాను.
మ. 12.00

అధ్యక్షా, గతంలో మొదటి పంచ వర్ష ప్రణాళిక 1951-56 వరకు 22.59 శాతం ఉంది. రెండవ పంచ వర్ష ప్రణాళిక 1956-61 లో 30.46 శాతం ఉంది. మూడవ పంచ వర్ష ప్రణాళిక 1961-66 లో 26.40 శాతం వుంది. మూడు వార్షిక ప్రణాళికలు అంటే 1966 నుంచి 1969 వరకు 20.43 శాతం వుంది. నాలుగవ పంచ వర్ష ప్రణాళిక లో 1969-74 లో 21.96 శాతం, 5 వ పంచ వర్ష ప్రణాళికలో 1974-78 లో 28.08 శాతం, 6 వ ప్రణాళికలో 26.17 శాతం నిధులు ఇంత శాతం నిధులు కేటాయిస్తూ వుంటే, ఇప్పుడు పాయింట్ ఫైవ్ శాతం కేటాయించారు. చాలా బ్రహ్మాండంగా కేటాయించామంటున్నారు. నేను మీకు దీనిని పంపించాను. 1957-58 వరకు 1982-83 సంవత్సరం వరకు రాష్ట్రానికి రెవిన్యూ రిసీట్స్ అంటే మొత్తం 26 సంవత్సరాలకు రెవిన్యూ రిసీట్స్ రూ. 12,346 కోట్లు అందులో 1957 నుంచి 1983 వకు బడ్జెగ్ 1,395 కోట్లు కేటాయించారు. ఎక్స్‌పెండిచర్ రూ. 1,467 కోట్లు అంటే బడ్జెట్ 100 కోట్లు ఎక్కువ ఖర్చు పెట్టారు. ఇది జూన్ బడ్జెట్‌లో. ఆ దినం నేను చెబితే మైసురా రెడ్డి గారు కాంగ్రెసు పార్టీని సమర్థిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యుడు కాబట్టి అలా చేశారు అంటున్నారు. ఇది చెప్పింది నేను కాదు. 1985 వ సంవత్సరంలో ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి ఐన తర్వాత జిల్లా ఇరిగేషన్ మొదలు పెట్టారు. అది మొదలు పెట్టింది మీరే. దానిని నేను చదివి వినిపిస్తాను. కేవలం రూ 12,342 కోట్ల రెవిన్యూ రిసీట్స్ వసూలు చేశారు. సేల్స్ టాక్స్, మోటర్ వెహికల్ సేల్స్ టాక్స్, ఎక్సైజ్ టాక్స్ , గ్రాంట్ ఇన్ ఎయిడ్ వీటన్నింటి ద్వారా వచ్చిన సెంట్రల్ సేల్స్ టాక్స్ నుంచి మొత్తం రెవిన్యూ రెసీట్స్ 26 సంవత్సరాలకు రూ. 12,342 కోట్లు అయితే అందులో ఇరిగేషన్‌కు ఎలకేట్ చేయబడిన ఎక్స్‌పెండిచర్ రూ. 1,457 కోట్లు . ఈ చిన్న బడ్జెట్‌లో ఏ విధంగా ప్రాజెక్టులను నిర్మాణం చేశారో ఒకసారి ఆలోచించండి. ఇది మేము వేసిన పుస్తకం కాదు. 1985 వ ఀసంవత్సరంలో రామారావు గారు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నపుడు వేసిన పుస్తకం . అందులోనే రాశారు. ఇది గవర్నమెంట్ పుస్తకమే, ప్రయివేట్ పుస్తకం కాదు. The ultimate irrigation potential. ఈ ప్రాజెక్టులన్నీ నిర్మాణం చేశారని వారు చెప్పారు. Under these five year plans many multipurpose major, medium and minor irrigation schemes have been taken up in the State. Notables among them are the following. Tungabhadra Low Level Canal, Tungabhadra High Level Canal Stage-1 and II, Rajolibanda Diversion Scheme, Kadam Project on Kadam river, Praksam Barrage to replace the breached Krishna Anacut, Nagajuna Sagar Project on Krishna river, Sriramsagar Project on Godavari River, Vamshadara Stage-I across Vamshadara river, Godavari Barrage to replace Dawaleswaram Anacut, Somasila Project across Penna river, Eleswaram Reservoir Project, Srisailam Project...... అప్పుడు ముఖ్యమంత్రి గా రామారావు గారు ఉన్నారు. తర్వాత ఇరిగేషన్ పొటెన్షియాలిటీ గురించి చెప్పారు. " The ultimate irrigation potential major and medium irrigation schemes for the State as a whole has been assessed as 6480.00 lakh hacs. taking into account the potential created from pre-plan schemes. The total potential created as a result of the projects executed during first to fourth plans is 2563 million hacs. upto the end of Fourth Plan. In the Fifth Plan one Major and 16 new Medium Irrigation projects and during Sixth Plan Five Major and 23 Medium Irrigation Projects have been included. Thus the total irrigation potential created by the end of the Sixth Plan including Pre-Plan Potential targeted to 3059 million hacs. అని చెప్పారు. ఈ ఫిగర్స్ చూస్తే అంత చిన్న బడ్జెట్‌లో ఇంత పెద్ద ప్రాజెక్టులను నిర్మాణం చేసే అత్యధిక ప్రాధాన్యత ఇరిగేషన్ రంగానికి ఇచ్చారు. ఈ నాడు ప్రాజెక్టుల నిర్మాణం చూస్తే అది తెలుస్తుందని తెలియజేస్తున్నాను. ఈ రోజు పరిస్థితి ఎలా వుందో చూడండి. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో ఎక్కడ ఏ ఆందోళన జరిగినా, ఎక్కడ ఎవరు ఏ ప్రాజెక్టు అడిగినా బ్రహ్మాండంగా మంజూరు చేస్తున్నారు. ఏమి ప్రాజెక్టులంటే ఎత్తిపోతల పథకాలు. హంద్రీ - నీవా సుజల స్రవంతికి 1989 వ సంవత్సరంలో రామారావుగారు ఫౌండేషన్ వేశారు. తర్వాత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు గారు కూడా శంకు స్థాపన చేశారు. మూడు సంవత్సరాల కాలంలో 3 లక్షల ఎకరాలలో నీటిపారుదల సౌకర్యాలు కల్పించేందుకుగాను ఇద్దరు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేశారు. చివరకు 5 టిఎమ్‌సిల నీటికి కుదించి

ఈ ప్రాజెక్టు ఫేజ్ – 1 హంద్రీ నివా అని మంచి నీటి పథకంగా మార్చారు. బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి మహబూబ్‌నగర్ జిల్లాలో 13.12.1995 లో శంకుస్థాపన చేశారు. ఇంతవరకూ గడ్డిపోచ కూడా తీశారో లేదో తెలియదు. మా లీడరు గారు చెట్లు నాటారు. 23.12.1997న మంజూరు చేశారు. 27 వేల (క్యూసెక్స్‌కు) కుదించారు. అక్కడ కూడా చెట్లు నాటారు. చెట్లు వున్నాయో చచ్చిపోయాయో తెలియదు. పనులు మాత్రం జరగడం లేదు.

( ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

మీరే చంపేసి వుంటారు. ఎందుకంటే ల్యాండ్ మార్క్ లేకుండా వుండేందుకు. చెట్లు పెరిగితే పని చేయాల్సి వుంటుంది కదా?

కల్వకుర్తి వద్ద 5.7.1999 సంవత్సరంలో శంకు స్థాపన చేశారు. నీరు 50 వేల (క్యూసెక్స్‌కు) కుదించారు. దేవాదుల ప్రాజెక్ట్‌కు 2001 సంవత్సరంలో శంకుస్థాపన చేశారు. ఇంతకు ముందే చెప్పారు. వ్యాప్‌కోన్ ఇన్వెస్టిగేషన్‌కు పంపారు. వాళ్లు రిపోర్ట్ ఇవ్వాలి. ఆ రిపోర్ట్ ఇచ్చిన తర్వాత సిడబ్ల్యుసి క్లియరెన్స్ ఇవ్వాలి, అది పూర్తి అయిన తర్వాతనే నిర్మాణం చేపడతారు. ఈ పుణ్య కాలం ఈ సంవత్సరంలో అయిపోతుందా? లేదా మళ్లీ మేము వచ్చి చేసుకుంటాము. అంతకంటే తరుణోపాయం లేదు.

( అంతరాయం )

తప్పకుండా ఇస్తాము. సింగూరు లోని జలాలన్నింటినీ ఇరిగేషన్‌కు ఇవ్వకుండా నగరానికి మంచి నీటికి ఇస్తున్నారు. అందువల్ల మా ప్రక్కన కూర్చున్న శ్రీనివాస్ గారు మునిగి పోతున్నారు. అలా జరుగుతోంది కాబట్టి మీరు దెబ్బ తింటున్నారు. మీకు నీరు ఇస్తామన్నారు. కాబట్టి అలీసాగర్ గుత్పా పాడు లో జూన్ 1999 లో ఎన్నికలకు ముందు 90 వేల ఎకరాలకు నీరు ఇచ్చే విధంగా ప్రాజెక్టు కోసం శంకుస్థాపన చేయడం జరిగింది. శాంక్షన్ చేశారు. గోదావరి నుంచి ఎత్తిపోతల ద్వారా ఆయకట్‌కు నీరు ఇస్తామన్నారు. ఇది ఎత్తి పోతల పథకం . ఇవన్నీ డ్రౌట్ ప్రోన్, బ్యాక్ వర్డ్ ప్రాంతాలలో ఇరిగేషన్‌కు అన్యాయం అవుతున్నాం, కరువుకు ప్రతి సంవత్సరం గురి అవుతున్నామని ఆ ప్రాంతాల వారు అంటే ప్రాజెక్టులకు పునాది వేశారు. అందులోనూ ఇవి ఎత్తిపోతల పథకాలు. అంతేగానీ ఇవి గ్రావిటీ మీద వుండేవి కావు. నేను మీ ద్వారా మంత్రి గారిని దాదాపు ఎపిఐడిసిలో మైనర్ ఇరిగేషన్ తీసుకోవడానికి ఒక కార్పొరేషన్ వుంది. 4 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేశారు. ఇప్పుడు అది 4 వేల ఎకరాలు కూడా లేవు. ప్రభుత్వం మెయిన్టేన్ చేయలేక రైతులకు హ్యాండోవర్ చేసింది. రైతులు కూడా దానిని చేసుకోలేక పోయారు. ఇవన్నీ చాలా చిన్న స్కీమ్స్. 50, 100, 200, 500, 1000 ఎకరాలు మాత్రమే వారికి వుంటాయి. కానీ ఐడిసి స్కీమును ప్రభుత్వం చేయలేక రైతులకు ఇవ్వడం జరిగింది. వాటిని రైతులు కూడా రన్ చేసుకోలేక పోయారు. అందువలన డీఫంక్ట్ అయ్యాయి. మరి అటువంటి స్కీమ్స్‌ను రిజెనరేట్ చేయలేదు. ఇక పథకాలు పెద్దవి 50 వేలు, 90 వేలు, లక్ష, 2 లక్షలు, 3 లక్షల ఎకరాలు భూమి ఒక్కొక్క ఎత్తిపోతల పథకంలో ఉన్నాయి. ఈ రోజు మీ లీడర్ ఉచిత విద్యుత్ ఇవ్వమంటే ఇవ్వలేను. ఇచ్చే పరిస్థితి లేదు. రాష్ట్రం భారంతో కుంగి పోతున్నది అంటున్నారు. మరి ఈ స్కీము ఎలా చేయగలుగుతారు? ఇక్కడ సాధ్యాసాధ్యాలను గురించి చర్చించడం లేదు. మీరు పెట్టిన పథకాల గురించే అడుగుతున్నాను . సమస్య ఉచిత విద్యుత్తును వ్యవసాయదారులకు ఇస్తే రాష్ట్రం కింద పడుతుంది. బరువు మోయలేదు అని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. అటువంటి వారు. విద్యుత్ అవసరాలకు చిన్నవి 5 లేక 10 హార్స్ పవర్ మోటార్స్‌కు ఇవ్వలేనపుడు లక్షలాది ఎకరాలకు నీటిని పారించే ఈ ఎత్తి పోతల పథకాలకు మీరు ఇవ్వమంటే ఇస్తారా? ఇవ్వగలరు అనుకోవాలా? నమ్మమంటారా? మంత్రి గారూ చెప్పండి. ఒక్కొక్క స్కీము మెయిన్టేన్ చేయడానికి దాదాపు రూ. 70 కోట్లు

లేక రూ.90 కోట్లు లేక రూ. 100 కోట్లు అవసరం . మరి విద్యుత్ చార్జీలు చాలా అధికంగా వున్న ఈ ఎత్తి పోతల పథకాలకు మీరు ఇవ్వగలరా?

ను.12.10

ఇవ్వలేకపోతే రైతు మీదనే భారం మోపుతారా, రైతు మీదనే భారం మోపినప్పుడు ప్రభుత్వం ఉంటుందా? ప్రభుత్వం చెల్లించవలసిన ఏమి మెడాలిటీస్ ఫిక్సు చేశారు. పథకాలకు నిధులు కేటాయించుకున్నారు ఖర్చు పెట్టడం లేదు 8,9,10 సంవత్సరాలు అవుతున్నాయి. ఏమి మెడాలిటీస్ ఫిక్సు చేశారు. గ్రావిటీ స్కీమ్ ప్రకారం వెట్‌కి ఎకరానికి 200 రూపాయలు ఉంటుంది. ప్రాజెక్టుల క్రింద నీటి తీరువా ఖరీఫ్‌కి అయితే 100 రూపాయలు ఒక ఎకరానికి వసూలు చేస్తున్నారు, రబికి ఎకరానికి 150 రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం వారు ఏమి మొడాలిటీస్ ఫిక్సు చేశారో నాకు అయితే అర్థం కావడం లేదు. ఒక చాగల్ నాడు స్కీమ్ తీసుకున్నారు 2003-04 డిమాండ్సులో చూపించారు. ఈ స్కీమ్‌లో మీరు " It is proposed to have contribution of Rs.3000/- per acre as the beneficiary's share for execution of the scheme because the scheme was estimated Rs.70-00 crores. " మూడు వేల రూపాయలు బెనిఫిషరీ దగ్గర వసూలు చేస్తారు. ప్రత్యేకంగా ప్రయివేటు అంచనాలు ప్రకారం ఎకరానికి నీరు ఇవ్వాలంటే వెయ్యి, రెండు వేల రూపాయల వరకు అవుతుంది. ఈ స్కీమ్ ద్వారా నీరు ఇవ్వాలంటే మూడు వేల రూపాయలు అవుతుందని సాంకేతిక నిపుణులు అంటున్నారు. నిజంగా నీటిపారుదల గ్రావిటి క్రింద ఉండే చోట 100, 150 రూపాయలు వసూలు చేస్తూ వెనుకబడిన ప్రాంతాలలో ఎత్తిపోతల పథకాల ద్వారా ఎకరానికి 2 వేల రూపాయలకు నీరు ఇస్తే రీజనల్ ఫీలింగ్సు రావా? అసమానతలు వస్తాయి, ప్రజలు ఆందోళన చెందుతారు కదా? న్యాయంగా ఒక మారు ఆలోచన చేయమని కోరుతున్నాను. వీటి అన్నిటిని బట్టి వివాదాలకు దారి తీస్తాయి, ఈ రాష్ట్ర సమగ్రతకు ఇబ్బంది అవుతుంది. ఎత్తిపోతల పథకాలు కాదు, ఎత్తుకుపోయే పథకాలు నీవు ఏమి బాధపడకు రాష్ట్ర సమగ్రత దెబ్బతినదు సమగ్రంగానే ఉంటుందని ఒక మిత్రుడు అంటున్నారు. మా ప్రాంతంలో గాలేరు నగరి ప్రాజెక్టుకోసం పాద యాత్రలు, నిరాహారదీక్షలు అన్నీ చేశాము. గాలేరు నగరికి 1994 సంవత్సరంలో 100 కోట్ల రూపాయులు మంజూరు చేసి పనులకు టెండర్లు కూడా పిల్చారు. కొన్ని టెండర్లు ఫైనలైజ్ చేసి కాంట్రాక్టర్లకు పనులు కూడా అప్పచెప్పారు. కొన్ని అయితే టెండర్ల దశలో ఉన్నాయి. 1994 సంవత్సరంలో వీళ్లు అధికారంలోకి రాగానే ఆఘమేఘాల మీద టెలిగ్రామ్ ఉత్తర్వులు ఇచ్చి నిలబెట్టారు. నేను ఏమి ఊరకే చెప్పడం లేదు నా దగ్గర రికార్డు వుంది. ప్రభుత్వం ఈ పనులను వెంటనే నిలుపుదల చేయమని టెలిగ్రామ్ ఆదేశాలు ఇచ్చారు. 1996 సంవత్సరంలో పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ లబ్ధికోసం గండికోట ప్రాజెక్టుకు ముఖ్యమంత్రిగారు వచ్చి శంఖుస్థాపన చేశారు. 3.25 లక్షల ఎకరాలకి సంబంధించి ముద్దు పేరు ఫేజ్ 1 ప్రోగ్రాము పెట్టి 68 వేల ఎకరాలు తీసుకుంటామన్నారు ఇప్పుడు 30 వేల ఎకరాలకు కుదించినారు. బడ్జెటులో ప్రతి సంవత్సరం 17, 20 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు పుస్తకాల్లో అయితే వుంది మాయం కాదులే బడ్జెటు వుందని మేము అనుకుంటాము. ఈ సంవత్సరం వచ్చేసరికి ఆయకట్టు 3.25 లక్షల ఎకరాల్లో ఫేజ్ 1 అని ముద్దు పేరు పెట్టి 30 వేల ఎకరాలకు తెచ్చారు. 17, 20 కోట్ల రూపాయల బడ్జెటును 2 కోట్ల రూపాయాలకు తెచ్చారు. పంచపాండవులు మంచంకోళ్లలాగా మాయమయ్యేటట్లు వచ్చే సంవత్సరం డిమాండులో కనబడదు. ఇంత ఘోరంగావుంది, మీ గ్రావిటి ద్వారా స్కీమ్, ఈ మాదిరి చేస్తే ఎట్లా? అట్లాగే ప్రకాశం జిల్లాలో వెలుగొండ స్కీమ్ 7-3-1996లో శంఖుస్థాపన చేశారు. రెండుసార్లు ఎంపి ఎలక్షన్సు, ఒకసారి ఎంఎల్ఏ ఎలక్షన్, రెండు మున్సిపాలిటీ ఎలక్షన్సును కూడా వదలలేదు. మీరు మా అభ్యర్థులను గెలిపిస్తే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పి ఎన్నికల వాగ్దానాలు చేశారు. అక్కడ ఒక్క గడ్డిపోచ కూడా తీసివేసిన పాపాన పోలేదు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు స్టేజి 1, 1983 నుంచి ప్రతి సంవత్సరం 30,40 కోట్ల రూపాయలు ఇచ్చి వుంటే 4,5 సంవత్సరంలో ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేది. కాని అట్లానే పెట్టారు వరల్డు బ్యాంక్ లోన్సు అంటారు ఇప్పుడు అది 1500 కోట్ల రూపాయలకు పెరిగింది. మళ్లీ ఏఐబిపి క్రింద డబ్బులు పెట్టినారు, డబ్బులు పెట్టిన కాని చివరకు ఏమి అవుతుంది కనీసం మూడు జిల్లాలో బాసర పరిసర ప్రాంతాలలో కూడా ఇన్ని రోజులైనా ఆర్ అండ్ ఆర్ ప్రోగ్రాము తీసుకోలేదు. తరువాత ఫ్లడ్ ఫ్లో కెనాల్ 1994 సంవత్సరంలో మొదలు పెట్టడం జరిగింది. ఇంతవరకు

భూసేకరణ చేయలేదు. రెగ్యులేటరీ ఈ సంవత్సరం మొదలు పెడతామని అంటున్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ అట్లానే వుంది. స్టేజి 2 ఎస్ఆర్ఎస్పి ప్రోగ్రాము కూడా అది మళ్లీ శంఖుస్థాపన చేశారు. తిరుమలగిరి తీసుకొనిపోయి నల్గొండ జిల్లాలో ఎన్నికల ముందు ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేశారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ అయినా పూర్తి కావాలి, దేవాదులైనా పూర్తి కావాలి అది కాదు, ఇది కాదు. వెనుకబడిన ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యం ఇటివంటి పరిస్థితి ఉన్నది. వంశధార ప్రాజెక్టు స్టేజి 2, ఛైర్మన్‌గారూ, ఛైర్మన్ ఉద్దేశించి అది మీ ప్రాంతం, ఖర్చు 750 కోట్లరూపాయలు, దీనికి డిస్‌ప్యూట్సు, 116 ఎకరాలు ఫారెస్టు ల్యాండ్ ,ఫ్లడ్ ఫ్లో ప్రొటక్షన్ రెండు ఇస్యూస్ ఉన్నాయి. 10-6-1992లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఒరిస్సా ముఖ్యమంత్రి చర్చలు జరిపి బడ్జెటు కూడా పెడతామన్నారు. 116 ఎకరాలు కూడా హ్యాండ్ఓవర్ చేస్తామన్నారు. ఏమి జబ్బువచ్చిందో కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటర్‌స్టేట్ డిస్‌ప్యూట్ అయ్యేది కాదు పోయేది కాదు మేమే చేయగలమని చెప్పి ఫేజ్ వన్ ఆఫ్ ఫేజ్ 2 అని ముద్దు పేరు పెట్టి కేటాయించి నిధులు చూసుకున్నారో లేదో 2001-02లో 14 కోట్ల రూపాయలు నాబార్డు క్రింద ఫేజ్ IV ప్రపోజ్ చేశారు. 2002-03లో 19 కోట్ల రూపాయలు నాబార్డు క్రింద పెట్టారు. 2003-04 వచ్చే సరికి ఎఐబిపి క్రింద పెట్టారు. నాబార్డు స్కీమ్ క్రింద ఎఐబిపి అని చెప్పి నిజంగా ఇది పూర్తి చేసేదానికా లేక మాయమాటలు చెప్పే దానికా, బడ్జెటులో మాకు చూపించే దానికా వట్టి అంకెల గారెడా చెప్పి మీ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని నేను చాలా రోజులుగా చూస్తున్నాను. ఇతర రాష్ట్రాలతో మాట్లాడాలంటే చాల బాధకరంగా వుంటుంది. సొమ్ముపోయినట్లుగా ఫీలు అవుతారా? పాపం ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తాహతు లేదు అనుకుంటున్నారేమో? మేము ప్రధాన మంత్రితో మాట్లాడుతాము, బిల్‌క్లింటన్, Bill Gates అయితే మాట్లాడుతాము ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన స్థాయికి చాలారనుకున్నారేమో నాకు అయితే అర్ధం కావడం లేదు. ఎందుకంటే మొన్న చూశాను మంచి నీళ్ల కోసం మంత్రిగారు వారితో మాట్లాడినారు, 2,3 సార్లు మంత్రిగారు పోయివచ్చిన తరువాత మళ్లీ ఏదో చెక్ పంపించామని అన్నారు. చెక్ దేనికి పంపించారు? జూరాల ప్రాజెక్టులో 6 టిఎంసిల నీరు స్టోర్ చేస్తున్నారు. కర్నాటలో భూసేకరణ జరగలేదు.,భూసేకరణ జరగలేదని వారు ఒప్పుకోరు. భూములు ముంపుకు గురౌతాయి కాబట్టి 6 టిఎంసిల జలాశయ నిర్మాణం కోసం పాలమూరు ఏరియా వెనుకబడిన ప్రాంతంగా ప్రసిద్ది చెందింది కాబట్టి ఆ ప్రాంతానికి 6 టిఎంసిల నీరు నిల్వ చేసుకుంటారు. 4 సంవత్సరాల నుంచి చెక్ పంపించే వీలు లేకనా? భూసేకరణ జరగక ,6 టిఎంసిలు నీరు స్టోర్ చేసుకుంటున్నారు అందుకు మీరుఅడ్వాన్సు రూపంలో చెక్ పంపితే అది మంచినీరు కొంటున్నామని పత్రికల్లో రాసుకున్నారు. నాలుగు గోడల మధ్య కూర్చొని గుమ్మను మాట్లాడుకొని తెచ్చుకోవలసింది. అక్కడ ప్రజానీకం ఉంటారు, ఇక్కడ ప్రజానీకం ఉంటారు, ఇద్దరి సమస్యలు దృష్టిలోపెట్టుకొని సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలి. దౌత్య పూరితంగాచేసుకోవాలి అటువంటివంటి ఉంటాయి దౌత్యం అంటే , ఫోనులో మాట్లాడుకోవడం , ఎవరైనా పలుకుతారా? మీరు చీటికి మాటాకి ఆల్ పార్టీ మీటింగ్ అని మమ్ములను పిలుస్తావుంటారు. ఏ చిన్న విషయం వచ్చినప్పుడు పిలుస్తారు. ఇటువంటి విషయాలలో మంత్రిగారు ఆల్ పార్టీ డెలిగేషన్ తీసుకనిపోయి వుంటే బాగుండేది. అక్కడ అన్నీ పొలిటికల్ పార్టీ వాళ్లు ఉన్నారు, మన పార్టీ వాళ్లు అడుగుతున్నారని వారు పార్టీ వాళ్లకు నచ్చచెప్పుకొని విమర్శలకు తావులేకుండా పోయి మంచినీరు లభ్యం అయివుండేది కదా?

మ.12.20

ఆ పనిచేయలేదు. ఏదో దౌత్యం తెలియని వ్యక్తులమాదిరిగా కనపడుతున్నారుగాని సీజన్డ్ అడ్మినిస్ట్రేటర్స్ మదిరిగా కనపడటంలేదు. రీజనల్‌పార్టీ కాబట్టి ఆ స్థాయికి ఎదగలేదని నా అనుమానం. నేషనల్ అవుట్‌లుక్ లేదు, అవగాహన లేదు. కేవలం ఇక్కడ ఏవిధంగానైనా ఈ సమస్యపై రాజకీయలబ్ది పొందాలనేగాని ఈ రాష్ట్రాభివృద్ధిగురించిగాని, సంక్షేమంగురించిగాని తపనగాని, నేషనల్ కాన్‌సెన్సస్‌గాని లేదేమోనని ఈ విషయం గమనించిన తరువాత నాకు అన్పిస్తుంది. ప్రక్కన వంశధారం ఉంది. ఆ ముఖ్యమంత్రిగారు మా ముఖ్యమంత్రిగారు కాదు. వంశధార విషయంలో వారితోనైనా మాట్లాడి ఉండవలసినది. అదీ జరగలేదు.

ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ ఉన్నది. కొందరు సాంకేతిక నిపుణులు నాకు చెబుతున్నారు. దేవాదుల ప్రాజెక్ట్ పెట్టారు. చాలామంది తెలంగాణావాసులు అది ఉపయోగపడుతుందా, లేదా అనే అనుమానం వ్యక్తంచేస్తున్నారు. అదికాకుండా ఇచ్చంపల్లి క్రింద ఆముదాలపల్లివద్ద ఎఫ్.ఆర్.ఎల్. 105 పెట్టేవిధంగా జలాశయం నిర్మాణం చేసినట్లయితే ఇతర రాష్ట్రాలలో ఎంతో కొంత తక్కువ ముంపే ఉంటుంది కాబట్టి దానిని మీరు పరిశీలించండని ఈ విషయం మీవద్దకు పంపిస్తున్నాను. ఇతర రాష్ట్రాల వారితో మాట్లాడి ముంపును తగ్గించుకోవటానికి ప్రత్యామ్నాయాలను వెతకటమో, కొంత విద్యుచ్ఛక్తి వారికి ఇవ్వటమో వంటి సౌలభ్యకరమైన పరిష్కారం చేసుకుంటే మంచిది. దేవాదుల ఎత్తిపోతల, ఎత్తిపోయే పథకం మాదిరిగా కాకుండా ఇక్కడ గ్రావిటీ ఉంటుంది. గోదావరీ జలాలను కృష్ణానదిలోకి మళ్లించటానికి వీలుంటుంది, తెలంగాణాప్రాంతంలో ఇరిగేషన్ సౌకర్యం వస్తుంది, నాగార్జునసాగర్‌క్రింద ఇరిగేషన్ సౌకర్యం వస్తుంది. 300 టి.ఎం.సి.ల నీరు వాడుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు కృష్ణానదినుండి కొంత నీరు ఇవ్వటానికి అవకాశం ఉంటుందని కొందరు సాంకేతిక నిపుణులు తయారుచేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో, మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడటానికి అవకాశం ఉంది. ముంపు చిన్నగా ఉంది కాబట్టి ఎవరైనా ఒప్పుకుంటారు. అదీ కూడా అటవీ ప్రాంతంలో ముంపు ఉంది కాబట్టి ఒప్పుకోవటానికి ఎక్కువ అవకాశం ఉన్నది. అటువంటి పనులు చేస్తే ప్రజల్లో మంచి పేరు వస్తుందిగాని కేవలం రాజకీయలబ్ధి కోసం దేవాదులవంటి ప్రజలను మభ్యపెట్టే పథకాలవల్ల ఈ ప్రజలకు న్యాయం జరుగుతుందా? వీరికి ఇంకొక జబ్బు ఉన్నది. వీరు చేయరు, ఎవరైనా చేస్తామంటే ఒప్పుకోరు. మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కర్ణాటక ముఖ్యమంత్రి వీరేంద్రపాటిల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శరద్‌పవార్‌లతో తిరుపతి, మైసూర్, మహాబలేశ్వరంలలో మూడు సమావేశాలు ఏర్పాటుచేశారు. దాంట్లో కాంట్రవర్సీ, కన్‌ఫ్యూజన్ క్రియేట్‌చేసి ఆయనకు పిచ్చి ఎక్కేట్లు చేశారు. నావల్ల కానే కాదని ఆయన వదిలేశారు. ఆయన్ను ఆవిధంగా హెరాస్ చేశారు. మీరు అధికారంలోకి వచ్చారు కదా ! మరి మీరైనా చేయండి. ఆ రోజు చేసిన స్పీచ్ ఒకసారి వినండి, మరలా తెప్పించుకుని చదువుకోండని మంత్రిగారిని కోరుతున్నాను. కాని ఆ పనిచేయలేదు.

దేవగౌడను ప్రధానమంత్రిగా చేశారు. మీకు దూరదృష్టి లేదా? విజన్ 2020 అంటారు, 20 ఏళ్లకు పథకాలు వేస్తామంటారు. 20 ఏళ్లు మీరు అధికారంలో ఉంటారా? మీకు అంత దూరదృష్టి లేదా? కర్ణాటక ప్రభుత్వంతో మీకు సేద్యపు నీటి గొడవలు ఉనాయి. ఆ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తిని తీసుకెళ్లి మీరు ప్రధానమంత్రిని చేశారు. ఆయన్ను ప్రధానమంత్రిని చేస్తే ఆల్‌మట్టి కాంట్రవర్సీ అయి కూర్చున్నది. అప్పుడైనా కొంచెం కూర్చుని మాట్లాడుకోవద్దా? మీరే ప్రధానమంత్రిని చేశారు. వారితో కనీసం మాట్లాడుకోవటంగాని, సామరస్యపూర్వకంగావెళ్లి సమస్య పరిష్కారం చేసుకునే బదులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. వీరు వెళ్లారని వారు, వారు వెళ్లారని వీరు కోర్టులకు వెళ్లారు. సుప్రీంకోర్టులు దాఖలు చేసిన అఫిడవిట్, అన్నీ పరిశీలించాను. జడ్జిమెంట్ కూడా చూశాను. మన పరిస్థితి ఎక్కడకు వచ్చిందంటే............ సామెతలు చెబితే కయ్యిమని లేస్తారు. సామెతలను కూడా తీసుకునే సామరస్యం అవతలి సభ్యులకు లేదు. నేను చెప్పేది సామెత మాత్రమే. ఇది ఎవరినీ ఉద్దేశించి కాదు. ''మూతికి మీసాలు పోయినప్పటికీ మచ్చు దెబ్బలు తప్పలేదు'' అన్నట్లు పరిస్థితి ఉన్నది. కృష్ణా జలాలమీద కర్ణాటక, మహారాష్ట్ర, మనవారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. మన పరిస్థితి ఎక్కడకు వచ్చిందంటే ''కుడితిలో పడిన ఎలుక'' చందాన తయారైనది. ఈ సమస్యలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ''ముందుకు వెళితే నుయ్యి వెనుకకు వెళితే గొయ్యి'' అన్నట్లు తయారైనది. మేము అప్పటికే అవన్నీ ఆలోచన చేసి దూరదృష్టితో చెప్పాము. ప్రతిపక్షంలో ఉన్నాము. ప్రతిదానికి విమర్శ చేయకూడదనే ఉద్దేశ్యంతోనే చెప్పాము. ఇది ప్రజానీకానికి సంబంధించిన సమస్య, రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన సమస్య, రాష్ట్ర శ్రేయస్సుకు సంబంధించిన సమస్య, వెనుకబడిన ప్రాంతాలకుసంబంధించిన సమస్య, రాష్ట్ర సమగ్రతకు సంబంధించిన సమస్య కాబట్టి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోమని, ఆవిషయంలో మా సహకారం ఖచ్చితంగా ఉంటుందని చెప్పాము. మూడు, నాలుగు మాసాలు దానిని నానబెట్టి, నీళ్లను టెస్ట్ చేస్తున్నామని చెప్పి, ఏదో ఒక కారణం చూపుతూ, మంచినీరే ఇవ్వకపోతే ఈ నీరు ఇస్తారా అంటూ మరలా క్రొత్తగా ట్రిబ్యునల్‌కు వెళ్లారు. దీనికి బాధ్యులు ఎవరు? ఈ ట్రిబ్యునల్‌వల్ల ఈ రాష్ట్రానికి నష్టమంటూ జరిగితే దానికి నూటికి నూరుపాళ్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని మీద్వారా తెలియచేస్తున్నాను.

వాటర్ యూజర్స్ అసోసియేషన్ అని పెట్టారు. ఒక యాక్ట్ పాస్ చేశారు. తరువాత రూ.206 కోట్లు ఆర్భాటంగా ఖర్చుపెట్టారు. ఈ డబ్బు అంతా ప్రపంచబ్యాంక్‌వద్దనుండి తెచ్చుకున్నారు. ప్రపంచబ్యాంక్‌నుండి తెచ్చింది తినడానికే సరిపోయిందిగాని, దుర్వినియోగమైనదిగాని అమలుజరిగిన పాపాన ఎక్కడా పోలేదు. ఇట్లా మీరు డబ్బు అప్పులు తేవడం ఎందుకు, ఇట్లా ఖర్చుపెట్టటం ఎందుకు? దీనివల్ల నిధులు దుర్వినియోగం అవుతున్నాయని మీకు మనవిచేస్తున్నాను. వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పదవికి ఎంత ఆర్భాటం చేశారంటే అదేదో ఎమ్.ఎల్.ఏ. పదవికి నిలబడినంత ఆర్భాటం చేశారు. ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టటం 1973, 1974 రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం కాదా? ఇటువంటి సంస్థలు నెలకొల్పటం పంచాయితీ గ్రామ సర్పంచ్ విధుల నిర్వహణకు ఆటంకం కాదా? కేవలం వరల్డ్‌బ్యాంక్ చెప్పింది, షరతు విధించిందని ఆ కమిటీస్ ఫామ్ చేసి చేశారు. ఈనాడు ఆ కమిటీలు ఏమయ్యాయి?

నీరు–మీరు క్రింద రూ.1650 ఖర్చుచేశారు. ఆ డిపార్ట్‌మెంట్‌ను చూస్తే నవ్వు వస్తుంది. అందులో అటవీశాఖకు రూ.182 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.332 కోట్లు, దేవాదాయశాఖకు రూ.68 కోట్లు కేటాయించారు. నీరు–మీరుతో పాపం దేవునికి ఏమి పనో నాకు అర్థంకావటంలేదు. అదేవిధంగా నీటిపారుదల శాఖకు రూ.768 కోట్లు, మునిసిపాలిటీలకు రూ.23 కోట్లు కేటాయించారు. ఇవి నేను స్టడీ చేశాను. ఎప్పుడు వర్షంపడితే అప్పుడు గ్రౌండ్ వాటర్ పెరుగుతుందిగాని, నీరు–మీరువల్ల 1% కూడా గ్రౌండ్‌వాటర్ పెరిగినట్లు ఎక్కడా దాఖలాలు లేవు. గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంట్‌నుండి అంకెలు తీసుకువచ్చాను, కావాలంటే పరిశీలించండి. ఈ డబ్బు అన్ని జిల్లాల్లో ఖర్చుపెట్టారు. అనంతపురంలో 3 డార్క్ ఏరియాస్‌క్రింద డిక్లేర్‌చేయబడిన మండలాలు, 3 గ్రే మండలాలు, మొత్తం కలిపి 6 మండలాలు ఉన్నాయి. అదేవిధంగా కడపలో 8 డార్క్ ఏరియాస్‌క్రింద డిక్లేర్‌చేయబడిన మండలాలు, 4 గ్రే మండలాలు, మొత్తం కలిపి 12 మండలాలు, చిత్తూరులో 4 డార్క్ ఏరియాస్‌క్రింద డిక్లేర్‌చేయబడిన మండలాలు, 6 గ్రే మండలాలు, మొత్తం కలిపి 10 మండలాలు, కరీంనగర్‌లో 7 డార్క్ ఏరియాస్‌క్రింద డిక్లేర్‌చేయబడిన మండలాలు, 3 గ్రే మండలాలు, మొత్తం కలిపి 10 మండలాలు, నల్గొండలో 12 డార్క్ ఏరియాస్‌క్రింద డిక్లేర్‌చేయబడిన మండలాలు, నిజామాబాద్‌లో 15 డార్క్ ఏరియాస్‌క్రింద డిక్లేర్‌చేయబడిన మండలాలు ఉన్నాయి. కనీసం ఇటువంటి డార్క్ ఏరియాస్, గ్రే ఏరియాస్ ఉండే మండలాల్లో అధికాంగా డబ్బు ఖర్చుపెట్టి ఖచ్చితంగా మానిటరింగ్ చేశారా అంటే అదీ లేదు. ఊరూరా చెక్‌డ్యామ్స్ , ఇంకుడుగుంతలు పెట్టి ఈ రాష్ట్ర నిధులు రూ.1650 దుర్వినియోగం చేశారు. దీనిపై ఇక మేము ఏమిచెప్పాలి? వెంగళరావుగారి కాలంలో 20 మధ్యతరహా ప్రాజెక్ట్‌లు తెచ్చారు. 1985లోని పుస్తకంలో కూడా ఆ ప్రాజెక్ట్‌ల పేర్లన్నీ వ్రాశారు. ఇంకా 5 సంవత్సరాలు మేము ఉండి ఉంటే అవన్నీ కంప్లీట్ చేసి ఉండేవారము. ఇరిగేషన్ పొటెన్షియల్ కూడా క్రియటే అయి ఉండేది. అప్పటినుండి ఇప్పటివరకు మూలనపడ్డా ఇప్పుడు నాబార్డ్, ఎ.ఐ.బి.పి.ల క్రింద పూర్తిచేసి, అప్పు తెచ్చి పూర్తిచేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎవరో ఒకరు ఇరిగేషన్‌శాఖగురించి పేపర్లో వ్రాశారు. రోజుకు రూ.15 కోట్లు విలువచేసే మద్యం అమ్ముతున్నారని, అదేవిధంగా రోజుకు 15కోట్ల లీటర్ల త్రాగునీరు అవసరమౌతోందని, లీటరు రూపాయి చొప్పున వేసుకున్నప్పటికీ త్రాగినీటికి కూడా రూ.15కోట్లు అవుతున్నదని, ప్రజలు మద్యంకంటే నీటిని ఎక్కువ రేటుపెట్టి కొంటున్నారని వ్రాశారు.

కనీసం ఈ ప్రాజెక్ట్‌లుపూర్తిచేయటం కూడాలేదు. నాకు ఒక సెక్రటరిగారుచెప్పారు, ఇప్పటి సెక్రటరికాదు. ''ప్రాజెక్ట్‌లు కడితే ఏమి ప్రయోజనం మైసూరారెడ్డిగారూ'' అని వారు అడిగారు. నేను ''ఎందుకని '' అడిగితే ''తెలుగుగంగ ప్రాజెక్ట్ పరిధి ఎన్ని నియోజకవర్గాలు ఉన్నాయి'' అని మరలా వారే ప్రశ్నించారు. ''7, 8 నియోజకవర్గాలు ఉంటాయి'' అని చెప్పాను. ''తెలుగుదేశం గాలి సోకితే ఎన్ని రావచ్చు'' అని అడిగారు. ''వారికి 4 రావచ్చు, కాంగ్రెస్‌కు 3 రావచ్చు'' అని చెప్పాను. ''కాంగ్రెస్ గాలి సోకితే కాంగ్రెస్‌కు 4 వచ్చి తెలుగుదేశానికి 3 రావచ్చు'' అని చెప్పాను. ''అటువంటప్పుడు ఒక్క నియోజకవర్గానికి ఇన్ని వందలకోట్లు ఎం

దుకు ఖర్చుపెట్టాలి సర్'' అని వారు నన్ను ప్రశ్నించారు. ''దీపం'', ''రోష్ని'', ''ఆదరణ'' అని పేర్లుపెట్టి రూ.200 ఖర్చుపెట్టి అధికారంలోకి వచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లమీద ఇంత డబ్బు ఎందుకు ఖర్చుపెట్టాలనే పాలసీలో ఈ ప్రభుత్వం ఉంది. అది దురుద్దేశమని నేను మనవిచేస్తున్నాను.

మ.12.30

ఈ పథకాలన్నీ అప్పులు చేసి అమలు చేశారు. అప్పలు తేకుండా అమలు చేసివుంటే బాగుండేదని నేనంటాను. ఎందుకంటే ఈ రాష్ట్రానికి వచ్చే ఆదాయమంతా ఆ అప్పులు తీర్చేదానికి, వాటిపై వడ్డీలు కట్టేదానికే సరిపోతుంది. ఇక ప్రాజెక్టులు కట్టడానికి మీకు ఎక్కడ వీలవుతుందని అడుగుతున్నాను. ఇక విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే పాపం ఆ మంత్రి గారు పేరుకే విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి. ఆయన పేరుకు పవర్ మినిస్టర్ అయినా పవర్‌లెస్ మంత్రి గారయ్యారు. పవర్ డిమాండ్స్ మీద చర్చ జరుగుతుంటే ఆ మినిస్టర్ గారు లేకపోతే ఎట్లా అధ్యక్షా? అవునులే! ఆయన పవర్‌లెస్ మినిస్టర్ కాబట్టి ఆయనకు పవర్ లేదు, బడ్జెట్ లేదు. గతంలో ఇరిగేషన్ అంటే, పవర్ అంటే ఎంత విలువ, ఎంత గౌరవం ఉండేవి! ఇప్పుడున్న మంత్రి గారి మాట వినేవారే లేరు పాపం ఆ విద్యుచ్ఛక్తి శాఖలో. కేవలం అలంకార పుష్టికే వున్నట్లుంది. ఇక పవర్ డిమాండ్స్ విషయానికి వస్తే ప్లాన్ ఫండ్స్ రు.2058 కోట్లుంది. పవర్ సబ్సిడీ రు.1501 కోట్లుంది. అంతా పవర్ సబ్సిడీకే పోతున్నది. ఎందుకు పవర్ సబ్సిడీని ప్లాన్ కింద చూపిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. రు.2058 కోట్లు పవర్ కింద ఖర్చు పెట్టారు. దాన్ని ప్లాన్ కింద చూపిస్తే సరిపోతుంది. కాని పవర్ సబ్సిడీని ఎందుకు చూపించాలి? దాని వల్ల ఏమి అభివృద్ధి జరిగిందని? విద్యుచ్ఛక్తి లేక పవర్ కట్ నిత్యనూతనమైనందుకా? రు.670 కోట్లు అప్పు తెచ్చారు కాబట్టి దాన్ని ప్లాన్ కింద చూపించడం సరిపోతుంది. కాని పవర్ సెక్టార్‌కు సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క బడ్జెట్ కేటాయింపులు కాని, చేసిన అభివృద్ధి కాని పూజ్యం! గవర్నర్‌గారి ప్రసంగంలో కాని బడ్జెట్ ప్రసంగంలో కాని ఈ శాఖ గురించి మరచిపోయారు. ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలకున్న ప్రాధాన్యత, గౌరవం ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగంలో కాని ఆర్థిక మంత్రి గారిబడ్జెట్ ప్రసంగంలో కాని ప్రస్తావనకు నోచుకోలేదంటే ఆ శాఖలు ఏ పరిస్థితుల్లో వున్నాయో అర్థమౌతుంది! ఆ శాఖల పట్ల ప్రభుత్వానికున్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం . ఈరాష్ట్రంలో విద్యుదుత్పత్తి ఎప్పుడు పెరిగిందన్న విషయం చెప్పడానికి నేను ఈ విషయాలను ఉదాహరణలతో చెబుతున్నాను. 1983లో 3720 మెగావాట్లు, 1983 నుండి 1990 వరకు 420 మెగావాట్లు, 1994-95లో 1603 మెగావాట్లు, 2003-04లో 450 మెగావాట్లు వుంది. ఇది నేను విద్యుచ్ఛక్తి రంగం ఏ కాలంలో నిర్లక్ష్యానికి గురయ్యిందో చెప్పడానికి ప్రస్తావిస్తున్నాను. గతంలో బడ్జెట్ కేటాయింపులు ఏవిధంగా వున్నాయో చెప్పడానికి మరొక విషయం చెబుతాను. మీరేదో రిఫార్మ్స్ తీసుకొచ్చి విద్యుచ్ఛక్తి రంగాన్ని వుద్ధరిస్తున్నామని చెబుతున్నారు కదా! 1985-86లో యన్.టి.రామారావు గారుడిమాండ్స్ మూవ్ చేస్తూ ఏమన్నారో చూడండి!

Since the beginning of the Five Year Plan, the Power sector has registered impressive growth.

ఇంప్రెసివ్ గ్రోత్ అనే మాట ఉపయోగించారు. ఆ ఒక్క లైన్ చెప్పడానికే నేను ఈ పుస్తకాన్ని తీసుకువచ్చాను. కనీసం ఆయన చెప్పిన మాట చూసైనా ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయమవుతుందని నేను భావిస్తున్నాను. ఇక 1994-95 సంవత్సరాలకు సంబంధించిన విషయాల గురించి నేను తరువాత చెబుతాను అధ్యక్షా. 1993-94 వరకు విద్యుచ్ఛక్తి రంగం ఈ రాష్ట్రంలో రు.86 కోట్ల సర్‌ప్లస్‌లో వుంది. ఆ తరువాత చూద్దామంటే జెన్‌కో మీద అసెట్స్, లయబిలిటీస్ విపరీతంగా లోడ్ చేయడం వల్ల మెరిట్ ఆర్డర్‌లో దెబ్బ తిని జెన్‌కో నిర్వీర్యమై పోయే పరిస్థితి ఏర్పడింది. ఆ రోజుల్లో ట్రాన్స్‌కోకు, డిస్కమ్‌లకు రెండింటికి కలిపి 50 శాతం బడ్జెట్ కేటాయిస్తే ఈ ప్రభుత్వం కేటాయింపులు ఏవిధంగా చేస్తుందో ఒకసారి చూసినట్లయితే 2002-03లో జెన్‌కోకు కేవలం రు. 84 కోట్లు కేటాయించి ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు రు.586 కోట్లు కేటాయించారంటే జెన్‌కోను నిర్వీర్యం చేయడమే కదా అధ్యక్షా! ఏమన్నా అడిగితే మేము కూడా పవర్‌ను బ్రహ్మాండగా జెనరేట్ చేస్తున్నాము. అందుకే SLBC power houseను మార్వలెస్‌గా డెవలప్ చేస్తున్నాము, ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతున్నాము అని అంటూ ఏదియేమైనా తుదకు ఆరు కోట్ల భారం మీద పడుతున్నది. ఆ గుదిబండను మీరు మా నెత్తిన వేశారు. దాన్ని వదిలించుకోలేకపోతున్నామని అంటున్నారు. ఆ గుదిబండను మీరు మా నెత్తిన వేశారా లేక మేము మీ నెత్తిన వేశామా అన్నది ఈ విషయాల ద్వారా స్పష్టమవుతుంది. అధ్యక్షా, ఈ లెఫ్ట్ బ్యాంక్

కెనాల్ ప్రపోజల్‌ను 1985లో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు చేయడం జరిగింది. అందుకే 1985-86లో అప్పుడు capital upto the year అని ఏడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 1987-88లో రు.27 కోట్లు, 1989-90లో రు.178 కోట్లు ఈ క్యాపిటల్ అకౌంట్ కింద ఖర్చు పెట్టడం జరిగింది. దీన్ని బట్టే తెలుస్తుంది. దీనిని మేము మీ నెత్తిన తోశామా లేక మీరు మా నెత్తిన తోశారా అన్నది! అప్పట్లో మీరు ఎక్విప్‌మెంట్ సప్లయ్ గురించి జపాన్ సంస్థతో లావాదేవీలు కదుర్చుకున్నారని అప్పుడు డెప్యూటీ లీడర్‌గా వున్న మా సి.ఎల్.పి. లీడర్ గారు చేసిన విమర్శలు మరచిపోయారా? దాని వల్ల ఈ రోజు రాష్ట్ర అభివృద్ధికి కాని, వినియోగదారులకు కాని ఏమీ మేలు జరగని పరిస్థితి వుంది. దానివల్ల కేవలం కాంట్రాక్టర్స్‌కు, ఎక్విప్‌మెంట్ సప్లయర్స్‌కు మేలు జరిగిందని నేను మనవి చేస్తున్నాను. ఇక ఐపిపి ల గురించి నేను ఇప్పుడేమీ మాట్లాడనులే అధ్యక్షా. ఎందుకంటే వాటి గురించి చాలాసార్లు చాలా సందర్భాలలో ఇదే అసెంబ్లీలోనూ, APREC ముందూ మాట్లాడడం జరిగింది. కనీసం ఆ విధంగా మాట్లాడడం వల్లనైనా ఈ ప్రభుత్వానికి కాస్తో కూస్తో జ్ఞానోదయమయ్యింది. కాని ఇంకా అసలు జ్ఞానోదయం కాలేదు. మన ఎనర్జీ సెక్రటరీ సంపత్ గారు Secretary to Ministry of Powerకు 12.5.2002 నాడు ఒక లెటర్ రాశారు. ఏమని రాశారంటే ఈ జీవీకే, స్పెక్ట్రమ్ వాళ్లు ప్రాజెక్ట్ కాస్ట్‌ను ఎస్కలేట్ చేయాలని కోరుతున్నారని రాశారు.

' In all the relevant Fora where there is a tremendous public pressure on the Government to re-negotiate the PPAs with the Developers in order to bring down the tariff, the reason advanced is that while the Government can bring down and secure the lowest fixed cost tariff of Rs.99.00 per KW at current exchange rate and Rs.94.00 on levilised basis for the short gestation project of which BCAs power is already commissioned, there is no justification for allowing much higher fixed cost charges ranging from Rs.132-135 per KW for Spectrum and GVK. So, it is impossible to agree for another increase in the tariff for GVK and Spectrum projects consequent to upward revision in the capital cost.'

మీరు క్యాపిటల్ కాస్ట్ రివైజ్ చేయవద్దని రాశారు కాని మీరు 96 పైసలకు తీసుకువచ్చినట్లు ఈ స్పెక్ట్రమ్, జీవీకే వాళ్లని కూడా అదే ధరకు తీసుకురావచ్చు కదా! కాని అలా తీసుకురాలేదు. కారణమేమంటే ఈ జీవీకే, స్పెక్ట్రమ్ సంస్థలంటే ముఖ్యమంత్రి గారికి చాలా ప్రేమ. అందుకే ఆయనఫైనాన్స్ మినిస్టర్ గారికి ఒక లెటర్ రాశారు. ఏమనంటే...

'I am sure you will agree that the current scenario where the interest rates have dropped to single digit fitgures, it would be highly beneficial if the loans of IPPs are re-financed at more favourable interest rates. I therefore, request you to kindly arrange for issue of necessary instructions to the consortium of lenders led by IDBI not only for waival of the pre-payment of premium but also offer to re-finance the outstanding loan of these IPPs at the most favourable current interest rates being offered by them in the country.'

మ.12.40

ఫిక్సడ్ రేటు తగ్గించమని ఫైనాన్స్ మినిస్టర్‌గారికి ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్టు గురించి వ్రాశారు. అంత ప్రేమ ఎందుకు? టారిఫ్ తగ్గుతుందనే ఒక మాట కూడా అన్నారు . టారిఫ్ తగ్గుతుందని, వినియోగదారునికి మేలు జరుగుతుందని, బోర్డుకు మేలు జరుగుతుందని అనుకున్నపుడు ముఖ్యమంత్రిగారు ఆయన చేతిలో వున్న ఫిక్సడ్ కాస్ట్‌ను ఎందుకు తగ్గించ లేదు? తగ్గిస్తే పోతుంది కదా! ఆ రూ. 74కోట్లు ఆ స్పెక్ట్రమ్ వాళ్లకు అందాయి కదా . దానికి తగ్గట్టుగా ల్యాంకో, స్పెక్ట్రమ్, జివికె ఈ మూడు ప్రాజెక్టులకు సంబంధించి జివికె,స్పెక్ట్రమ్ మీద రూ. 500 కోట్లు, ల్యాంకో మీద రూ. 230కోట్లు తగ్గించవచ్చు కదా. తగ్గించకుండా రీఫార్మ్స్ వల్ల లాభాలు వస్తాయని, బోర్డు అభివృద్ధి చెందుతుందని అంటే ఎలా కుదురుతుంది? 1993-94 లో బోర్డు లాభాలలో వుందని మీకు ఇంతకు ముందే చెప్పాను. దాన్ని unbundle చేశారు, dismantle చేసి డిస్కామ్, ట్రాన్స్‌కో, జెన్‌కో అని పెట్టారు. ఎందకండీ ఇవన్నీ? ఒక బోర్డు వుంటే ఐదు మందితో నడిచేది, ఇప్పుడు మూడు బోర్డులు చేసి నాలుగు డిస్కామ్‌లు, ఒక ట్రాన్స్‌కో, ఒక జెన్‌కో చేసి అధికారులను పెంచడం వల్ల వారి ఖర్చు పెరిగిందే తప్ప అంతకంటె వేరే ఏమీ జరగడం లేదు. అధ్యక్షా, ఈ రీఫార్మ్స్ టారిఫ్‌ను పెంచడానికా, డిస్మ్యాంటిల్ చేయడానికా, అప్పులు ఎడాపెడా తేవడానికా, ప్రైవేటు విద్యుచ్ఛక్తిని అధిక ధరలకు కొనడానికా? అని అడుగుతున్నాను. మూడు సంవత్సరాల నుంచి చూస్తున్నాం . 42వేల మిలియన్

యూనిట్స్‌నే హ్యాండిల్ చేశారు, ఒక్క యూనిట్ కూడా అదనంగా హ్యాండిల్ చేయలేదు. అటువంటి దానికి ఇన్వెస్ట్‌మెంటు పెట్టి రూ. 1100కోట్లు ఖర్చు పెట్టవలసిన అవసరం ఏముంది? ఇంత ఇన్వెస్ట్‌మెంటు పెట్టి కనీసం ఒక్క యూనిట్‌ను కూడా మూడు సంవత్సరాల నుంచి అదనంగా హ్యాండిల్ చేయలేదు. అటువంటపుడు ఈ రీఫార్మ్స్ వల్ల ఉపయోగం ఏమిటి? ఈ రీఫార్మ్స్ వల్ల విపరీతంగా అప్పులు తీసుకరావడం వల్ల ఈ బోర్డులో ఎక్కువ అవినీతి జరుగుతోంది. ఎందుకు చెబుతున్నానంటే, 2003-2004 లో రూ. 561 కోట్లు ఇన్వెస్ట్ చేసి 0.5శాతం తగ్గించామన్నారు, అంటే రూ. 78కోట్లు ఆదాయం వస్తుందన్నారు. లెక్కకు ఒక శాతం తీసుకుంటే రూ. 1123కోట్లు అవుతుంది. ఈవిధంగా పదేళ్ల రీపేమెంటు కోసం తీసుకుంటే రూ. 112కోట్లు ఇంట్రెస్ట్, రూ. 112 కోట్లు ఇన్వెస్ట్‌మెంటు మొత్తం రూ. 224 కోట్లు ప్రతి సంవత్సరం పే చేయాలి. ఇదేమైనా వ్యాపారసంస్థ చేసేదా? అప్పులు తెచ్చుకుని ఇంత బాధ్యతారహితంగా ఖర్చు పెట్టి ఒక్క పైసా కూడా ఆదాయం రాని పరిస్థితిని క్రియేట్ చేస్తే నిజంగా ఈ రీఫార్మ్స్ వల్ల బోర్డు బాగవుతుందా లేదా అన్నదానికి ప్రత్యక్ష ఉదాహరణగా చెబుతున్నాను. 2000-2001 లో రూ. 457కోట్లు, 2001-2002 లో రూ. 519కోట్లు, , 2002-2003 లో రూ. 700కోట్లు ఈవిధంగా ఇన్వెస్ట్ చేశారు. ఇంత ఇన్వెస్ట్ చేసి ఏమైనా బాగుపరిచారా? అని అడుగుతున్నాను. 90-95 సంవత్సరాల మధ్య జరిగిన అభివృద్ధి గురించి ఒక మాట చెబుతాను. ఆ దినం సబ్‌స్టేషన్ల సంఖ్య చూస్తే, 220 కెవి సబ్‌స్టేషన్లు -19, 132 కెవి -53, 33 కె.వి -414 కాగా, పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ -51273 ను అమర్చి అభివృద్ధి చేయడం వల్ల ఖర్చు అయింది కేవలం రూ. 1594కోట్లు మాత్రమే. 1995-2000 సంవత్సరాల మధ్య తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రీఫార్మ్స్ పేరుతో అత్యధికంగా అప్పులు తెచ్చి ఖర్చు పెట్టి పంపిణీ రంగాన్ని అభివృద్ధి చేసింది చూస్తే, 220 కె.వి.- 13 సబ్‌స్టేషన్లు - 90-95మధ్యలో వున్న వాటికంటె ఇవి తక్కువే . 132 కెవి - 15 ఇవి కూడా తక్కువే, 33 కెవి-338 , ఇవి కూడా అప్పటికంటె తక్కువే . పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్స్-49882, ఇవి కూడా తక్కువే అప్పటి కంటె. ఏవిధంగా చూసినా కూడా సబ్‌స్టేషన్లూ, పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్స్ అప్పటి కంటె తక్కువగానే వున్నాయి. కాని ఎంత ఖర్చు చేసింది మాత్రం రూ. 2492కోట్లు, అంటే వెయ్యి కోట్ల రూపాయలు అధికంగా ఖర్చు చేసి అభివృద్ధి సాధించింది తక్కువే నని మనవి చేస్తున్నాను. వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా ఎందుకు అయింది? అదంతా మొత్తం అవనీతికి కాదా? దీని మీద హౌస్ కమిటీ వేశారు, పుంఖానుపుంఖలుగా కుంభకోణాలు జరిగినట్లు తెలుస్తోంది. అప్పు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ అవినీతికి ఖర్చు పెడితే అది ఏమైనా న్యాయమా? అని అడుగుతున్నాను.

అధ్యక్షా, పవర్ కట్స్ గురించి ఒకమారు చెబుతాను. మేము ఆనాడు 16గంటలు విద్యుచ్ఛక్తి ఇస్తే పవర్‌కట్ ఎక్కువగా వుందన్నారు వీళ్లు. మేము అగ్రికల్చర్‌కు 13గంటలు కరెంటు ఇస్తే వీళ్లు 16 గంటలు సప్లై చేయమన్నారు. ఒకసారి చూసుకోండి, మీకే తెలుస్తుంది. అధ్యక్షా, 98-99లో ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ల తయారు చేసిన ప్రగతి నివేదిక ఇది(చేతిలో వున్న రిపోర్టు కాపీని చూపిస్తూ). అందులో 'No power restrictions from 01-08-1980 to 26-01-1984.' అని అన్నారు. 1984 వరకు పవర్‌కట్స్ లేవు, వాళ్ల లెక్కల ప్రకారమే చెబుతున్నాను. 'No power cuts from 1984-1987 also.' అన్నారు. అప్పటి నుంచి పవర్ జనరేషన్ లేదు కాబట్టి పవర్ కట్స్ మొదలయ్యాయి. 89-90లో ఐదు మాసాలు, 90 లో ఐదు మాసాలు, 91లో ఐదు మాసాలు, 92లో ఐదు మాసాలు, 93లో ఐదు మాసాలు, 94లో ఐదు మాసాలు విద్యుచ్ఛక్తి రీస్ట్రిక్షన్స్ పెట్టారు. ఆవిధంగా విద్యుచ్ఛక్తి రీస్ట్రిక్షన్స్ ఎవరి మీదంటే ఐదు వందల కెవి, పదివేల కెవి వున్న వాళ్ల మీద. అంటే పారిశ్రామికుల మీద విద్యుచ్ఛక్తి కోత విధించి ఆనాడు గ్రామాలకు, వ్యవసాయానికి ఇచ్చారు. ఇప్పుడు వ్యవసాయానికి కూడా విద్యుత్ కోత వుంది. అగ్రికల్చర్‌కు కరెంటు ఇస్తే నష్టం వస్తోంది కాబట్టి 13 గంటల నుంచి 9 గంటలకు తగ్గించారు, తర్వాత 9 నుంచి ఏడు గంటలన్నారు. అది ఏడు గంటలు వస్తుందో, నాలుగు గంటలు వస్తుందో, ఆరు గంటలు వస్తుందో ఆ దేవుడికే తెలియాలి. కోటా సిస్టం పెట్టారు, ఎప్పుడు కోటా అయిపోతే అప్పుడు అయిపోనట్లే . రెండు గంటలకు పోతే రెండు గంటలకు పోతుంది, నాలుగు గంటలకు పోతే నాలుగు గంటలకు పోతుంది. తర్వాత హైటెన్షన్ వాళ్లకు ఇచ్చారు. విద్యుత్ కోత విధించడం వల్ల ఈరోజు రాష్ట్రంలో అనేక ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈనాడు రీఫార్మ్స్ వల్ల క్వాలిటీ కరెంటు వచ్చిందా, లేక కోత కరెంటు వచ్చిందా?

చెప్పండి. మంత్రిగారు లేరు, ఆయన పారిపోయాడు, నన్నేమి చేయమంటారు అధ్యక్షా . మీరైనా గుర్తు చేయండి కోత గురించి అడిగారని.

అధ్యక్షా, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ క్రింద గ్రామాలు, హ్యామ్లెట్స్, పట్టణాలు, వ్యవసాయాన్ని కవర్ చేస్తారు. వాటి గురించి ఒకసారి పరిశీలించినపుడు, 31.3.95 నాటికి మొత్తం 264టౌన్లలో ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశారు. అదేవిధంగా 26544 గ్రామాలు, 29902 హ్యామ్లెట్స్‌లలో ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశారు. 31.3.99 నాటికి అన్ని గ్రామాలు అయిపోయాయి, ఇక చేయడానికి ఏమీ లేవు. కాకపోతే 543 హ్యామ్లెట్స్‌లో తర్వాత చేశారు. అయితే మళ్లీ అదే గ్రామాలు, హ్యామ్లెట్స్ వున్నాయని డిమాండ్‌లో చూపించారు.

అధ్యక్షా, అగ్రికల్చర్ కనెక్షన్స్ గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు. మేము రైతు బాంధవులమని, రైతులకు సంబంధించిన పార్టీ మాది అని చెప్పుకుంటున్నారు. 82-83 సంవత్సరం నాటికి 5.50 లక్షల పంప్ కనెక్షన్స్ వున్నాయి. 89-90 కు 11,11,569 అగ్రికల్చర్ కనెక్షన్స్ వచ్చాయి.

మ. 12.50

1994-95 వ సంవత్సరంలో 16,05,807 తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు ఆ ఏడు సంవత్సరాలలో 5 లక్షల 50 వేలు , మేము అధికారంలో వున్నప్పుడు ఇచ్చాము. నా దగ్గర ఫిగర్స్ వున్నాయి 98-99లో రెండు లక్షల ఎనభై నాలుగు వేలు ఇచ్చారు. ఇటీవల కాలంలో అగ్రికల్చర్ కనెక్షన్స్ ఏమి ఇవ్వడం లేదు. ఏమైనా అడిగితే తత్కాల్‌లో తీసుకోండి అంటున్నారు. ఇక వుండే అవకాశం కూడా లేదు. అగ్రికల్చర్ కనెక్షన్స్ తిసుకునే అవకాశం లేనప్పుడు మీరు ఎందుకు పంపిణి సిస్టమ్‌కి డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఇదంతా మనం ఆలోచించినట్లయితే అన్యాయంగా దుర్వినియోగం అవుతుంది. ఉన్న లైన్‌కే లైన్ వేయడం, క్వాలిటీ కరెంట్ ఇస్తున్నామని చెప్పడం, మీటర్లు బిగిస్తున్నామని చెప్పి చైనా మీటర్లు, కొరియా మీటర్లు మళ్లీ దీంట్లో కూడా అవినీతి లంచం మనము చూస్తునే వున్నాము. వ్యవసాయదారుడు కనెక్షన్స్ అడిగితే డెవలెప్‌మెంట్ చార్జ్‌స్ వేస్తున్నారు. పోని కనెక్షన్స్ ఇస్తున్నారా అంటే అవి తాత్కాల్‌లో తీసుకోమని చెబుతున్నారు. ఏదైనా అడిగితే కనెక్షన్ పోల్స్ మీరే తీసుకోండి, గుంట కూడా మీరే త్రవ్వుకోండి , కండక్టర్ లాగేడప్పుడు మనుషులని పంపిచమని అడిగితే అది చేయకపోవడం ఇది చాలా దారుణంగా వున్నాయని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితి నేను చెబితే నువ్వు చెబుతున్నావు అంటారు కాబట్టి రామారావు గారు చెప్పింది నేను చెబుతాను. 1994-95, 95-96 సంవత్సరంలో పవర్ డిమాండ్స్ మూవ్ చేస్తు చెప్పారు. Planning Commission has fixed a target of energisation of 50,000 agriculture pump sets and whereas this was doubled to 1 lakh by State Government for the year of 94-95. There 92-93 1,24,000/- agriculture pump sets were enegised against the target, fifty thousand fixed by Planning Commission which was increase up to 1 lakh by State Government. In 93-94 also 1,02,000/- agriculture pump sets were energised against the target of 50,000 fixed by the Planning Commission and which was increased up to 1,00,000/- by State Government. Thus, the State government is giving highest priority for generation of agricultural pump sets అని 95-96లో డిమాండ్స్ మూవ్ చెస్తూ చెప్పారు. ఆ సంవత్సరంలో ఎవరు వున్నారు, అప్పుడు గవర్నమెంటులో మేము ఉన్నాము. మరి ముఖ్యమంత్రిగారేమో కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదంటున్నారు. ఇవి నేను గవర్నమెంట్ రికార్డ్స్‌లో నుంచి డిమాండ్స్‌లో నుంచి ప్రొడ్యూస్ చెస్తున్నాను. అలాగే, special care has been taken for electrification of Harijanawadas and S.T.wadas అని చెప్పారు. నేను పాత బుక్ కూడా తీసుకొని వచ్చి మీకు చూపించాను. ఈ డిమాండ్స్ మూవ్ చేసింది రామారావు గారు. ఆయన స్వయంగా సంతకం కూడా పెట్టారు. ఇది నేను చెబుతున్నది కాదు. ఇంత అభివృద్ధి జరిగిన తరువాత కూడా డిపార్ట్‌మెంట్‌లో రైవైజ్ అని, అప్పులని, చెబుతున్నారు. అప్పులు

తేవడం ఎందుకు? ఈ అవినీతి కార్యక్రమాలు చేయడం ఎందుకు అని అడుగుతున్నాను. 13 గంటలు ఉన్న కరెంటును 7 గంటలు చేయడం ఎందుకు? 24 గంటలు వస్తున్న కరెంటును అసలు లేకుండా చేశారు. కేవలం NTPC, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌కోలలో అవినీతిపరులైన కాంట్రాక్టర్లను, అధికారులను ఎంకరేజ్ చేయడానికే ప్రపంచ బ్యాంక్ అప్పు కావాలా అని నేను అడుగుతున్నాను. ఇటీవల కాలంలో ఇ సేవ కేంద్రాలను పెట్టారు. వీటిలో అయిదు రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవి ఎందుకు వసూలు చేస్తున్నారని నేను అడిగితే APERC లో ఏమన్నారంటే కన్స్యూమర్స్ పే చేయడం లేదు, మేము ట్రాన్స్‌కో వాళ్లమే పే చేస్తున్నామని అన్నారు. అంటే ట్రాన్స్‌కో 5 రూపాయలు ఇ సేవ కేంద్రంలో ఒక్కొక్క బిల్‌కి పే చేస్తే దాదాపు డబ్బై, ఎనభై కోట్ల రూపాయలు ఇ సేవ కౌంటర్లకు పే చేస్తున్నారు. ఇదంతా ఎవరి సొమ్మని ట్రాన్స్‌కో పే చేస్తుంది మళ్లీ చివరికి కన్స్యూమర్ మీదనే కదా వేసేది ఇది పెద్ద మోసమని, దగా అని అంటున్నాను. ఇంత దారుణంగా ప్రజల జేబులో నుంచి డబ్బులు గుంజుతున్నారు. ఎలక్ట్రిసిటీ చార్జెస్ తోబాటు,డెవలప్‌మెంటల్ ఛార్జస్ ఇలా అన్ని రకాలుగా ఛార్జెస్ వేస్తున్నారు. ఇంతకంటే ఘోరమైన అన్యాయం ఏమైనా వుందా? అప్పులు తెచ్చింది ప్రజల మీద భారం మోపడానికా, ప్రజల మీద భారం వేస్తున్నారు, పన్నులు విధిస్తున్నారు, అప్పులు నెత్తి మీద మోపుతూ ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నారని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు సిటిజన్ చార్ట్ అని చెప్పారు. డిస్ట్రిబ్యూషన్‌కి 2003-2004లో డిమాండ్స్ ప్రొడ్యూస్ చేస్తూ, ఏవైతే ఎలక్ట్రిఫికేషన్ 1995-96 సంవత్సరానికి అప్పయ్యాయని ముఖ్యమంత్రి రామారావు గారు డిమాండ్స్ ప్రొడ్యూస్ చేశారో అవే మళ్లీ ఇప్పుడు చూస్తున్నారు. Under rural electrification programme 772 villages 2525 hamlets మళ్లీ ఎలక్ట్రిఫికేషన్ చేస్తున్నాం అన్నారు. అంటే డబుల్ చేయడమా, డూప్లికేట్ చేయడమా? ఈ క్వాలిటీ కరెంట్ పేరుతో ఇంత దారుణంగా చేస్తున్నారు. ఇది డిమాండ్ లోనే చూపించారు. నేను చెప్పేది కాదు. ఈ 70 కోట్ల రూపాయలు ప్రజల మీద భారం వేస్తున్నారు. సిటిజన్ చార్ట్ అని పెట్టి ఇరవై నాలుగు గంటలలో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను రీప్లేస్ చేస్తున్నామన్నారు. మీ నియోజక వర్గంలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయంటే ఇరవై నాలుగు గంటలలో రీప్లేస్ చేశారంటే మీరు ఒప్పుకుంటారా, ఒప్పుకోరు అనుకుంట అందుకే మాట్లాడడం లేదు. ఏ శాసనసభ్యుడు కూడా ఒప్పుకోడు. మనము శాసనసభ్యుడిగా ఫోన్ చేసి ఎన్నో రకాలుగా చెప్పి, ఒత్తిడి తెచ్చి, పది వేలో, ఇరవై వేలో మామూలు ఇస్తే కాని ట్రాన్స్‌ఫార్మర్లు రీప్లేస్ చేయరు. మీరేమో సిటిజన్ ఛార్ట్‌లో ఇరవై నాలుగు గంటలలో రీప్లేస్ చేస్తామని ఒప్పుకున్నారు. ఫ్యూజ్ పోతే కొన్ని గంటలలో వచ్చి చేస్తామన్నారు. ఇది నేను చెబుతున్నది కాదు. సిటిజన్ ఛార్ట్ పెట్టి ట్రాన్స్‌కో వాళ్లు పబ్లిష్ చేశారు. ఇది ఎక్కడైనా జరుగుతుంది? కేవలం ప్రజలను మబ్యె పెడుతున్నారు. అప్పులు తెస్తున్నారు, ఖర్చు పెడుతున్నారు. ఇది అవినీతికి ఉపయోగపడుతుంది కాని అవసరానికి ఉపయోగపడడం లేదు. నేను మంత్రి గారిని పవర్‌లెస్ మంత్రిగారంటున్నానంటే , వ్యవసాయ శాఖకు, విద్యుత్‌శక్తి బకాయిలను వసూలు చేయమని మాకు హామి ఇచ్చారు, ఆ హామి మేము ఒప్పుకోలేదు. అప్పుడు రిటన్‌గా కూడా పంపిచారు. రిటన్‌గా పంపిన తరువాత కూడా బకాయలు వ సూలు చేశారు. బలవంతంగా మోటర్లు పీక్కొని పోతున్నారు, మోటర్లకు వున్న కనెక్షన్లు తీసి వేస్తున్నారు. ఇలా చేస్తున్నందుకు మంత్రి గారికి ఏమైనా విలువ వుందా? ఏమైనా సరే పవర్ మినిస్టరు గారు పవర్‌లెస్ అయ్యారు. సిటిజన్ ఛార్ట్ ఎక్కడా జరగడం లేదు. కేవలం డబ్బులు ఇస్తే అక్కడ జరుగుతుంది. మిని హైడల్ అని పవర్ ప్రాజెక్ట్స్ పెట్టుకున్నారు, పాలసీ స్టేట్‌మెంట్స్ ఇస్తామని మంత్రి గారు ఈ శాసనసభలో చెప్పారు. ఇంతవరకూ ఆ పాలసీ స్టేట్‌మెంట్స్ ఇవ్వలేదు. కాని ఇవి రిజిస్టర్ చేసిన తరువాత మంజూరు చేయాలని రాజకీయంగా ఆలోచన చేస్తున్నారని మీ ముందుకు తెస్తున్నాను. గతంలో ఈ మినీ హైడల్ పవర్ స్టేషన్స్ APSEB వాళ్లు రిజిస్టర్ చెసుకున్నారు. First come first serve కు ఇస్తామన్నారు. ఆ తరువాత మేము చేంజ్ చేశాము లిడ్‌క్యాప్‌కి ఇచ్చామన్నారు. వాళ్లు అక్కడకి అప్లికేషన్స్ పంపించారు. వాళ్లు రిజిస్టర్ చేసుకున్నారు. దాదాపు రెండు, మూడు వందల దాకా రిజిస్టర్ చేసుకున్నారు. అది కూడా first come first serve అని చెప్పారు. కాని అలా చేయకుండా సీరియల్ నెం . 88, 91, 92 వాళ్లకు ఇవ్వడం జరిగింది. KM power limited, KM power private Limited, KM Private Limited కేవలం రాజకీయ లబ్దితో ఇచ్చినివి కావా? ఈ రాష్ట్రంలో క్యాబినెట్‌లో మంత్రిగా వుండడం వారి బందువుగా ఎం .పి వుండడం వల్ల జరిగింది. ఒక పాలసీ ఒక విధంగా వుండాలి కాని, ఈ రాజకీయ లబ్దితో ఈ మినీ హైడల్ పవర్ చేశారని నా ఆరోపణ అని మనవి చేస్తున్నాను. నెంబర్స్ కూడా చెప్పాను కదా.

మ. 1.00

ఇది కేవలం రాజకీయ లబ్ది కోసం ఇచ్చింది కాదా?

టైం తక్కువ ఉంది కానీ రహదారుల గురించి కొంత చెబుతాను. బిర్యానీ తిన్న తరువాత పెరుగన్నం తినకపోతే అసంతృప్తిగా ఉంటుంది. అదే రకంగా రహదారుల గురించి చెప్పక పోతే బాగుండదు. ఎక్కువ సమయం తీసుకోకుండా ముగిస్తాను. రహదారులు, భవనాల శాఖలో బడ్జెట్ రు. 2014 కోట్లు పెట్టారు. చూడడానికి చాలా పెద్ద బడ్జెట్. పైన పటారం, లోన లొటారం లాగా ఉంది. క్రిందకు పోతే అంతా డొల్లే. ఏమీ లేదు. దీనిలో సమాచారం కూడా అట్లాగే ఉంది. ప్లాన్‌లో రు. 920 కోట్లు చూపారు. నాన్ ప్లాన్‌లో రు. 808 కోట్లు చూపారు. నాన్ ప్లాన్‌లో రు. 120 కోట్లు ఎస్టాబ్లిష్‌మెంట్, తదితర ఖర్చుకు ఖర్చవుతుంది. సుమారుగా చెబుతున్నాను. అంకెలు సరిచేసుకోవచ్చు. రు. 472 కోట్లు మెయిన్‌టెనెన్స్ క్రింద అన్నారు. 2003-04లో లాస్ట్‌క్వార్టర్‌లో ఎంత రిలీజ్ చేస్తారు? లాస్ట్ క్వార్టర్ సిండ్రోమ్ అని ఉంటుంది. ఫస్ట్ క్వార్టర్‌కు ఇంత ఇస్తాము, సెకెండ్ క్వార్టర్‌కు ఇంత ఇస్తాము, థర్డ్ క్వార్టర్‌కు ఇంత ఇస్తాము, ఫోర్త్ క్వార్టర్‌కు ఇంత అంటారు. అది జనవరిలో ఇవ్వరు. మార్చి 30వ తేదీ 12 గంటలకు రిలీజ్ చేస్తారు. ఖర్చు కాదు. వెనక్కి వస్తుంది. రు. 472 కోట్లలో ఎంత ఖర్చు అవుతుంది, ఎంత ఇస్తారు అనేది తెలియదు. మెయిన్‌టెనెన్స్ కింద రోడ్లకు గుంతలు పడితే పూడ్చడం, తారు పోయడం, రోడ్డు కండిషన్ టిప్‌టాప్‌గా ఉంచడం వంటివి జరగాలి.ఇటీవల కాలంలో గుంతలు పోయి, జంగిల్ క్లియరెన్స్ కూడా ఎలవ్ చేస్తున్నారు. జంగిల్ క్లియరెన్స్ అంటేనే అంతా వస్తుంది. ప్రొక్లెయిన్స్ వస్తాయి. కంప చెట్లు అంటారు. పంచాయతీ సర్పంచులు కొందరు రిజిస్టర్‌లో రాస్తారు. కంప చెట్లు పీకితిమి వాటిని బావిలో వేసితిమి బావి నుండి పూడిక తీసితిమి అని రాసుకుంటారు. దానికి పనికొస్తుంది. రోడ్ల వెంట జంగిల్ తీస్తే, మళ్లీ వెంటనే ఎందుకు పెరుగుతుంది? ప్రతి రోడ్డు వెంటా జంగిల్ ఉంటుంది. కోట్లాది రూపాయలు మాయం అయ్యాయి. బస్సులు, లారీలు పక్కకు దిగితే కూరుకుపోకుండా రోడ్ సైడ్స్‌లో మట్టి కట్టలు పోస్తారు. ఎర్ర మట్టి తోలాలి. అడుగు మందంతో పొయ్యాలి. కానీ వెయ్యరు. కొద్దిగా పోసి, అడుగు మందం పోసామని రాసుకుంటారు. బిల్లు పెట్టుకుంటారు. మంత్రిగారు ఇప్పుడు ఉన్నారో, లేరో కానీ ఆయనే ఇంజనీర్స్‌ను పట్టుకున్నారు.

సైన్‌బోర్డ్స్ ఉంటాయి. తినడానికి ఏదీ కానిది లేదన్నట్లుగా ఉందా. అక్షరాలు రాయడంలోకూడా తిన్నారు. ఈ రకంగా 45 డివిజన్స్‌లో డివిజన్‌కు రు. 1 కోటికి పైగా ఉంది. రు. 45 కోట్ల నుండీ రు. 50 కోట్ల వరకూ తిన్నారు. దాంతో 60, 70 కి.మి రోడ్డు వచ్చేది. ఒక్కొక్క డివిజన్‌లో రు. 1 కోటి వరకూ బిల్లులు రాసుకున్నారు. హై రేటు ఇచ్చి, ఈ కుంభకోణంలో కూరుకుపోయారు. దానిలో ఇద్దరిని మాత్రం సస్పెండ్ చేశారు. ఇద్దరిని పట్టుకున్నారు మంత్రిగారు ఫరవాలేదు అనుకుంటే, సస్పెన్షన్‌ను రివోక్ చేసి, ఎస్.ఇగా వారికి ప్రమోషన్ ఇచ్చారు. అవినీతిని చీల్చి చెండాడుతాము, చండశాసనులం అంటారు. ట్రాన్స్‌పరెన్సీ అంటారే. ఇదేనా ట్రాన్స్‌పరెన్సీ? ఎస్.ఆర్ గ్రాంట్స్ అనో, ఆర్ .ఆర్ గ్రాంట్స్ అనో అంటారు. రోడ్లు బాగు చెయ్యడానికి పెడతారు. ప్లాన్ శాంక్షన్ చెయ్యడం వరకే బాధ్యత. కొన్ని రోడ్లు బాగుంటాయి, కొన్ని బాగుండవు. కారణం హాట్‌మిక్స్ ప్లాంట్ లేదా రాజకీయ జోక్యం ఉంది కనుక ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చింది. మెయిన్‌టెనెన్స్ గ్రాంట్‌ను శాసన సభ్యులడిగితే పెంచలేదు. మనకంటే గౌరవ నీయులైన వారు చాలా మంది ఉన్నారు. ఆయన ప్రపంచ బ్యాంక్ పెద్దలు. రోడ్లు వేస్తున్నారు, ఇంత డబ్బు ఇస్తున్నాము, వాటిని ఎట్లా మెయిన్‌టెయిన్ చేస్తారంటే, మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ అన్నారు. పెంచిన డబ్బు సద్వినియోగం కాకుండా, దుర్వినియోగం అవుతోంది. హారతి కర్పూరం అవుతోంది. అవినీతికి పోతోంది. ప్రతి నియోజక వర్గంలో ఎన్ని కిలోమీటర్ల రోడ్లున్నాయి? మెయిన్‌టెనెన్స్ కింద ఎంత? ప్రతి నియోజక వర్గానికి ఎంత ఎలోకేట్ చేశారు? ఆ వివరాలన్నీ శాసన సభ ముందు పెట్టాలని అడుగుతున్నాను. వివక్షత ఉంది. హాట్ మిక్స్ ప్లాంట్ అనుకోండి, రాజకీయ జోక్యం అనుకోండి పానకం మాదిరిగా జరుగుతోంది. అటాగే ప్లాన్ గ్రాంట్ రు. 920 కోట్లు చూస్తే పెద్ద గ్రాంట్ అనుకుంటాము. కానీ ఎక్స్‌టర్నల్ ఎయిడ్ ప్రాజెక్ట్, నాబార్డ్ ఇటువంటివన్నీ కలిపి రు. 920 కోట్లలో మనది రు. 5 కోట్ల గ్రాంట్ మాత్రమే. మన రాష్ట్రానికి సి.ఆర్.ఎఫ్ కింద నిధులు వస్తాయి. డీజిల్, పెట్రోల్

మీద డబ్బు వసూలు చేస్తారు. దీని గురించి తరువాత చెబుతాను. ఇందులో 37 శాతం వాటా. వారు కొంత కొంత వాడుకుంటూ మనకు కొంత ఇచ్చారు. సుమారుగా రు. 280 కోట్లు ఎరియర్స్ పెట్టారు. 2000-01లో రు. 280 కోట్లు ఎరియర్స్‌గా ఇచ్చారు. ఈ రు. 280 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏ పనికయినా వాడుకోవచ్చును. దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ పెట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం అంటే మీకు తెలుసు. వారు బాగు పడతారు. మా వంటి కాంగ్రెస్ సభ్యులకు, కమ్యూనిస్ట్ సభ్యులకు చాలా ఇబ్బంది. ఈ గ్రాంట్స్ ఇవ్వరు. జన్మభూమిలో హామీలు ఇస్తారు. మా సి.ఎల్.పి లీడర్ ఊరుకోకుండా హామీలు ఎక్కడ నెరవేరలేదో అక్కడ చెట్లు నాటారు. అప్పుడు హామీలు గుర్తు వచ్చి, సి.ఆర్.ఎఫ్ నిధులు ఆ హామీలకు మరల్చారు.రాష్ట్రంలో ఎక్కడ రోడ్లు బాగా లేవో అక్కడ ఖర్చు చెయ్యకుండా, మంచికి, బాగుకు తిలోదకాలు ఇచ్చారు. డిపార్ట్‌మెంట్ నుంచి రావు. సి.ఎం ఆఫీసు నుండి వస్తాయి.తెలుగుదేశం సభ్యులు తెలుసుకుని, వత్తిడి చేస్తే, మీ వంటి వారు వత్తిడి చేస్తే ఇస్తారు. తెలుగుదేశం ఇన్‌ఛార్జిలని మా నెత్తిన పెట్టారు. అటువంటివి ఉంటాయి. శాసన సభ్యులు, మీకేమయినా ఉంటాయా అని అడగరు. మమ్మల్ని అడిగితే రాజకీయ వివక్షతకు గురికావడం అంటే, డిపార్ట్‌మెంట్‌ని అడగవచ్చు. అదీ కాదు. ఈ రకంగా వివక్షతకు గురి అవుతున్నాము.

రూరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అని ఫేమస్ సంస్థను పెట్టారు. రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చెయ్యలేదు. దాని కోసమే ఈ సంస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా మెయిన్‌టెనెన్స్‌ను పెంపొందించాలి. ఆఛీజిట్చ ౖట్చఛీౕఙ ఖౌఞఛీ ఈఛ్రౌజూౌఇరుఝ్ఝు ఇౌటఇౌట్టుజోౖ ౄఛిజూఊజీౌఛిజూడజౌట్టజ్ఛి ఛీౌఛిజూౌఇరుఝ్ఝు ౖఛీ ఝుచజ్ఞ్ఝుఛ్చి ౖఛీ జీరుఇటౌఛిరుఝ్ఝు ౌజ్టజ్ఛి టౌఞఛీటజ్ఞ్టజ్ఛి ఖ్ఝ్ఝు అని అన్నారు. ఈ కార్పొరేషన్ పెట్టిన తరువాత 2001-02లో దాదాపు 5 వేల 400 కి.మి లరోడ్లను ఆర్.టి.సికి ట్రాన్స్‌ఫర్ చేశారు. డిమాండ్స్‌లో చెప్పారు. 1500కి.మి చేపట్టి, 1152 కి.మి పూర్తి చేశారట. ఎందుకు మధ్యలో ఆగింది? 5.400 కి.మి లను ఆర్.టి.సికి ట్రాన్స్‌ఫర్ చేసిన తరువాత కేవలం 1100 కి.మి మాత్రమే పూర్తి చేశారు.అంచనా లేదా? రు. 400 కోట్లకు బాండ్స్‌ను ఇష్యూ చేశారు. రు. 400 కోట్లు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఇష్యూ చేశారు. రు. 400 కోట్లు రెయిజ్ చేశారు. దీనిలో ఒక తతంగం. ఇక్కడ నుంచి అక్కడకు, అక్కడ నుంచి ఇక్కడకు, పిల్లి పిల్లలను మార్చినట్లు నిధులు కూడా అటు ఇటు, ఇటు అటు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. కార్పొరేషన్ పెట్టి, రోడ్స్ హాండోవర్ చేసి, ఆ పేరుతో బాండ్స్ ఇచ్చి, రు. 400 కోట్లు రెయిజ్ చేశారు. ఎక్కడ పడితే అక్కడ అప్పులు. ఏ సందులో దొరికితే ఆ సందులో అప్పు. అప్పులు ఇచ్చే వారు కూడా చంద్రబాబు నాయుడుగారిని చూస్తే భయపడి పారిపోతారు. అప్పు తెచ్చారు. సరే. రోడ్ డెవలప్‌మెంట్ పేరుతో రు. 400 కోట్లు తెచ్చి, అందులో రు. 135 కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇచ్చారు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు ప్రపంచ బ్యాంకు, నాబార్డ్, డి.పి.ఎ.పి ఈ రకంగా చాలా సంస్థలు రుణాలు ఇచ్చాయి. మళ్లీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అని రు. 400 కోట్లు బాండ్స్ ద్వారా తెచ్చుకుని, దానిలో రు. 135 కోట్లు ఎ.పి.ఎస్.ఇ.బికి ఇచ్చారు. రు. 30 కోట్లు షుగర్ ఫ్యాక్టరీకి ఇచ్చారు. మూత వేసిన దానికే ఇచ్చారు. వారికే అమ్మేశారు. టూరిస్ట్ కార్పొరేషన్‌కు , ఇంకా వేరే వాటికి కోటి, రెండు కోట్లు, మూడు కోట్లు, నాలుగు కోట్లు ఈ రకంగా దాదారు రు. 400 కోట్లలో రు. 200 కోట్లు ధారాదత్తం చేశారు. దానిలో ఏ కొంత పర్సంటేజి కూడా రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు వెనక్కి ఇవ్వలేదు. 5000 కి.మి ఆర్.టి.సి వారు ఆర్భాటంగా తీసుకుని రు. 115 కి.మి చేశామన్నారు. అందుకే చెబుతున్నాను. నిధులు లేవు, అయిపోయాయి, ఎక్కడి పనులు అక్కడే ఆపండి అని ఇటీవల ప్రభుత్వం ఆదేశించింది. ఇటువంటివి రాత్రికి రాత్రే ఆదేశిస్తారు. రోడ్డు పనులు నిలిచిపోయాయి. ఆ పనులను మంజూరు చేసి, రోడ్స్‌ని అభివృద్ధి చేస్తారా? బాండ్స్ ద్వారా అప్పు తెచ్చిన డబ్బుతో ఏవయినా చేశారంటే, వాటిలో 80 శాతం రోడ్ సైడ్స్ వేసినవి సింక్ అయినాయి.
మ. 1.10

ఫేమస్ రోడ్ బాసర-లక్సెట్టిపేట వేశారు. నేను చూశాను. అది కృంగిపోయింది. ఇంకా ఎన్ని కృంగిపోయాయో తెలియదు. పాతవారిని విచారిస్తే, వారన్నది 80 శాతం కృంగిపోయాయని చెప్పారు. మళ్లీ వాటికి వరద నివారణ నిధుల నుంచి మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ వాడుకుని, చేశారు. ఏం చేశారయ్యా అంటే ఒలకబోసి, ఎత్తుకున్నట్లు ఉంది. నిజంగా ఖర్చు చేసి, రోడ్లను అభివృద్ధి

చెయ్యలేదు. ఫ్లడ్ డ్యామేజి మెయిన్‌టెనెన్స్ కింద చేసుకున్నారు. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి కూడా ముఖ్యమంత్రిగారి ఆఫీసు నుంచే మంజూరు కావాలి. ఎవరూ చెయ్యరు. నాకు ఇంగ్లీష్ అంత బాగా రాదు. సురేష్‌రెడ్డిగారు చెబుతారు. అజూజూ ట్చొఫీట జ్చుఫీట్టూ ఖౌర్ఘు అన్నట్లు ్జూజూ ట్చొఫీట జీ అ.్క జ్చుఫీట జీ ఇజిబ్ఫీజ ఞిఫీజీట్టుట ాజజజీఛ్చి. అక్కడకు పోయే శాంక్షన్ రావాలి. ఇక్కడ కాదు. నాబార్డ్ నుండి 1996–97లో రు. 660 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. 2003–04లో రు. 660 కోట్లు ఖర్చు చేసి, 73 పనులకు టెండర్స్ పిలుస్తామన్నారు. చెడిపోయిన రోడ్స్, కంకర వేసినవి – ఈ రకంగా తీసుకుని రోడ్లు నిర్మాణం చేసుకుంటూ పోవాలి. కానీ అట్లా లేదు. ఎవరు చేయి పెడితే వారికి పందారం చేశారు. సి.ఎం ఆఫీసుకు పోయి శాంక్షన్ చేసుకోవాలి. అప్పులు ఎవరు కట్టాలి? నాబార్డ్ నుంచి కానీ హైవేస్ ప్రాజెక్ట్ నుంచి కానీ ప్రపంచ బ్యాంకు కానీ ఏదయినా సరే వారే కట్టుకోవాలి. శాంక్షన్ మాత్రం సి.ఎం ఆఫీసులోచేస్తారు. కాదనను. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగారు ఆయన. అయితే ముఖ్యమంత్రిగా ఆయన తమ విధులను నిర్వర్తించాలి. ఆర్ అండ్ బి శాఖా మంత్రిగా రోడ్లకు ఆయన శాంక్షన్ ఎట్లా చేస్తారు? ఇంజనీర్ ఇన్ ఛీఫో, చీఫ్ ఇంజనీరో , సెక్రెటరీనో, మంత్రిగారో చెయ్యాలి. కానీ ఎవరిని అడిగినా ఫైలు కనిపించదు. సి.ఎం ఆఫీసులో కనిపిస్తుంది. ఇది అన్యాయం. ఈ విషయంలో కూడా వివక్షతకు గురి అవుతున్నాము. తెలుగుదేశం పార్టీ వారయితే ఫరవాలేదు కానీ మేము ఎక్కడకు పోవాలి? మిమ్మల్ని అడగగలం కానీ మంత్రులను అడగలేము. ఈ విధంగా జరుగుతోంది. ఇంతవరకూ ఆర్ అండ్ బికి గ్రాంట్స్ పెంచలేదు, మేము వచ్చిన తరువాతే కేటాయించాము, నిధులు ఎక్కువయినాయి అని అంటారు. కొత్త రోడ్స్ తీసుకున్నారా అంటే లేదు. కొత్త రోడ్స్ గురించి ఆలోచిస్తే, 1983–84లలో స్టేట్ హైవేసీ 8,385 కి.మి ఉన్నాయి. డిస్ట్రిక్ట్ హైవేస్ 25,934 కి.మి ఉంది. అంటే 33,934 కి.మి. 1994–95లోకూడా అంతే ఉంది. 7 వేల కి.మి పంచాయతీరాజ్ శాఖ నుంచి జిల్లాపరిషత్ నుంచి తెచ్చి అభివృద్ధి చేశారు. 2003–04 సంవత్సరంలో 8,387 మైనస్ 25,934 కి.మి అంటే 18 వేల కి.మి వరకూ జిల్లా పరిషత్ నుంచి ఆర్ అండ్ బికి ఎన్నికల ముందు తీసుకున్నారు. మా నియోజక వర్గంలో నా మీద నిలబడిన అభ్యర్థి అన్నారు. '' ఇన్ని రోడ్స్‌ను ఆర్ అండ్ బికి హ్యాండోవర్ చేశాము'' అన్నారు. ప్రస్తుతం త్రిశంకు స్వర్గంగా ఉంది. జిల్లా పరిషత్ మెయిన్‌టెయిన్ చెయ్యదు. ఆర్ అండ్ బి వారు జిల్లాపరిషత్ నుంచి తీసుకున్న వాటి విషయంలో సవతి తల్లి ప్రేమ చూపిస్తారు. నాబార్డ్‌కు పంపాము, ప్రపంచ బ్యాంకుకు పంపాము , వస్తాయి, చేస్తాము అంటూ చెబుతారు. డిపార్ట్‌మెంట్ నుంచి25వేల కి.మిలకు ప్రతపాదనలు వచ్చి , ఇవన్నీ సమగ్రంగా రిపోర్ట్ తయిన తరువాత, సి.ఎం ఆఫీసులో చూసి చెయ్యడానికి సంవత్సరం, సంవత్సరంన్నర పడుతుంది. విధాన నిర్ణయం కోసం ఆ ఫైలు మురిగిపోయి ఉంది. కేంద్ర ప్రభుత్వానికి పంపితే పి.ఎం.జి.ఎస్.వై నుంచి కొంతయినా డబ్బు వచ్చేది. జిల్లా పరిషత్ నుంచి ఆర్ అండ్ బికి తీసుకున్న రోడ్స్. వేరే రాష్ట్రాలకు పంపిణీ చేశారు. మనకు కూడా కొంత వచ్చేది. కొన్ని రోడ్స్ డెవలప్ అయ్యేవి. కేవలం ఫైలు వారి వద్ద పెట్టుకోవడం వల్ల రావలసిన నిధులు కోల్పోయాము. ఇటువంటి దౌర్భాగ్య స్థితి ఉంది. ఇప్పుడు అంటున్నారు, ప్రపంచ బ్యాంక్‌కు పంపుతామంటున్నారు. గతంలోమంత్రిగారిని అడిగితే ప్రపంచ బ్యాంకు పంపుతున్నాము, రు. 3 వేల కోట్లకు ఒప్పుకున్నారు, ఒకే సారి తారు రోడ్లు అవుతాయి, 25 వేల కి.మి తీసుకున్నామని అన్నారు. పోనీలే ప్రపంచ బ్యాంకు ఒప్పుకుంది ఇకదా, ఎట్లాగూ అప్పే, కడతాము కదా అనుకున్నాము. అభివృద్ధి అవుతుందని అనుకున్నాము. ఎందుకు ప్రపంచ బ్యాంకు వెనక్కి పోయిందో తెలియదు. అర్థం కాలేదు. ఇప్పుడేమో నాబార్డ్ అంటున్నారు. నాబార్డ్‌లో రు. 100 కోట్లు మంజూరు చేస్తామన్నారు. ఇది కూడా పంచ పాండవులెందరంటే మంచంకోళ్ల సామెతలా ఉంటుంది. జిల్లా పరిషత్ నుంచి ఆర్ అండ్ బి తీసుకున్న రోడ్ల పరిస్థితి పైన గ్రామస్థులు మొత్తుకుంటున్నారు. ప్రక్కనే గ్రామం ఉంటుంది. ఆ రకంగా 500 గ్రామాల వరకూ ఉన్నాయి. పి.ఎం.జి.ఎస్.వై అంటారు. ఏ గ్రామంలో మట్టి రోడ్డు ఉంటే వాటిని కలిపే దానికి డబ్బు ఇస్తామంటారు. మట్టి రోడ్డు ఫార్మ్ చేసి, మరల తారు రోడ్డు వేస్తే, ఆ గ్రామానికి రోడ్డు ఉంటుంది కానీ మెయిన్ రోడ్డు ఆర్ అండ్ బి తీసుకున్నారు కనుక దానికి నిధులు లేవు. మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ లేదు. రోడ్డు వెయ్యడానికి లేదు. జిల్లా పరిషత్‌లో తీసుకోరు. గత నాలుగయిదు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి ఉంది. అట్లాగే హైవేస్ ప్రాజెక్ట్ ఉంది. దానిలో రు. 16 వందల కోట్లతో 1400 కి.మి తీసుకున్నారు. డాలర్ ఫ్లక్చ్యుయేషన్ వల్ల రు. 3 వేల కోట్లకు ఖర్చు తగ్గింది. డబ్బు పెరిగితే కి.మి కూడా పెరగాలి కదా? ఒక్క కి.మి కూడా పెరగలేదు. కారణం ఏమంటే రివైజ్డ్ ఎస్టిమేట్ అంటారు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ను, కన్సల్టెంట్స్‌ను పెట్టుకుని, మన వారు చాలదన్నట్లు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు. వారంతా

కూర్చుని ఎస్టిమేట్స్ వేసిన తరువాత మళ్లీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ అనేది ఎందుకు వస్తుంది? తేరగా వస్తున్నాయా డబ్బులు? ప్రజలు పన్నులు కట్టిన డబ్బు, అప్పులు తెచ్చిన డబ్బు. కన్సల్టెంట్స్‌ను పెట్టించి ఎస్టిమేట్స్ వేయించిన తరువాత రివైజ్డ్ ఎస్టిమేట్స్ అంటే వారు ఎక్స్‌పర్ట్స్ కారా, లేక అవినీతి జరుగుతోందా? రెండే కారణాలుండాలి. వేరే కారణం ఉండడానికి వీలు లేదు. అసమర్థత అయినా అవినీతి అయినా కావాలి. రు. 1600 కోట్లు డాలర్ ఫ్లక్చ్యుయేషన్ వల్ల డబ్బు పెరిగితే కి.మి పెరగాలి కదా? టెక్నాలజీ విషయంలో నేను తప్పు పట్టను కానీ ఆ టెక్నాలజీ మనకు సూట్ అవుతుందా, లేదా అనేది చూడాలి. నేను విన్నది మన వద్ద పరిస్థితులు వేరు, ఆస్ట్రేలియాలో వేరు. మనకు మాగ్జిమం ట్రాఫిక్ ఉంటుంది. కార్లు, స్కూటర్లు, రిక్షాలు, సైకిళ్లు, లారీలు ఎన్నో ఉంటాయి. వారికి ఒక రకమైన ట్రాఫిక్ ఉంటుంది. యాక్జిల్ లోడ్‌ను బట్టి మెయిన్‌టెనెన్స్ ఫిక్స్ చేస్తారు. అక్కడి వారు కిలోగ్రామ్ బరువు పెరిగినా వాహనాలు నిలిపేస్తారు. మనకు ఆ రకంగా ఉండదు. మన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వారు 10 టన్నులతో లారీ ఉండాలంటే, 20 టన్నులు తీసుకుపోతున్నా, వారి నుండి రు. 100 జేబులో వేసుకుని చెక్‌పోస్టుల వద్ద పంపేస్తారు. అక్కడి టెక్నాలజీ మనకు చాలదు. వారి పరిస్థితులు వేరు, మన పరిస్థితులు వేరు.

మ.1.20

మనకు డ్రైనేజ్ వ్యవస్థ ఉన్నది. మన ఇంట్లో ఉన కసువు అంతా డ్రైయిన్‌లోనే వేస్తాము. వీలుంటే దానిని ఆక్యుపై చేసి ఒక గోడో, బిల్డింగో కడతాము, సొంత ఆస్తి మాదిరిగా చేసుకుంటాము. ఇటువంటి పరిస్థితుల్లో ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందా, లేదా అనేది ఆలోచించుకోకుండా ఈ టెక్నాలజీ ఉపయోగించుకున్నారు. దీనివల్ల ఏమౌతోంది? వచ్చిన రూ.1600 కోట్లు గంగపాలు కాలేదా? కనీసం విచారించుకోవాలి కదా? ప్రపంచబ్యాంక్‌వారు ఈ టెక్నాలజీనే తీసుకోవాలి, ఈ కన్‌సల్టెంట్‌నే తీసుకోవాలంటే బాగా సూటవుతుందని ఈ టెక్నాలజీని తీసుకున్నారు, ఈ కన్‌సల్టెంట్‌నే తీసుకుంటామన్నారు. ఈ కన్‌సల్టెంట్‌కు రూ.60 కోట్లు పే చేశారు. వారు వెళ్లిపోయారు. నేను ఒకటి విన్నాను. రోడ్డు ఎస్టిమేట్ వేశారంట, బ్రిడ్జ్ ఎస్టిమేట్ వేయలేదని విన్నాను. దానికి టెక్నికల్‌గా చాలా ఆలోచన చేయాలంట, దానికితగ్గ శక్తి, సామర్థ్యం లేదని వాటిని అక్కడికక్కడే ముగించారు. మీరు హైవేస్‌పైన వెళితే రోడ్డు వెడల్పుగా ఉంటుంది, కాని చాలాచోట్ల బ్రిడ్జెస్ కుదించుకునిపోయి ఉంటాయి. మనం ఇప్పుడే 304లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని మాట్లాడుకున్నాము. ఎప్పుడైనా ఆ బ్రిడ్జెస్ మీదనే ప్రమాదాలు జరుగుతున్నాయి. కేవలం వారు టెక్నికల్‌గా ఇన్‌ఫీరియర్ కాబట్టి బ్రిడ్జెస్ వేయలేక వెళ్లిపోయారు. రోడ్లు మాత్రమే వేశారు. అటువంటి టెక్నికల్ పర్సన్స్‌ను కన్‌సల్టెంట్స్‌గా తీసుకుని రూ.60 కోట్లు వారికి పే చేశారు. ఇప్పుడు వారు వెళ్లిపోయారు. వారిని ఏమిచేస్తారు? ఏమీ చేయలేరు. మనకు టెక్నాలజీ ఉంది, మన వద్ద బాగా సమర్థులైన స్టాఫ్ ఉన్నారు. అటువంటి టెక్నాలజీ ఉపయోగించుకోకుండా ఆ కన్‌సల్టెంట్స్‌ను ఉపయోగించుకోవటంవల్ల ఈనాడు రూ.1600 కోట్లు దుర్వినియోగం అయ్యాయి. దుర్వినియోగం అయ్యాయని అనను, గంగపాలయ్యాయని అంటున్నాను. అన్ని రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి కదా అని అంటారు. గుజరాత్, కర్ణాటకలలో వారి సొంత టెక్నాలజీ ఉపయోగించుకుంటూ వారి ఇష్టప్రకారం చేసుకుంటున్నారు. మాటమాటకీ ముఖ్యమంత్రిగారు కర్ణాటకతో కంపేర్ చేస్తుంటారు. ఈ విషయంలో మీరెందుకు కర్ణాటకతో కంపేర్ చేసుకోవటంలేదు? అప్పు తీసుకున్నప్పుడు అదెట్లా ఉపయోగపడుతుందో చెప్పాలి.

పోర్ట్స్ విషయంగురించి చెప్పాలి. గతంలో పోర్ట్స్ ప్రైవేటీకరణ చేసే సందర్భంలో కాంగ్రెస్‌పార్టీవారి తరపున చాలా గందరగోళం జరిగింది. వైట్ పేపర్ పబ్లిష్ చేశారు. తరువాత 23-11-98 నాడు ఇదే శాసనసభలో 304కు గోపాలకృష్ణారెడ్డిగారు అనుకుంటాను, వారు ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్‌గా ఉండి సమాధానం చెప్పారు. అప్పుడు వారు శాసనసభలో చెప్పిన సమాధానంలో "The loan advances by ADB however has not been sufficient to provide fullfledged equipment like cranes, unloaders, railway lines, backup facility like storage tank for optimum utilisation of the facilities created so far. A further minimum investment of Rs. 200 crores is required. The Master Plan for development of the Deep Water Port envisages another 10 to 15 berths which requires Rs.1500 crores." ఒక పెద్ద ప్లాన్ తయారుచేశారు. సింగపూర్‌లో పోర్ట్ మాదిరిగా డెవలప్‌చేయటానికి రూ.1500 కోట్లతో ఒక మాస్టర్‌ప్లాన్

తయారుచేయాలని, ప్రస్తుతం ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వాడుకోవటానికి రూ.200 కోట్లు అవసరమౌతాయని, కాబట్టి ప్రైవేటైజేషన్‌కు పూనుకుంటున్నట్లు 304లో మంత్రి గోపాలకృష్ణారెడ్డిగారు చెప్పారు. ''అయ్యవారు ఉంటే అమ్మగారికి ముసుగు ఎందుకు?'' ఇది మేమంటే చాలా తప్పు . గతకాలంలో మంత్రిగారే అన్నారు. మనవద్ద డబ్బు ఉంటే ప్రైవేటైజేషన్ చేయవలసిన అవసరమే లేదన్నారు. ఫర్‌దర్‌గా రిప్లై చెప్పుకుంటూపోయారు. ''రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంది, రూ.1000 కోట్లు కట్టాల్సి ఉంది. బెర్త్‌లు కట్టాల్సిన అవసరం కూడా ఉంది. ఇవన్నీ చేస్తే తప్ప ఫుల్ యుటిలైజేషన్‌లోకి వచ్చే పరిస్థితి లేదు. కాబట్టే టెండర్స్ పిలిచాము, ప్రైవేటైజేషన్‌కు నిర్ణయం తీసుకోవటం జరిగింది'' అని చెప్పారు.

ముఖ్యమంత్రిగారిది దబాయించే సెక్షన్ కదా, '' ఈనాడు మనం చేసిన డీల్‌వల్ల టర్నోవర్ రేషియో ప్రకారం గ్యారంటీ ఇచ్చారు. 21.5% చూస్తే రూ.800 అంటే రూ.196 కోట్ల పెట్టుబడికి రూ.800 కోట్ల ఫారిన్ ఎక్స్చేంజ్ ఫక్చ్యుయేషన్స్‌లో ఇంట్రెస్ట్ పే చేయాలి. వారు రూ.1600 కోట్లు ఇస్తున్నారు. 20 సంవత్సరాల్లో రూ.800 కోట్లు వారికి ఇచ్చి ఆపరేట్ చేసినా ఈ మూడు బెర్త్‌ల మీద ఆదాయం వస్తుంది. 15 బెర్త్‌ల మీద ఎంతో ఆదాయం వస్తుంది. ఆలోచించాలి. ఈరోజు వారికి ఇచ్చేది పర్మనెంట్‌గా కాదు. 20 సంవత్సరాల తరువాత వారు ఆపరేట్‌చేసి, మేనేజ్‌చేసి, వచ్చిన లాభాలు షేర్ చేసుకుని తరువాత మనకు ఆస్తిని ట్రాన్స్‌ఫర్ చేస్తారు. మీరంతా అభివృద్ధి నిరోధకులు, మీకు మైండ్‌సెట్ మారాలి.'' అంటూ రకరకాలుగా తిట్టారు. ఏమీ ఇబ్బందిలేదు. పాపం ఇప్పుడు ఎవరి మైండ్‌సెట్ మారాలో నాకైతే అర్థంకావటంలేదు. ఇది ప్రైవేటైజ్ చేశారు. ఈ దినం ఇది ఎంత అభివృద్ధి చెందిందని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కేబినెట్ సబ్‌కమిటీకి రిపోర్ట్ పెడితే ఆ రిపోర్ట్‌లో అగ్రిమెంట్ కాస్ట్ 3.0 ప్రకారం They have to spend a total of Rs.395 crores in the first and second phases. బెర్త్‌లు చేయటానికి తేదీలు కూడా ఇచ్చారు. ఫస్ట్ ఫేజ్ 18-9-2000 నాటికి కంప్లీట్ అవ్వాలి. కాని As per DPR (7) the month, 2001, no development worth mentioning has been taken up. ఇది కేబినెట్ సబ్‌కమిటీముందు పెట్టిన రిపోర్ట్. ఇంకా ఆయన ఏదో ఒక లెటర్ ప్రకారం 12 నెలలు అని చెప్పారు. ఈ కండిషన్స్ ప్రకారం ఇవన్నీ అభివృద్ధి చేయాలి. Improve and maintain navigation areas comprising of channels, turning machines, approach to berths and aids to navigation, additional berth contiguous to the existing three berths, provide necessary equipment, storage facilities for efficient cargo handling and storage for all the four berths, operate, maintain and management system of A,B,C and D above, provide operate and manage trucks, pilot launchers, private services. ఇన్ని టేకప్ చేయాలని ఉన్నాయి. 1999లో ఆ పోర్ట్ హాండోవర్ చేశారు. రూ.1500 కోట్లలో రూ.300 కోట్ల ఇన్‌వెస్ట్‌మెంట్ 18 నెలల్లో ఖర్చుపెట్టాల్సి ఉంటే ఏమిచేశారు? దీనివల్ల రెవెన్యూ పెరుగుతుంది, రాష్ట్రానికి ఆదాయం వస్తుందని చెప్పి ఈ రాష్ట్రముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఈ శాసనసభకు హామీ ఇచ్చి ప్రైవేటైజేషన్ చేసి 1999లో హాండోవర్ చేసిన తరువాత ఈ ప్రాజెక్ట్‌లో ఏమి అభివృద్ధి సాధించారు? రూ.300 కోట్లలో ఒక్క రూపాయైనా తీసుకువచ్చారా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. 9 నెలలు ఈ పోర్ట్‌ను వాడుకున్న వ్యక్తులు ఈ దినం ఈ పోర్ట్‌ను అభివృద్ధి చేశారా? ఈ ప్రభుత్వం ప్రజల ఆస్తిని ధారాదత్తం చేసినట్లు కాదా? ఇది అవినీతి కాదా? ఇది మీ ఎస్యూరెన్స్‌కు వ్యతిరేకం కాదా? మీరు హామీ ఇచ్చి ఇంత ఆస్తిని ప్రైవేటైజ్ చేసి ఈదినం ఏ ముఖం వేసుకుని కూర్చుంటారు? వివాహ లెక్కలు వ్రాసుకుంటూ కూర్చుంటారా? ఇది న్యాయమా? ఇది ప్రజల సొత్తు. సర్, గతంలో ఆర్.టి.సి. ప్రైవేటైజేషన్‌గురించిన చరిత్ర వినే ఉంటారు.

మ.1.30

సర్ అప్పుడు ఆర్‌టిసి లో ఏదో కోర్టులో జడ్జిమెంట్ మీద కామెంట్ చేశారని చెప్పి నీలం సంజీవరెడ్డి గారు రాజీనామా చేశారు. ఆయన తప్పులేదు. అయినా విధాన నిర్ణయం చేశారు. ఒక జిల్లా ముందు తీసుకుని తరువాత అన్ని జిల్లాలు ప్రైవేటైజేషన్ చేశారు. 94 శాతం చేశారు. చేసినప్పుడు కామంట్ చేశారని నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రిగా రాజీనామా చేశారు. జనార్ధన రెడ్డి గారు ఆ దినం 4, 5 కాలేజీలు ఇచ్చారని తప్పు పట్టారు. ఉద్యమాలు చేశారు. ఇప్పుడు దాని కంటే వందలాది కాలేజీలు తెచ్చారు. బిఇడి కాలేజీలకైతే ఇఎన్‌డి పర్మిషన్ కోసం ప్రభుత్వమే పాలోమని పోతున్నది. మెడికల్, ఇంజనీరింగ్

కాలేజీలు ఎన్నో ఇచ్చారు. ఏదో ఒక్క కామెంట్ చేశారని రాజీనామా ఇప్పించారు కాంగ్రెస్ ప్రభుత్వంలో. మిమ్ములను ఎవరు అడగాలి? మీరు ఈ శాసన సభలో అన్న మాటలు. ఎక్కడో అన్నమాటలు కాదు. రు.300 కోట్లు 18 మాసాలలో పెట్టుబడులు పెడతారు, దీని మీద రు.800 కోట్లు ఈ రాష్ట్రానికి ఆదాయం వస్తుంది, రు.1800 కోట్లు ఇన్‌కమ్ వస్తుంది అని చెప్పి రు.500 కోట్ల ఆస్తులు ప్రైవేటైజేషన్ చేశారు. ముఖ్యమంత్రి గారు కాని, మంత్రి గారు కాని దీనికి నైతిక బాధ్యత వహించలేదు. అతి చిన్న విషయాలకు రాజీనామా చేసినప్పుడు ఇంత పెద్ద తప్పిదానికి మీరేమి చేశారు? నేను అంకెలలోకి పోవడం లేదు. అవినీతి కార్యక్రమాలలోకి పోవడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలలో మీరు తప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తే దీనికి రాజీనామా ఎప్పుడో ఇచ్చి ఉండవలసింది. అటువంటిది బుక్స్ మూసిపెట్టుకుని ట్రాన్స్‌పరన్సీ అని చెప్పి సభకు కూడా తెలియ జేయని పరిస్థితిలో ఉన్నారు. దాదాపు మూడు శాఖలకు సంబంధించి నేను మీ దృష్టికి తీసుకు వస్తాను. స్టేట్ ప్లాన్ నుంచి పెట్టినవి అంటే నేను ఒప్పుకునే వాడిని. స్టేట్ ప్లాన్ నుంచి కాకుండా ఈ మూడు శాఖలలో కూడా ఎక్కువ భాగం అప్పులు కనపడుతున్నాయి. ఉల్ఫెన్‌సన్ కనపడడం లేదు. కుబేరసన్ కనపడడం లేదు. నారా ఖర్జూర నాయుడు యొక్క సన్ కనపడడం లేదు. నారా ఖర్జూర నాయుడి సన్ కనపడినా ఈ బడ్జెట్‌లో తప్పకుండా హర్షించే వాడిని. అప్పుల భాగోతం కాబట్టి నేను చెప్పవలసిన అవసరం లేదు. అందుకని మీకు ఒక చిన్న విషయం చెప్పి ముగిస్తాను. మీరు 1953 నుంచి 1983 వరకు రెవిన్యూ ఇన్‌కమ్ చెప్పారు. 26 సంవత్సరాలలో రు.12342 కోట్లు revenue receipts of the State - sales tax, motor vehicle tax, land registration, revenue, excise, grant in aid from Givernment of India, share from Central taxes అంతా కలుపుకుంటే 26 సంవత్సరాలలో మన రాష్ట్ర ఆదాయం రు.12342 కోట్లు. 1983 వరకు ఈ మూడు డిపార్టుమెంటుల అభివృద్ధి చెప్పాను. ఇరిగేషన్, పవర్, ట్రాన్స్‌పోర్టులలో మాత్రమే చెప్పాను. చూడడానికి రు.62 కోట్లతో మొదలైంది. బడ్జెట్ కేవలం రు.1639 కోట్లకు పెరిగింది. ఇన్‌కమ్ రెవిన్యూ రిసీట్స్ 1983 నుంచి 84 వరకు రు.22,432 కోట్లు. ఆ అభివృద్ధి కూడా చూశారు. నేను చెప్పవలసిన అవసరం లేదు. ఎప్పుడు చూసినా బడ్జెటులో కేటాయించేది ఎక్కువ. ఎక్స్‌పెండిచర్ తక్కువ ఉంది. 1983 నుంచి 90 వరకు అలాగే 1990 నుంచి 95 వరకు రు.35730 కోట్లు రెవిన్యూ రిసీట్స్. ఎప్పుడు చూసినా బడ్జెట్ ఏలకేషన్‌కు ఎక్స్‌పెండిచర్‌కు ఎక్కువే ఉంది ఏదో ఒక డిపార్టుమెంట్‌లో తప్ప. మిగతా రెండు డిపార్టుమెంటులలో ఎక్కువ ఉంది. గతం గతః . 1995 నుంచి 1996 వరకు మన ప్రభుత్వం పన్నుల వసూళ్ల ద్వారా రు.1,31,399 కోట్లు అంటే సుమారు రు.1,31,400 కోట్లు వసూలు చేశారు. అంటే ప్రజల మీద ఎంత భారం పెట్టారో చూడండి. ఎక్సైజ్ ప్రజల మీద. సేల్స్ టాక్స్ ప్రజల మీద. మోటార్ వెహికల్ టాక్స్ ప్రజల మీద. మళ్లీ ఇవన్ని చూస్తే, ఈ బడ్జెటు చూస్తే బడ్జెట్ ఏలకేషన్ ఇరిగేషన్‌లో రు.1229 కోట్లు 2003 వరకు ఉంది. ఖర్చు పెట్టింది రు.8172 కోట్లు. అంటే రు.2000 కోట్లు ఖర్చు పెట్టారు. పవర్ మీద అప్పులు కాబట్టి సరిపోతుంది. ఆర్ అండ్ బి శాఖ రు.6203 కోట్లు అయితే రు.5600 కోట్లు ఖర్చు పెట్టారు. ఘనంగా ఖర్చు పెడుతున్నాము అంటున్నారు. ఇవన్ని చాలవని ఆర్ అండ్ బి ఇవన్ని చాలా ఉన్నాయి. రూరల్ డెవలప్‌మెంట్ సెస్ డీజిల్ మీద రు.1.50 లు వేస్తున్నారు. సేల్స్ టాక్స్ 55 శాతం వేస్తున్నారు. ఇవన్ని ఈ రాష్ట్రంలో ఉండే ప్రజానీకం, మారు మూల గ్రామాలలో ఉంటారు. వారికి మోటారు సైకిల్ ఉంటుంది. ఆటోలు, లారీలు ఉంటాయి. బస్‌లలో తిరుగుతారు. 90 శాతం మంది డీజిల్ మీద, పెట్రోలు మీద రు.1.50, రు.1.00 లు ప్రతి లీటర్‌కు పే చేస్తున్నారు. అటువంటిది ఈ దినం ఒక చోట ఖర్చు పెడితే రీజియన్ ఫీలింగ్స్ రావా?

అంతే కాకుండా గోల్డెన్ క్వాడ్రిలేటరల్ కార్యక్రమం క్రింద చెప్పినవి మాకు ఇచ్చిన నోట్ ప్రకారం పూర్తి అయిన పనులు 159 కి మీ. అంటే మొత్తం పని వ్యయం రు.546 కోట్లు అయిపోయింది. చురుకుగా సాగుతున్న పనులు 8646 కి. మీటర్లు. 738 కి. మీ కు డబ్బు ఖర్చు అవుతుంది అన్నారు. నార్త్ సౌత్ క్యారిడార్ ఉంది. తెలంగాణా, రాయలసీమ కు కొంచెం ఉపయోగపడుతుంది. దాని క్రింద 52 కి. మీ ఏడవ నెంబరు జాతీయ రహదారిలో రు.60 కోట్ల వ్యయంతో 30 కి. మీ పూర్తి అయింది. ఇది నత్త నడక నడుస్తున్నది. అది స్పీడుగా నడుస్తున్నది. ఇవన్ని ప్రాంతీయ తత్వాలకు దారి తీస్తాయని చెబుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- అధ్యక్షా, గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ తీసుకున్నారు. భారత ప్రభుత్వం గోల్డెన్ క్వాడ్రిలేటరల్ లో రెండు భాగాలు తీసుకున్నారు. ఫస్ట్ ఫేజ్‌లో ఢిల్లీ టు మద్రాసు, మద్రాసు టు కలకత్తా, కలకత్తా టు ముంబాయి, ముంబాయ్ టు ఢిల్లీ ఉంది. అది ఫస్ట్ ఫేజ్ తీసుకున్నారు. అనుకున్న దాని కంటే సంవత్సరం ముందే పూర్తి చేస్తున్నారు. మైసూరా రెడ్డి గారు చెప్పిన విషయం రెండవ ఫేజ్‌లో ఉంది. 2005 లో మొదలు పెట్టాలి. అయినా సరే అది కూడా ముందే పనులు మొదలు పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

డా. కె. హరిబాబు(విశాఖపట్నం):- అధ్యక్షా, వారు చెప్పిన దానిలో కొంత తప్పుడు సంకేతం వెళుతోంది. జాతీయ రహదారుల అభివృద్ధి పథకం అన్నది కేంద్ర ప్రభుత్వం ఇవ్వాళ దేశంలో ఉన్నటువంటి రహదారులు అభివృద్ధి పరచనిదే ఆర్థిక అభివృద్ధి జరగదు అన్న ఆలోచనతో బ్రహ్మాండమైన రహదారుల అభివృద్ధి పథకాన్ని తీసుకున్నారు. ఇందులో మొదటి ఫేజ్‌గా నాలుగు ప్రధాన నగరాలలో ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, చెన్నై ల మధ్య వేసే రోడ్‌కి పెట్టిన పేరు గోల్డెన్ క్వాడ్రిలేటరల్. ఇది 2004 సంవత్సరానికి పూర్తి చేయాలన్న టార్గెట్‌తో ఫేజ్-1 కంప్లీట్ అవుతోంది. తరువాత ఈ దేశంలో ఉత్తర-దక్షిణాదులను కలపాలనే ఆలోచనతో తూర్పు-పడమరలను కలపాలనే ఆలోచనతో కన్యాకుమారి టు శ్రీనగర్, సిరిచార్ నుంచి పోర్‌బందర్ వరకు ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ గోల్డెన్ క్వాడ్రిలేటరల్ పేరుతో 2007 సంవత్సరానికి ఈ రహదారులను అభివృద్ధి చేయాలని మొత్తం రు.58 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది. అందుకని కోస్తా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ముందు తీసుకుని మిగిలిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి వెనుక తీసుకోవడం అన్నది ప్రజలను మిస్‌లీడ్ చేసినట్లవుతుంది. ఇది కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రణాళికా బద్ధమైన ప్రాజెక్టు. టైమ్ బౌండెడ్‌గా అనుకున్న దాని కంటే ముందు జరుగుతూ, చాలా బ్రహ్మాండమైన పనులు జరుగుతున్నాయి. ఇప్పుడు ఎక్కడకు పోయినా రోడ్ల యొక్క స్థితి గురించి ప్రజలు ఆనందంగా చెప్పుకుంటున్నారు. అటువంటిదానిని ప్రజలకు వక్రీకరించి చెప్పడం భావ్యం కాదు అని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మ.1.40

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, నేను ప్రాజెక్ట్ చేసిన అంకెలు నిర్వహణ బడ్జెట్ 2003-04 లోవి. బుక్‌లెట్ తుమ్మల నాగేశ్వరరావు గారి పేరుతో వుంది. నేను ఈ ప్రాజెక్టును టేకప్ చేయవద్దని విమర్శ చేయడం లేదు. ఈ ప్రాజెక్టుకు అయ్యే నిధుల కోసం ప్రతి లీటర్ డీజెల్, ప్రతి లీటర్ పెట్రోల్ మీద రు. 1. 50 వసూలు చేస్తున్నారు. లీటర్ డీజెల్, లీటర్ పెట్రోల్ అన్ని ప్రాంతాల ప్రజలు కొంటున్నారు. ఆ ప్రాంతాలలో మోటర్ సైకిల్, ఆటో, లారీ, కారు, ఈ రకంగా వివిధ రకాల వెహికిల్స్ వున్నవారు వుంటారు. ఈ డబ్బును అందరూ పే చేస్తారు. ఇందులో 90 శాతం మందికి ఈ కార్యక్రమంతో సంబంధం లేదు. ఇప్పటికే సేల్స్ ట్యాక్స్ వసూలు చేశారు. ఒక చోట ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తున్నాము. దీనివల్ల అసమానతలు వస్తున్నాయి. ఇది న్యాయం కాదు. రోడ్డు నిర్మాణం చేసిన చోట టోల్ ట్యాక్స్ వసూలు చేయవచ్చు. అధ్యక్షా, ఒక కథ చెప్పి ముగిస్తాను.

అధ్యక్షా, హైదరాబాదు పట్టణంలో ఒక వ్యక్తి వున్నాడట. ఆయన ' నేను హైదరాబాద్ వాసిని. నేను బాగా వెయిట్ మోయగలను ' అని చెప్పాడట. చాలామంది శాసనసభ్యులు ' మన హైదరాబాదు వాడేనట. ఇతని వల్ల పేరు ప్రఖ్యాతులు రావాలి ' అని మూడు మాసాలు బాగా మాంసం, కోడిగుడ్లు, బిర్యానీ పెట్టి తిరుపతిలో ప్రదర్శన యివ్వమన్నారట. అతడు " గోవిందరాజస్వామి గుడిలోని గాలిగోపురాన్ని మోస్తాను" అన్నాడట. శాసనసభ్యులంతా చందాలు వేసుకొని మూడు మాసాలు మేపారు. సంక్రాంతి పండుగ రోజున తిరుమల తిరుపతికి అందరు ఎంఎల్ఏలు బస్ వేసుకొని పోయినారు. అక్కడ ఆ వ్యక్తి అన్నీ విప్పి రెడీగా నిలబడ్డాడు. 'మీరు గోవిందరాజస్వామి గుడి గాలి గోపురాన్ని ఎత్తి నా భుజం మీద పెడితే నేను మోస్తాను' అని అతను అన్నాడట. మనమే ఎత్తి పెట్టేదానికి మరొకరిని మేపడం ఎందుకు? మీరు యిరిగేషన్‌కు సంబంధించి విజన్ 2020 పబ్లిష్ చేశారు. వచ్చే ఐదు సంవత్సరాల కోసం విజన్ 2020 దస్తావేజులో పేర్కొన్నటువంటి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాలను సాధించడానికి వివరాలు ఈక్రింది విధంగా వున్నాయి. కొనసాగుతున్న భారీ, మధ్యతరహా , చిన్నతరహా , ప్రత్యేక ప్రాజెక్టులను సకాలంలో పూర్తి

చేయడానికి ప్రపంచ బ్యాంక్ , జపాన్ బ్యాంక్ , ఇంటర్‌నేషనల్ కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద , కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ నుండి అవసరమైన ఆర్థిక సహాయం పొందడం ద్వారా 2001 సంవత్సరం నుండి 2005 వరకు వచ్చే ఐదు సంవత్సరాల్లో 15 లక్షల ఎకరాల్లో కొత్తగా సాగునీటి సదుపాయం కల్పించాలనేది లక్ష్యం '' అన్నారు. పవర్ విషయం అలా వుంది. ఇరిగేషన్ విషయం యిలా వుంది. ఆర్ అండ్ బి చూస్తే యిలా వుంది. అన్నీ అప్పులే అధ్యక్షా. రాష్ట్ర బడ్జెట్‌లో చేసుకుంటే ఎవరైనా హర్షిస్తారు. ఈ రాష్ట్ర బడ్జెట్ దుర్వినియోగం అవుతోంది. దాదాపుగా లక్ష కోట్ల రూపాయలు పన్నుల ద్వారా రెవిన్యూ రిసీట్స్ వసూలవుతున్నాయి. ఈ మూడు శాఖలకు రాష్ట్ర ఆదాయం నుండి ఏమయినా కేటాయించారా? కేవలం అన్నీ అప్పులే కనబడుతున్నాయి. అందువల్ల నేను ఈ డిమాండ్స్‌ను సమర్థించలేకపోతున్నాను. సమయం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

చైర్మన్: తిరిగి మార్చ్ 10, 2003, సోమవారం ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను సభను వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి మార్చ్ 10, 2003, సోమవారం ఉదయం గం. 8.30 ని.లకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం గం . 1. 43 ని.లకు వాయిదాపడింది.)